సంపుటము III
సం. 1

5 మార్చి, 1994
శనివారము.
(శక సం. 1915,
ఫాల్గుణం 14)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | పేజీ.నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు | 1 |
| 2. | సభా కార్యక్రమము | 26 |
| 3. | రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చిన విషయము : "హనుమాన్ జంక్షన్, బాపులపాడు మార్కెటుయార్డులలో వర్తకుల దోపిడీని గురించి." | 35 |
| 4. | ప్రకటన | 64 |
| 5. | సభాకార్యక్రమము | 65 |
| 6. | 1994-95 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: | 66 |
| | 1. అభ్యర్థన నెం. XXXVII - నీటిపారుదల | |
| | 2. అభ్యర్థన నెం. XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి | |

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1994.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ బి. వేదవ్యాస్ |
| అధ్యక్షుల పర్యా పట్టిక | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎస్. రాఘవరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రగా |
| | : | శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచ |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ సి. విద్యాసాగర్ |
| | : | శ్రీ బి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ బి.వి. సత్యనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పదమూడవ రోజు)

శనివారము, 5 మార్చి, 1994.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

### ప్రకటనలద్వారా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి వచ్చిన ఆదాయం

105–

*9071–శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– రవాణా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992–93 సంవత్సరంలో జంటనగరాలలో బస్సులపై ప్రకటనల ద్వారా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి వచ్చిన ఆదాయం ఎంత;

(ఆ) ఆ మొత్తాన్ని ఏ విధంగా వినియోగించారు?

రవాణాశాఖామంత్రి (డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి):–(అ) సంస్థ బస్సులన్నింటి పైన వ్యాపార ప్రకటనలను ప్రదర్శించడానికి సంస్థ, మెస్సర్స్ యూనియాడ్స్ (ప్రై) లిమిటెడును సోల్ అడ్వర్‌టైజింగ్ ఏజెంటుగా నియమించింది. హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరలలో నడుపుతున్న బస్సులపై మాత్రమే ప్రత్యేకంగా వ్యాపార ప్రకటనలను ప్రదర్శించడానికి వేరే ఎడ్వర్‌టైజింగ్ ఏజెన్సీ ఏదీలేదు. అందుచేత, జంటనగరాలలో నడుపు తున్న బస్సులపై ప్రదర్శించిన వ్యాపార ప్రకటనలపై చేకూరిన ఆదాయాన్ని ప్రత్యేకంగా లెక్కగట్టలేదు. 1992–93 సంవత్సరానికి ఏజెంటు రూ. 65.75 లక్షల మొత్తాన్ని చెల్లించారు.

(ఆ) వ్యాపార ప్రకటనల ద్వారా సమకూరిన మొత్తాన్ని సంస్థ సాధారణ రెవిన్యూల క్రిందికి తేసుకోవడం జరుగుతోంది. అందుచేత, అట్టి మొత్తాన్ని వినియోగించేందుకు ప్రత్యేకమైన ఖాతా ఏదీ లేదు.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గౌరవనీయ మంత్రిగారి సమాధానంలో జంటనగరాలలో నడిపే బస్సులపైన వ్యాపార ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రత్యేకంగా లెక్క కట్టలేదని అన్నారు. సంతోషమే. మరి ప్రయాణీకులకు ఇచ్చే టికెట్లపైన అడ్వర్‌టైజ్‌మెంట్ వేస్తున్నందున ఎంత ఆదాయం వస్తున్నది?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఈ ప్రశ్నకు ఆ ప్రశ్నకు సంబంధం లేదు. అయినా మొదటి ప్రశ్న కాబట్టి సమాధానం చెప్పక తప్పదు. ఈ టికెట్లపైన అడ్వర్‌టైజింగ్ వేసే దాని కోసం పాష్ ఎసోసియేట్స్ వారికి కాంట్రాక్టు యివ్వడం జరిగింది. తరువాత వాళ్ళు మయూర్ యూనియాడ్స్‌తో కలిసి మొత్తం రు. 6 లక్షల కాంట్రాక్టు తీసుకోవడం జరిగింది.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the reason for generating revenues other then bus tickets was to cover up the administrative charges. The RTC has taken lot of measures like this. Is it convering the administrative charges as on date? If not, what is the Government doing to see that the administrative costs of RTC are realised through other demands so that the burden is not transferred directly to the people?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- వేరే ప్రశ్న వేయమనండి. పాలసీ మ్యాటర్‌కు నేను ఎలా చెబుతాను.

Sri P. Ashoka Gajapathi Raju:- This is a policy matter.

Mr. Speaker:- Can he say policy matter here unless it is decided and taken into consideration?

Sri P. Ashoka Gajapathi Raju:- Going in for advertisements to cover up the administrative costs is the policy and if the policy has gone into the background, then every thing else will go. If a policy decision cannot be answered by the Minister, there is nothing much I can say.

Dr. M.V. Mysoora Reddy:- If anything pertains to this question, I will definitely answer, but it is a policy matter.

## తూనికలు, కొలతల శాఖవారు నమోదు చేసిన కేసులు

106–

*9290–సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), పి. జయపాల్ (పర్కాల్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– పౌరసరఫరాల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో 1.1.1992 నుండి 31.12.1993 వరకు తూనికలు, కొలతలు శాఖ వారిచే నమోదు చేయబడిన కేసుల సంఖ్య ఎంత;

(ఆ) సదరు కేసులలో వసూలు చేసిన అపరాధ రుసుము ఎంత?

పౌరసరఫరాలశాఖామంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):– (అ) లీగల్ మెట్రాలజీ శాఖ 1.1.92 నుండి 31.12.93 తేదీ వరకు రాష్ట్రంలో 97,515 కేసులను నమోదు చేసింది.

(ఆ) సదరు కేసులలో 5 కోట్ల, 38 లక్షల, 17 వేల 830 రూపాయల మొత్తాన్ని జరిమానాగా వసూలు చేయడమయింది.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, కేసులు నమోదు చేసిన విషయం వాస్తవమే. ఈ కేసులు నమోదు చేయడంలోకూడా అధికారులు అక్రమాలు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. ప్రధానంగా ఇది కాంట్రాక్టర్లలో రిపేర్ కాంట్రాక్టర్లు, లైసెన్స్ కాంట్రాక్టర్ల దగ్గర వున్న గుమస్తాలు అక్రమంగా 40 శాతం నుండి 60 శాతం వరకు అదనపు డబ్బు కాజేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే ఎలాంటి చర్య తీసుకున్నారు? అదేగాకుండా ప్రత్యేకంగా ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల్లోనే నివాసం పెట్టి, అదనంగా మరల ఇంటి అద్దె రూపంలో ప్రభుత్వం దగ్గర నుంచి లక్షల రూపాయలు కాజేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది. దాని పైన విచారణ చేసి ఏమయినా చర్య తీసుకున్నారా? ఇకముందు ఇలాంటివి జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఇది సపరేట్ క్వశ్చన్. రిపేరర్స్ గురించి, మెకానిక్స్ గురించి సపరేట్ క్వశ్చన్ వేయమనండి. మా దగ్గర అలాంటి కంప్లయింట్స్ ఏమీ లేవు.

శ్రీ డి. చినమల్లయ్య:– సపరేట్ క్వశ్చన్ అంటే ఎలా? కేసులు నమోదు చేయడంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయి. వారికి 60 శాతం యివ్వకపోతే రిపేర్స్ జరగడం లేదు. బిల్లులు యివ్వడం లేదు. ఆఫీసర్లు ఆఫీసులోనే నివాసం పెట్టి ప్రభుత్వం దగ్గర నుంచి లక్షల రూపాయలు కాజేస్తున్నారు. ఈ విషయం పరిశీలించండి. అక్కడ అక్రమాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్:– దీనికి సంబంధించినది కాదు అన్నప్పుడు ఇంకో తీరున యివ్వ వచ్చు గదా? నోటు వ్రాసి పంపితే వారు సమాధానం పంపుతారు. సమాధానం లేని ప్రశ్నకు ఇంత సమయం తీసుకుంటే ఎలా? పర్టిక్యులర్‌గా ఫలానా అనేది లేకుంటే సమాధానం ఎలా చెబుతారు? మీరు నాకు వ్రాసి యివ్వండి. నేను వారికి పంపిస్తాను.

శ్రీ పి. జనార్థనరెడ్డి:– వారు అలాంటిది నా దృష్టికి తీసుకువస్తే చర్య తీసు కుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నిత్యావసర వస్తువులు కొనడానికి ఏ మార్కెట్‌కు వెళ్లినా, ఏ కిరాణా షాపుకు వెళ్లినా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా బాటా క్రింద వెయిట్ పెట్టి ఒక కేజీ వుంటే అసలు ఒక వంద గ్రాములు తగ్గించే పద్ధతిలో మోసం చేస్తున్నారు. ఈ మోసాలను కనుగొన్నప్పుడు ఇలాంటి వారి మీద కేసులు పెట్టారు? ఇలాంటివి జరుగకుండా ఏమయినా జాగ్రత్తలు తీసుకున్నారా?

శ్రీ పి. జనార్థనరెడ్డి:– సభ్యుడు ఆలస్యంగా వచ్చారు. నేను ఇంతకుముందే చెప్పాను. 97,515 కేసులు నమోదు అయ్యాయి. చిన్న, చిన్న కూరగాయల వ్యాపారస్థులు ఇలా కొద్ది మంది చేసే మోసాలను వారు చెప్పినట్లు గమనించి వాటిప్పైన చర్య తీసుకుంటున్నాము. రేషన్ షాపుల విషయంలోను, పెట్రోల్ బంకుల విషయంలోను చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):– 97 వేల కేసులు నమోదు అయ్యాయంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇది చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నదనడానికి నిదర్శనంగా కనబడు తున్నది. చాలా భాగం ప్రభుత్వం దృష్టికి రాకుండా పోయినవి కూడా వున్నాయి. ఎందుకని అంటే ఎక్కడబడితే అక్కడ తూనికలు, కొలతలు ఏవీ లేకుండా ఇస్తున్న పద్ధతి అమలు జరుగుతున్నది. ప్రభుత్వం దీనిమీద నిఘా ఎక్కువ చేసి మొత్తం రాష్ట్రంలో ఈ మోసపు తూనికలు, కొలతలు లేకుండా చేయడానికి చర్య తీసుకుంటారా? ఎందుకని అంటే జరిమానా రూపంలో మూడు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి, ప్రజలకు ప్రయోజనం వున్నది గనుక అదనపు ఏర్పాటు చేసి వీటిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. జనార్థనరెడ్డి:– వారు చెప్పినట్లుగా ఈ డిపార్ట్‌మెంట్ చాలా ముఖ్యమైన డిపార్ట్‌మెంట్. ఇప్పుడు ఉప్పు అమ్మడం నుంచి బంగారం అమ్మడం వరకు కూడా ఈ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం వున్నది. అందుకని దీనిప్పైన తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన శాఖ అని మంత్రిగారు చెప్పారు. నా దృష్టికి వచ్చింది ఏమిటంటే ఈ శాఖకు సంబంధించి నంతవరకు, జిల్లాలో తగిన సిబ్బంది లేని మాట వాస్తవమేనా? ఈ రోజు పెట్రోల్ బంకులు, ఫేర్ ప్రైస్ షాప్స్ బాగా పెరిగాయి. జిల్లా ప్రజానీకకు సంబంధించిన బోర్డులలో

మేము ప్రశ్నలు వేసేప్పుడు సిబ్బంది సరిపోవడం లేదని అధికారులు చెబుతున్నారు. కాబట్టి పటిష్ఠవంతంగా ఈ శాఖను నిర్వహించడానికి సరైన తూనికలు వేయడానికి ఈ స్టాఫ్‌ను పెంచే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, సుమారు 5 లక్షల 1 వెయ్యి ఎస్టాబ్లిష్‌మెంట్స్ వున్నాయి. తరువాత 48 లక్షల 41 వేల 86 చెక్ చేసే యూనిట్స్ వున్నాయి. దీనికి ఒక సీనియర్ ఐ.పి.ఎస్. ఆఫీసర్, ఒక కంట్రోలర్, 7 గురు డెప్యూటీ కంట్రోలర్లు, 46 మంది సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, 98 మంది ఇన్‌స్పెక్టర్లు వున్నారు. వ్యాపారం రోజు రోజుకు పెరిగిపోతున్నందున స్టాఫ్ ఎడ్జస్ట్ చేస్తున్నాం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సపూర్):– అధ్యక్షా, రైతులను, పేద వాళ్లను, బలహీనవర్గాల వారినందరిని ఈ తూనికలు మోసం చేస్తున్నవి. ప్రభుత్వానికి జరిమానా ద్వారా రు. 3 కోట్లు వచ్చాయి. తప్పుడు కొలతలు ఇస్తున్నవారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. జరిమానా విధించి వదలిపెట్టినట్లయితే మరల వాళ్ల కార్య క్రమం వారు కొనసాగిస్తారు కాబట్టి క్రిమినల్ కేసులు పెట్టి వాళ్లను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కాబట్టి మంత్రిగారు ఉదాత్త వైఖరిని తీసి వేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– వారు చెప్పినట్లు ఇప్పుడు రైతుల దగ్గర కమీషన్ ఏజెంట్స్ వస్తువులను కొంటూ వుంటారు. అలాంటి వారి పైన రైతుల దగ్గర ఎక్కువ తూకం వేసినందుకు 217 మంది మీద కేసులు పెట్టడం జరిగింది. ఒక్క సంవత్సరంలోనే సుమారుగా 664 కేసులను పెట్టడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే అలాంటి వారిపైన తప్పకుండా ఒకసారి కాంపౌండింగ్ ఫైన్ చేసిన తరువాత రెండవసారి క్రిమినల్ కేసు పెట్టడానికి కూడా కొద్దిగా అవకాశం వున్నది.

## ధర్మవరం పట్టణంలో శవాలు

107–

*8297–(కె)–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, జి. నాగిరెడ్డి (ధర్మవరం), ఎం. రఘుమా రెడ్డి (నల్గొండ), ఎ. మాధవరెడ్డి (భోన్గిర్), సి. నర్సిరెడ్డి (మక్తల్), పి. నాగేశ్వర రావు (ఖమ్మం):– హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లా, ధర్మవరం పట్టణంలో 1991 మార్చి నుండి ఇప్పటి వరకు కనుగొన్న శవాలెన్ని;

(ఆ) వారిని ఎవరు చంపారు;

(ఇ) ఆ శవాలను గుర్తించారా; అయినచో ఆ వివరాలేమి;

(ఈ) ఇటీవల ఈ పట్టణంలో పెద్ద సంఖ్యలో దోపిడీలు జరిగిన విషయం వాస్తవమేనా:

హోంశాఖామంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):– (అ) అనంతపురం జిల్లా, ధర్మవరం పట్టణంలో 1991, మార్చి నుండి ఇప్పటివరకు 69 మృతదేహాలను కనుగొన్నారు.

(ఆ, ఇ) 69 మృతదేహాలలో, 19 మృతదేహాలు హత్యకు గురైన వ్యక్తులవి. మృతుల పేర్లు, నిందితుల పేర్లు గల స్టేటుమెంటును 1వ వివరణను సభా సమక్షంలో వుంచడమయింది. మిగిలిన మృతదేహాలను గుర్తించడమయింది. వాటి వివరాలు గల 2వ వివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

(ఈ) 1993 లో 35 కేసులు, 1994 లో ఇప్పటివరకు 5 కేసులు నివేదించబడ్డాయి.

91 మార్చి లగాయతు అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణంలో హత్యకు గురి అయిన వ్యక్తులు, నిందుతుల ఈ క్రింది వివరాలను శాసనసభ్యులు సర్వశ్రీ ఎన్. రాఘవ రెడ్డి, జి. నాగిరెడ్డి, ఎం. రఘుమారెడ్డి, ఎ. మాధవరెడ్డి, సి. నర్సిరెడ్డి, పి. నాగేశ్వర రావు గారలు వేసిన ప్రశ్న నెం. 8297–కె లోని బి–భాగానికి యిచ్చే సమాధానాన్ని పురస్క రించుకుని సభాసమక్షంలో వుంచడమయింది:

1వ వివరణ

| వరుస సంఖ్య | నేరం జరిగిన తేదీ | హత్యకు గురైన వ్యక్తి పేరు | హత్యకు పాల్పడిన నిందితుని పేరు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | 3.4.1991 | కె. నారాయణస్వామి, గుట్టకిందపల్లి నివాసి. | 1. దాసరి గోవిందు<br>2. దాసరి నాగముని<br>3. జి. పెద్ద కొటమయ్య<br>4. జి. నారాయణస్వామి, గుట్టకిందపల్లి నివాసి. |
| 2. | 7.5.1991 | సానె చెన్నారెడ్డి. | ముగ్గురు గుర్తుతెలియని తీవ్ర వాదులు. |
| 3. | 22.5.1991 | కె. శ్రీరాములు, ధర్మవరం నివాసి. | పీటుగాడు అనే పత్యార్, ధర్మవరం. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 4. | 5.11.1991 | యమ్.పెద్ద గంగులయ్య, ధర్మవరం. | 1. కె. గొల్ల అంజిగాడు<br>2. పి. శివారెడ్డి<br>3. కె. చిన్న ముత్యాలు<br>4. కె. నాగభూషణం<br>5. ఎస్. నరసింహులు, ధర్మవరం |
| 5. | 12.11.91 | షేక్ రోషన్ వాలీ, ధర్మవరం. | బరిజ మల్లేసు, ధర్మవరం. |
| 6. | 13.1.92 | అంజాదు అనే యమ్.గొల్ల అంజినేయులు, కంచికుంట. | 1. యమ్.చెన్న గంగులయ<br>2. ఎస్. చౌడప్ప<br>3. డి. లక్ష్మన్న<br>4. కె. పోతులయ్య<br>5. డి. శ్రీనివాసులు, ధర్మవరం |
| 7. | 17.2.92 | శ్రీదేవి అనే ఎస్.పద్మ, ధర్మవరం. | వివరాలు తెలియవు. |
| 8. | 25.5.92 | బి. వెంకటరమణమ్మ | బి. వెంకటప్ప, ధర్మవరం |
| 9. | 24.6.92 | పురుషుడు (కనుగొనలేదు) | వివరాలు తెలియవు |
| 10. | 13.7.92 | యమ్. చంద్రయ్య, ధర్మవరం. | 1. దాసరి ఓగేసు<br>2. వెంకటరమణ<br>3. యమ్. వెంకటలక్ష్మమ్మ, ధర్మవరానికి చెందినవారు. |
| 11. | 12.10.92 | 1. యమ్.సుధాకర గుప్త<br>2. యమ్. లక్ష్మీనారాయణ గుప్త ఆఫ్ కుంతీమడ్డి | 1. సూర్యప్రకాశ్ రెడ్డి<br>2. ఎస్. సుబ్బా రాయుడు<br>3. ఎస్. వెంకటేశులు ఆఫ్ కుంతిమడ్డి<br>4. బి. మారుతీ ప్రసాద్. |
| 12. | 24.10.92 | కె. అశ్వర్ధనారాయణ, ధర్మవరం | 1. బోయ ప్రసాద్<br>2. బి. నాగరాజు<br>3. బి. శంకు శ్రీనివాసులు |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 13. | 1.1.1993 | బోయ చిట్టి రాజన్న పెద్దిండి | 1. బి. శంకు రమణ<br>2. బి. శంకర<br>3. బి. శ్రీనివాసులు (శంకు) |
| 14. | 7.1.93 | కొండరెడ్డి అనే కె. రాయుడు కందుకూరు | అనుమానితులు<br>1. ప్రతాప రెడ్డి<br>2. కొండరెడ్డి వీరిద్దరు మృతుని కుమారులు |
| 15. | 28.1.93 | స్త్రీ | వివరాలు తెలియవు |
| 16. | 4.2.93 | పురుషుడు | వివరాలు తెలియవు |
| 17. | 29.1.94 | బోయపల్లి లక్ష్మిరెడ్డి | 1. ఎలమల మల్లారెడ్డి<br>2. అడాల శంకర్<br>3. చాకలి నారాయణ<br>(అనుమానిత నిందితుడు) |
| 18. | 21.2.94 | షేక్ ఫకురుద్దీన్ | సాదిక్ వలీ మరియు ఇతరులు |
| | మొత్తం: 19 మంది | | |

<u>2వ వివరణ</u>

1991, మార్చిలగాయతు అనంతపురం జిల్లా, ధర్మవరం పట్టణంలో గుర్తించిన 30 మృతదేహాల వివరాలను సూచించే ఈ క్రింది వివరణను శాసనసభ్యులు సర్వశ్రీ ఎన్.రాఘవ రెడ్డి, జి. నాగిరెడ్డి, ఎం. రఘుమారెడ్డి, ఎ. మాదవరెడ్డి, సి. నర్సిరెడ్డి, పి. నాగేశ్వర రావుగారలు అడిగిన నెం. 8297–కె ప్రశ్నకు సి–భాగానికి యిచ్చే సమాధానాన్ని పురస్కరించుకుని సభాసమక్షంలో ఉంచే వివరణ.

| వరుస సంఖ్య | నేరం జరిగిన తేదీ | గుర్తించబడ్డ, మరణించిన వ్యక్తి పేరు | మరణానికి కారణం |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | 6.3.91 | ఎస్.ఎస్.వి. షన్న, ఉప్పనసానిపల్లి, కొత్తపేట. | విషం తీసుకోవడం ద్వారా ఆత్మహత్య |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 2. | 2.4.91 | సావిత్రమ్మ, ధర్మవరం | ఒళ్ళు కాలి చనిపోవడం |
| 3. | 23.4.91 | యమ్. అరుణ, కొత్తపేట | –డిటో– |
| 4. | 9.4.91 | వి. హేమలత, ధర్మవరం | –డిటో– |
| 5. | 10.5.91 | కె. సుబ్బారాయుడు | ఒళ్ళుకాల్చుకుని ఆత్మహత్య |
| 6. | 15.5.91 | యమ్. రమణ, ధర్మవరం | విషం తీసుకోవడం ద్వారా ఆత్మహత్య |
| 7. | 2.8.91 | వరలక్ష్మి, ధర్మవరం | ఒళ్ళు కాలి చనిపోవడం |
| 8. | 7.8.91 | జి. అశ్వరెడ్డి, తుమ్మల | విషం తీసుకోవడం ద్వారా |
| 9. | 23.8.91 | కె. నాగరాజు, ధర్మవరం | –డిటో– |
| 10. | 21.8.91 | యమ్. రసూల్, ధర్మవరం | –డిటో– |
| 11. | 13.9.91 | డి. పెద్దన్న, ధర్మవరం | విద్యుద్ఘాతం వల్ల చనిపోవడం |
| 12. | 11.1.91 | ఇ. సంధ్య, ధర్మవరం | ఒళ్ళు కాలడంవల్ల చనిపోవడం |
| 13. | 19.12.91 | రాజేశ్వర్, ధర్మవరం | విషం వల్ల చనిపోవడం |
| 14. | 7.1.1992 | హెచ్. కృష్ణమూర్తి, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |
| 15. | 1.1.92 | టి. నరసింహులు, ధర్మవరం | –డిటో– |
| 16. | 15.1.92 | ఆసిఫ్, ధర్మవరం | –డిటో– |
| 17. | 22.1.92 | శివమ్మ, ధర్మవరం | –డిటో– |
| 18. | 14.2.92 | జె. వెంకటేశులు, ధర్మవరం | విషం వల్ల చనిపోవడం |
| 19. | 24.3.92 | టి. అలివేలమ్మ, ధర్మవరం | ఒళ్ళు కాలి చనిపోవడం |
| 20. | 23.5.92 | సి. నాగరాజు, ధర్మవరం | –డిటో– |
| 21. | 19.6.92 | టి. నారాయణమ్మ, ధర్మవరం | –డిటో– |
| 22. | 19.7.92 | ఎన్. భాగ్యమ్మ, ధర్మవరం | –డిటో– |
| 23. | 23.7.92 | టి. హెచ్. రాఘవేంద్ర, ధర్మవరం | విషయం వల్ల చనిపోవడం |
| 24. | 7.7.92 | వి. సునంద, ధర్మవరం | ఒళ్ళు కాలి చనిపోవడం |
| 25. | 24.7.92 | వై. ఎర్రెప్ప, ధర్మవరం | నీటిలో మునిగి చనిపోవడం |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 26. | 23.8.92 | ఎం. గంగిరెడ్డి, ధర్మవరం | ప్రమాదవశాత్తు గోడమీద నుంచి పడి చనిపోవడం |
| 27. | 27.8.92 | టి. రామాంజనేయులు, ధర్మవరం | విషం వల్ల చనిపోవడం |
| 28. | 3.8.92 | ఎం. వెంకటేశులు, ధర్మవరం | మూర్ఛరోగం వల్ల చనిపోవడం |
| 29. | 31.8.92 | నాగార్జున, ధర్మవరం | పోలీసుల కాల్పుల వల్ల చనిపోవడం |
| 30. | 31.8.92 | హెచ్. నాగరాజు, ధర్మవరం | -డిటో- |
| 31. | 31.8.92 | హెచ్. వెంకటరాముడు, ధర్మవరం | -డిటో- |
| 32. | 12.9.92 | అరుణ్ టి, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |
| 33. | 15.12.92 | బాబురావు, ధర్మవరం | విషం వల్ల చనిపోవడం |
| 34. | 21.12.92 | సంధ్య, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |
| 35. | 3.1.93 | ఎన్. ఫరీద, ధర్మవరం | -డిటో- |
| 36. | 17.1.93 | వి. అక్కులమ్మ, ధర్మవరం | -డిటో- |
| 37. | 19.4.93 | లక్ష్మి, ధర్మవరం | స్టవ్ పేలడం వల్ల చనిపోవడం |
| 38. | 29.4.93 | ఎన్. చంద్రశేఖర్, ధర్మవరం | కడుపు నొప్పివల్ల చనిపోవడం |
| 39. | 1.5.93 | నాగసుబ్బమణి, ధర్మవరం | మూర్ఛరోగం వల్ల చనిపోవడం |
| 40. | 10.5.93 | టి. క్రిష్ణవేణి, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |
| 41. | 15.5.93 | ఎం. వరలక్ష్మమ్మ, ధర్మవరం | స్టవ్ పేలడం వల్ల చనిపోవడం |
| 42. | 27.5.93 | భద్రకామక్క, ధర్మవరం | -డిటో- |
| 43. | 21.7.93 | డి. ఆదిలక్ష్మి, ధర్మవరం | -డిటో- |
| 44. | 6.8.93 | వై. వెంకటేశ్, ధర్మవరం | కారణం తెలియదు |
| 45. | 5.9.93 | చంద్రావతి, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |
| 46. | 28.11.93 | సుబ్రమణ్యం, ధర్మవరం | ఉరివేసుకొని చనిపోవడం |
| 47. | 29.11.93 | ఇ. శ్రీరాములు, ధర్మవరం | మెట్లపైనుంచి పడిపోవడం వల్ల చనిపోవడం |
| 48. | 4.12.93 | ఎం. రామలక్ష్మమ్మ, ధర్మవరం | ఒళ్ళు కాలడం వల్ల చనిపోవడం |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 49. | 8.12.93 | లక్ష్మీదేవి, ధర్మవరం | స్టవ్ పేలడం వల్ల చనిపోవడం |
| 50. | 24.12.93 | ఏసు, ధర్మవరం | ఒళ్లు కాలడం వల్ల చనిపోవడం |
| | | మొత్తం : 50 మంది. | |

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు పర్టిక్యులర్‌గా ఒక్క ధర్మవరం పట్టణంలో 69 హత్యలు జరగడం, 69 మృతదేహాలు కనుగొనడం, దీనిలో కొన్నిటిలో అసలు నిందితులు కనుగొనబడ్డారు. కొన్నిటిలో ఇప్పటికి కనుగొనబడక అన్‌నోన్ పర్సన్స్ అనే పద్ధతిలో చెబుతున్నారు. ఇలా అయితే ఎంత మందిని అయినా చంపుతూ పోవచ్చు గదా? అసలు ఈ పట్టణంలో ఎందుకు ఇంతగా హత్యలు జరుగుతున్నాయి? ఈ నిందితులు ఏమయినా రాజకీయ పార్టీలకు చెందిన వారా? ఇప్పటికి జరిగే దానిని అరికట్టి దానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? దీని వెనుక ఏమయినా కథ వున్నదా? ఇప్పటికి జరుగుతున్నాయి. నిన్న, మొన్న కూడా కొన్ని జరిగినట్లుగా నేను విన్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, 1991వ సంవత్సరం మార్చి నెల నుంచి 19 హత్యలు జరిగాయి. ఇవి కొంచెము హెచ్చు సంఖ్యలోనే వున్నాయి. రాజకీయ పార్టీ ప్రమేయంతో కాదు. కక్షల వల్ల, మామూలు కారణాల వల్ల జరిగాయి. ముద్దాయిలను గుర్తించడం జరిగింది. కొన్ని కోర్టులలో వేయడం జరిగింది. కొన్ని కన్‌విక్ట్ అయ్యాయి. కొన్ని ఎక్విట్ అయ్యాయి. కొన్ని పెండింగ్‌లో వున్నాయి. 69 శవాలలో 50 ఆత్మహత్యలు కానీ, యాక్సిడెంట్స్ కాని వుండవచ్చు. 19 మాత్రం హత్యలు. అందుచేత ఈ విషయం మీద ప్రభుత్వం తీవ్రంగా స్పందించి గత సంవత్సరం నుంచి జరిగింది నివారించాలనే పట్టుదలతోనే, తీవ్ర ప్రయత్నంలోనే అక్కడ పోలీసు ఫోర్సును, స్టేషన్సును, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు పెంచి అక్కడ అదనంగా శాంక్షన్ చేయడం జరిగింది. రెండు సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు క్రియేట్ చేయడం జరిగింది. పోస్టులను పెంచి అవసరమైన చర్యలు అన్నీ తీసుకున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, హత్యలు అయితే ఏమి, ఆత్మహత్యలు అయితే ఏమి ఈ మూడు సంవత్సరాల లోపలనే 69 జరిగినట్లు మంత్రిగారు చెప్పారు. వాస్తవానికి ఇందులో కొన్ని శవాలు ఇప్పటికీ కనుగొనలేదు. కొన్ని అసలు రిజిష్టర్ చేసినప్పటికీ హంతకులు ఎవరనేది ఇంతవరకు కూడా కనుక్కోలేని దుస్థితి వున్నది. ధర్మవరం పట్టణంలో ఇంత దౌర్జన్యం, హత్యాకాండలు జరుగుతూ వుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటివి పునరావృత్తం కావడానికి వీలు అవుతున్నది. ఉదాహరణకు చూసినట్లయితే 31.8.92 నాడు ఎం. వెంకటేశ్వర్లు లాకప్ మరణం వల్ల మృతి చెందాడు. దాని విషయంలో ధర్మవరంలో వుండే ప్రజలు, ఆయన భార్య ఆ రోజు పోలీసు స్టేషన్ దగ్గరకు వెళ్లి చెప్పడం, ఆందోళన చేయడం జరిగింది. అక్కడ లాకప్ డెత్

జరిగిందని కూడా నిర్ధారించడం జరిగింది. ఇవన్నీ వాస్తవాలు, కానీ ఇందులో మాత్రం మూర్ఛ వల్ల చనిపోయాడని చెప్పడం జరిగింది. వాస్తవాలను కూడా అవాస్తవాలుగా తెలియజేస్తే ఎలా? జరిగిన వాస్తవం ఒకటి అయితే వారు చెప్పే వాస్తవాలు ఇంకో రకంగా వున్నాయి. లాకప్ డెత్‌లు కానీ, అదే విధంగా రాజకీయ నాయకుల చేత దౌర్జన్యాలు, హత్యాకాండలు అయితే ఏమి ఎలా అరికడతారు?

8.50 శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, బయట చనిపోయిన కేసులు వున్నాయి. మూర్ఛ
ఉ. వల్ల లాకప్‌లో ఒక కేసు వున్నది. మూర్ఛ వల్ల జరిగిందని అనకుండా వేరే కారణాలు ఎలా చెబుతాము. వారు అడిగిన లాకప్ డెత్‌కు సంబంధించి మూర్ఛ వల్ల చనిపోయినట్లు పోలీసులు ఫైండింగ్స్ ఇచ్చారు. దానిని డౌట్ చేసి జుడీషియరీ విచారణ వేయడం జరిగింది. అది జరుగుతూ వున్నది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- మంత్రిగారు సమాధానం చెబుతూ 19 హత్యలన్నారు. నాలుగు శవాల విషయంలో ఇంతవరకు డిటెక్ట్ చేయ్యలేదు. ఒక మహిళ - పద్మ 17.2.92న చంపబడితే ఎవరు చంపారో ఇంత వరకూ కనుక్కోలేదు. 24.6.92 male not known. 24.10.92 female not known. 4.2.93 male not known. కేవలం ఇవి రాజకీయ హత్యలు. చాలాసార్లు సభలో చర్చించాము. ముగ్గురు ఆడపిల్లలను తరిమి తరిమి, బలాత్కారం, అత్యాచారం జరిపితే ఏ విధంగా రాజకీయ రక్షణ ఇచ్చారో చూశాము. 19 కేసులలో ఎన్నిటికి ఛార్జిషీట్ ఫైల్ చేశారు? రాజకీయ పార్టీల ప్రమేయం లేదన్నారు, రాజకీయ పార్టీల రక్షణ లేదన్నారు. నేను స్పష్టంగా అడుగుతున్నాను. కె. అశోక్ నారాయణ, నెం. 12 24.10.92న చంపబడితే, అతడు ధర్మవరం వ్యక్తి - బోయన ప్రసాద్, బోయన నాగరాజు చంపారని, తగరకుంట వారని చెప్పారు. తగరకుంట క్రిమినల్ యాక్టివిటీస్‌కు ఫేమస్. నేను ఎలక్షన్ సందర్భంగా 22 రోజులు ఉండి వచ్చాను. పోలీసు మీద ఫైరింగ్ ఓపెన్ చేసిన ఘనత ఆ గ్రామస్థులకు దక్కింది. ప్రభుత్వం ఏం చర్య తీసుకుంది? అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్ చాలా అక్కడున్నాయి. ప్రత్యేకంగా ధర్మవరం డివిజన్‌లో. ఇదే సభలో కూడా తీసుకువచ్చాము. ఒక ప్రజాప్రతినిధులకే కాదు, రాజకీయ పార్టీలవారికే కాదు - కేవలం గుండాలకు అన్ సోషల్ ఎలిమెంట్స్‌కు పోలీసు ప్రొటెక్షన్ ఇస్తున్నారు. గన్‌మెన్‌ని ఇస్తున్నారు. అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్ ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ఉదాహరణకు ఎం. చంద్రయ్య, ధర్మవరం, దాసరి ఓబులేసు, వెంకట రమణ, వెంకట లక్ష్మమ్మ - అంతా ధర్మవరమే. సుధాకర గుప్త, లక్ష్మీనారాయణ గుప్త, కుంటిమద్దివారు చంపారు. కుంటిమద్దిలో 76 ఇళ్ళు స్మశానంగా తగలపెట్టారు. డైనమైట్స్‌తో తగలపెట్టారు. మనమంతా చూశాము. ఏం చర్య తీసుకున్నారు?

శ్రీ ఎం. ధర్మారావు:- ఇక్కడ నేరాలు జాస్తిగా ఉన్నాయని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను క్రియేట్ చేశాము. రెండు పోలీసు స్టేషన్స్ పెట్టాము. ఎఫెక్టివ్‌గా స్టెప్స్ తీసుకోవడం జరుగుతోంది. అధికంగా నేరాలు అవుతాయని గవర్నమెంట్ భావించడం వల్ల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.

Sri K. Vidyadhara Rao:- It is a very serious thing. Sir, in this very House we have discussed about Dharmavaram where number of incidents like rapes etc., were taken place and where political persons in higher places have been involved. మంత్రిగారికి తెలుసు. ఆ ధర్మవరంలో సబ్‌డివిజన్‌లో ఎన్ని అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్ డిటెక్ట్ చేశారు? అక్కడ ప్రజా ప్రతినిధులు కానీ, అన్‌సోషల్ ఎలిమెంట్స్ who are involved in highway robberies and dacoties ఎంతమందికి సెక్యూరిటీ ఇచ్చారు? ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఎక్స్ ఎం.ఎల్.ఏ. కొడుకు సూర్యనారాయణ రెడ్డికి కల్యాణ దుర్గ సబ్ కోర్టులో చేస్తే ప్రొటెక్షన్ ఇచ్చారా లేదా? ఇది వాస్తవం కాదా? చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు:- వెపన్ ఎవరెవరికి ఇచ్చారు, లైసెన్స్‌లు ఎవరెవరికి ఇచ్చారు, ఎవరి నుంచి సీజ్ చేశారు అన్నది ఈ ప్రశ్నకు సంబంధం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. క్రైం రేటు ఎక్కువగా ఉందని మంత్రిగారు ఒప్పుకున్నారు. ప్రశ్న ఉద్దేశం కూడా అదే. ఎంతమంది చనిపోయారో పేర్లు విని సంతోషించడానికి కాదు. What steps the Government is taking to prevent the incidents? That is what we are interested in. అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్ ఎన్ని ఉన్నాయి అన్నది ఈ సభలో తెచ్చాము. People who are not public representatives have been given gunmen by this Government. People involved in highway robberies have been provided with gunmen. మద్దలి చెరువుకి చెందిన వ్యక్తి ఎక్స్ ఎం.ఎల్.ఎ కొడుకు He is involved in a number of highway robberies. 30 మంది గన్‌మెన్, అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్‌తో ఉంటే పోలీసు ప్రొటెక్షన్ ఇచ్చారా లేదా? ఇది వాస్తవం కాదా? చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు:- ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్ నా వద్ద లేదు. వారడిగితే సమాధానం పంపుతాను. ఇల్లీగల్ యాక్టివిటీస్, అన్ లాఫుల్ యాక్టివిటీస్ కర్బ్ చెయ్యాలని, ఇన్నొసెంట్ పీపుల్‌ని ప్రొటెక్ట్ చెయ్యాలని స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అన్‌లైసెన్స్‌డ్ వెపన్స్ ఎన్ని సీజ్ చేశారు?

శ్రీ ఎ. ధర్మారావు :- ఇది రిలవెంట్ క్వశ్చన్ కాదు. విషయం ధర్మవరంకు చెందినది.

శ్రీ కె. విద్యాధరరావు:- కుంటిమద్ది మీద డైనమేట్ వేసి ఇప్పటికి నాలుగు సంవత్సరాలయింది. దయచేసి వినండి అధ్యక్షా. తాము ఒకసారి వెళ్ళి చూస్తే ఆవేదన

అర్థం అవుతుంది. ఇళ్ళ నుంచి తరిమి వేస్తే, కర్నాటక రాష్ట్రం ప్రక్కన గుడిసెలు వేసుకుని ఉన్నారు. లక్షాధికార్లు కూడా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. అక్కడ మర్డర్స్ జరుగుతుంటే ......

శ్రీ ఎ. ధర్మారావు:— ధర్మవరం టవున్‌కి సంబంధించినది ఇది వేరే ప్రాంతాల గురించి అడిగితే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:— ఎస్. నిజమే. క్రైం రేటు ఎక్కువగా ఉందని వారే ఒప్పుకున్నారు. ధర్మవరం డివిజన్‌లో మీరు తీసుకున్న చర్య ఏమిటి? మీ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నారా?

శ్రీ ఎ. ధర్మారావు:— పాటిస్తున్నారు. ఇంకా ఎఫెక్టివ్‌గా పాటించమని మళ్ళీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):— రిప్లయ్ చూడండి. '61, డెడ్ బాడీస్ నాట్ ఫౌండ్ సోఫార్' అన్నారు. అంటే ఇంకా ఉన్నాయన్న మాటేగా. 69 అని సమాధానంలో ఉంది.

(ఇంటరప్షన్స్)

పూర్తిగా చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:— సమాధానం చూసి చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు:— వారంత భాషాచాతుర్యం నాకు లేదు కానీ సమాధానం ఇచ్చే నాటికి 69 డెడ్ బాడీస్ గుర్తించబడినాయి. తరువాత ఇంకా జరిగితే అవి కూడా దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ డి. శివరామరాజు:— పూర్తిగా చెప్పనివ్వండి. ఇటీవల ఈ పట్టణంలో పెద్ద సంఖ్యలో దోపిడీలు జరిగిన మాట వాస్తవమా అంటే 1993లో 35 అనీ, 1994లో 5 అనీ వెరసి 40 అని అన్నారు. ఇంత మంది చచ్చిపోయి, ఇన్ని దోపిడీలు యధేచ్ఛగా ధర్మవరంలో జరుగుతున్నాయంటే అసలు ఈ ప్రభుత్వం పరిపాలిస్తున్నట్లేనా? దీని వెనుక రాజకీయ శక్తులు కుమ్మక్కై ఈ వ్యవహారం జరుగుతోందా?

మిస్టర్ స్పీకర్:— క్వశ్చన్ వెయ్యండి. ఇది వాస్తవమా, కాదా అనడానికి పెద్ద విషయం చెబుతారు.

శ్రీ డి. శివరామరాజు:— ఇదేమిటండీ? అసలు విషయం ముందు చెప్పాలా? ఈ దోపిడీలు జరగడానికి ఎవ్వరు కారణం? 40 దోపిడీలు, 70 మంది వరకు జనం చచ్చిపోవడం అంటే ఎవరో పొలిటికల్‌గా సపోర్టు లేకపోతే జరగవు.

మిస్టర్ స్పీకర్:– సమయం ఇవ్వకపోతే ఇవ్వలేదంటారు. ఇస్తే ప్రశ్న వెయ్యరు.

శ్రీ డి. శివరామరాజు:– భలేవారే. చెప్పాలి కదా? 5

(ఇంటరప్షన్స్) 6

శ్రీ ఎ. ధర్మారావు:– గత సంవత్సరం 35 దోపిడీలే కాదు – బర్గ్లలరీస్, ఇళ్లలో జరిగిన దొంగతనాలు, దోపిడీలతో సహా గత సంవత్సరం 35, ఈ సంవత్సరం 5. ఇవి కూడా ఎక్కువగా ఉన్నాయి. వీటిని అరికట్టడానికి క్రైం ఎక్కువగా ఉంది కనుక పోలీసు స్ట్రెంగ్త్ చేశాము. అరికట్టే ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నాము. దీని వెనుక రాజకీయ శక్తులున్నట్లు మా దృష్టికి రాలేదు. అవి కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు సావధానంగా పరిశీలించాలని కోరుతున్నాను. నెలనెలా వళ్ళు కాలి చనిపోతున్నారు. విషం తిని చనిపోతున్నారు. 2.4.91న ధర్మవరంలో వళ్ళు కాలి చనిపోవడం, 23.4.91న వళ్ళు కాలి చనిపోవడం, 9.4.91న వళ్ళు కాలి చనిపోవడం, 10.5.91న వళ్ళు కాల్చుకుని చనిపోవడం, 15.5.91న విషం తీసుకోవడం, 2.8.91న విషం తీసుకోవడం, 7.8.91న విషం తీసుకోవడం – ఈ విధంగా మొత్తం 25 సంఘటనలు ప్రతి నెలా అరుగురో, ఎనిమిది మందో విషం తీసుకుని, వళ్ళు కాల్చుకుని చనిపోవడం అంటే ఎందుకు? దీని వల్లనయినా ప్రత్యేకంగా పోలీసును పంపి లేదా సి.బి.సి.ఐ.డి., వుమెన్ ప్రొటెక్షన్ సెల్ వారినో పంపి, మాటి మాటికీ నెల, నెలా ఈ వళ్ళు కాల్చుకోడాలు, విషం తీసుకోడాలు ఏమిటో, ఎందుకు చేస్తున్నారో పరిశోధిస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు:– వారి ఆవేదనతో ఏకీభవిస్తున్నాను. నాకు కూడా ఇది ప్యానిక్డ్‌గా కనిపిస్తోంది. అక్కడి సోషల్ కండిషన్స్, కల్చర్ కారణం కావచ్చు. ఏదేమైనా ప్రివెన్టివ్‌గా ఉపయోగిస్తుందనే ఉద్దేశంతో వుమెన్ ప్రొటెక్షన్ సెల్ ఆఫీసర్‌ను పంపి స్టడీ చేయిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ధర్మవరంలో 19 హత్యలని ఇచ్చారు. ఎన్నిటి మీద ఛార్జిషీటు పెట్టారు. ఎన్ని ట్రయల్‌కి వచ్చాయి? ఇప్పుడయినా సరే అవల్వెన్స్ సెషన్స్‌ను పట్టుకునేందుకు రైడ్ చేస్తారా? ఎవరికయితే ప్రజాప్రతినిధులు కాని వారికి, అన్‌సోషల్ ఎలిమెంట్స్‌కు సెక్యూరిటీ ఇచ్చారో విత్‌డ్రా చేస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు:– తప్పకుండా చర్య తీసుకుంటాము. ఒక లేడీ ఎ.ఎస్.పి ఇన్‌ఛార్జిగా ఉంది. డీప్‌గా స్టడీ చెయ్యడానికి హయ్యర్ లెవెల్‌లో లేడీ ఆఫీసర్‌తో పరిశీలన చేయిస్తాము. వెపన్స్ సీజ్ చేసే విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు:– 19హత్యలలో ఎన్ని ట్రయల్‌కి వచ్చాయి? వారే ఒప్పుకున్నారు. క్రైం రేట్ హై స్కేడ్‌గా ఉందన్నారు. వారికే అనుమానం ఉన్నట్లు చెప్పారు. ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకుని వెంటనే ఛార్జ్‌షీటు వేసి, ట్రయల్‌కు వెళ్ళాలి.

శ్రీ ఎ. ధర్మారావు:- రెండు కేసుల్లో ఐడింటిఫై కాలేదు. మిగతావి దర్యాప్తులో ఉన్నాయి. అవి కూడా ఎక్స్‌పిడైట్ చేసి, స్టెప్స్ తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏ ఏ కేసులు ట్రయల్‌కు రావలసి ఉంది?

శ్రీ ఎ. ధర్మారావు:- ఆ వివరాలు కూడా పంపుతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- ఒక్క మాట వినండి.

Sri K. Vidyadhara Rao:- I do not say that the Hon'ble Home Minister is trying to withhold the information. But this is the attitude of the Government.

Sri A. Dharma Rao:- No question of with-holding. I have furnished so many particulars. If you want still more particulars I will furnish.

Sri K. Vidyadhara Rao:- Please furnish, Sir, give me an opportunity to ask a question. That is the reason why so many murders have taken place. Police have been wilfully and intentionally hushing up cases where there is political patronage.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నెక్స్ట్ క్వశ్చన్ ....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నో, నో, సమాధానం ఇప్పించండి. నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీ డెప్యూటీ లీడర్ అడిగారు.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ప్రభుత్వం ఇప్పటికయినా గుర్తించాలి. ఈ ప్రాంతంలో ప్రభుత్వమే లేదు. *** పరిపాలిస్తున్నారు. వాస్తవాన్ని చూస్తే ....

మిస్టర్ స్పీకర్:- *** ఏమిటి? నేను ఎలవ్ చెయ్యను. విద్యాధరరావుగారు అడిగారు. ఆ పర్టిక్యులర్స్ అడిగారు. *** అదీ, ఇదీ మాట్లాడడం ఏమిటి?

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎ. ధర్మారావు:– ఇది రికార్డులోకి పోరాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– ఇది రికార్డులోకి పోదు. నెక్స్ట్ క్వశ్చన్ ...

**బలహీనవర్గాలకు భూమి కేటాయింపు**

108–

*9097–శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బలహీనవర్గాలకు ప్రభుత్వ భూమిని కేటాయింపడానికి ఒక ప్రత్యేక ఉద్యమాన్ని ఆరంభించారా;

(ఆ) బలహీనవర్గ ప్రజల ప్రయోజనార్థం ఒక లక్షా ఏభైవేల బావులను త్రవ్వ బోతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందు నిమిత్తం కేటాయించిన నిధుల పరిమాణమెంత, సదరు పథకాన్ని అమలు జరుపుటకు నిర్ణయించిన కాలపరిమితి ఎంత?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కె. రంగారావు):– (అ) అవునండీ, 1994, డిసెంబరు ఆఖరునాటికి లభ్యంగా ఉన్న భూమిని బలహీన వర్గాలవారికి కేటాయించే పనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది.

(ఆ) లేదండీ. 1993–94 సంవత్సరానికి, బలహీనవర్గాలవారికోసం, ఒక్కొక్క యూనిటుకు రు. 27,200/–ల ఖర్చు చొప్పున, మొత్తం 27,154 బావులను త్రవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది.

(ఇ) 1993–94లో, బలహీన వర్గాలవారికోసం 'మిలియన్ వెల్స్ ప్రోగ్రామ్' క్రింద రూ. 7,386.03/– లక్షల మొత్తాన్ని ప్రత్యేకించడమయింది. వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే బావులను పూర్తిచేయడానికి ప్రయత్నాలు చేయడమవుతున్నది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వ భూమిని ఒక ప్రత్యేక ఉద్యమం ద్వారా ఈ రాష్ట్రంలో బలహీనవర్గాలకు, ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించేందుకు ప్రభుత్వం ఏదయితే కార్యక్రమం తీసుకుందో, దానికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎవైలబుల్ ల్యాండ్ అని మంత్రిగారు అన్నారు. ఇదెంత ఉందో గుర్తించారా? గతంలో కూడా ప్రభుత్వ భూమిని బలహీనవర్గాలకు ఎలాట్ చేశాము. అటువంటి భూములలో ఇంతవరకు చాలా చోట్ల వారు ఆ భూమిని డెవలప్ చెయ్యకపోవడం, మరి కొన్ని చోట్ల అమ్మివేసుకోవడం జరిగింది. అటువంటివి జరుగకుండా చర్యలు తీసుకుంటారా? మిలియన్ వెల్స్ విషయంలో చెప్పారు; 27,200 రూపాయలతో 27,000 బావులు డిగ్ చేసే కార్యక్రమాన్ని

చూపారు. నాలుగైదు సంవత్సరాల నుంచి డ్రౌట్ కండిషన్స్ వల్ల వాటర్ టేబుల్ క్రిందకు పోయి సి.ఐ. వెల్స్ తగ్గిన తరువాత నీరు లేని కారణంగా ఓపెన్ వెల్స్, త్రవ్వుతున్నారు. సి.ఐ.వెల్స్ యుటిలిటీ లేదు కాబట్టి వాటి స్థానంలో బోర్‌వెల్స్ ఇచ్చే కార్యక్రమం ఆలోచిస్తారా? ఆ విధంగా ఇచ్చి ప్రత్యేకమైన ఎలక్ట్రికల్ కనెక్షన్స్ ఇచ్చే కార్యక్రమం తీసుకుంటారా? మిలియన్ వెల్స్ ప్రోగ్రాం గురించి చెప్పారు. దీనిలో కూడా లక్షల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఎంతమంది బెనిఫిషరీస్ ఉన్నారు?

శ్రీ కె. రంగారావు:– ఇప్పటి వరకు గుర్తింపబడిన ల్యాండ్స్ 2,58,605, ఎకరాలు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నవి. ఇప్పటి వరకూ కూడా ప్రత్యేక ఉద్యమంగా భూములను పేదలకు పంచాలని ప్రభుత్వం నిర్ణయం చేసిన తరువాత, ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసిన తరువాత ఇప్పటి వరకూ 22,476 ఎకరాలను బలహీనవర్గాలకు పంచడం జరిగింది. మిగతా భూమిని కూడా ఈ సంవత్సరం చివరకు పంచాలనే ఉద్దేశంతో ఉన్నాము. ఓపెన్ వెల్స్ త్రవ్వుతున్నారని, వాటర్ టేబుల్ పడిపోయిందని, నీరు లేదని అంటున్నారు. ప్రభుత్వం అవసరమైన చోట్ల బోర్ వెల్స్ మంజూరు చెయ్యాలని నిర్ణయించింది. ఇచ్చిన భూములను డెవలప్ చెయ్యడం లేదని, అమ్మివేస్తున్నారని అన్నారు. దీని విషయంలో వేరే ప్రశ్న వేస్తే సమాచారం తెప్పించి, చెబుతాను.

శ్రీ ఎం. నరసింహులు:– హౌసింగ్ క్రింద బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమన్నది మంచి లక్ష్యమే. ప్రభుత్వ భూమి లేని చోట కాని అయినా ఇవ్వవచ్చు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు లేవు. పర్చేజ్ చెయ్యాలి అన్నా, రు. 5 వేలు, రు. 10 వేల మధ్య కావాలని నిబంధన ఉంది. మార్కెట్ వేల్యూ చాలా ఎక్కువ ఉన్న చోట్ల కాస్ట్ ఎంతయినా కొని ఇస్తే తప్ప పేదలకు స్థలాలు వచ్చే అవకాశం లేదు. ఎంత రేటయినా కాని ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మూడు రీజియన్స్ ఉన్నాయి. ఒక్కొక్క రీజియన్‌లో ఒక్కొక్క సమస్య ఉంది. తెలంగాణాలో నల్గొండ జిల్లాలో చూస్తే ముఖ్యంగా బావులు త్రవ్వాలనుకున్నా వాటర్ లెవెల్ చాలా తక్కువ. కాస్ట్ కూడా సరిపోవడం లేదు. సగం త్రవ్వి, కాస్ట్ సరిపోక మధ్యలోనే ఆపేసే పరిస్థితులున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఉండే గ్రౌండ్ వాటర్ టేబుల్‌ను బట్టి బావులకు అయ్యే ఖర్చును, యూనిట్ కాస్ట్‌ను పెంచే అవకాశం ఉందా?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, ప్రభుత్వం బలహీనవర్గాల వారికి ఒక్కొక్క కుటుంబానికి ఒక ఎకరం పొలం కొని ఇవ్వాలనే నిర్ణయం ఉంది. దాని ప్రకారం దాదాపు ఒక ఎకరం 24 వేల రూపాయలు పెట్టి కొనాలని, దాని తరువాత వారు ఆ పొలాన్ని డెవలప్ చేసుకోవడానికి, దానిలో విత్తనాలు వేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన సహాయాన్ని ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందచేస్తున్నాం. అందుచేత దీని విషయంలో అభ్యంతరం ఏమీ లేదు. ఈ వేళ 27 వేల రూ.లు పెట్టి ఒక పెద్ద బావి త్రవ్వడానికి ఏర్పాటు చేశాం. 27వేల రూ.లు ఖర్చుపెట్టిన తరువాత, దానిలో ఏ విధమైన అవకతవకలు లేకపోయినట్లయితే, ఇంకా అవసరం అయితే, ఆ బావిని పూర్తి చేసి, వారికి నీరు వచ్చే విధంగా ప్రభుత్వం

ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంది. అందుచేత దానిని మధ్యలోనే ఆపే సమస్య లేదు. అంతే కాకుండా, ఆ బావి త్రవ్విన తరువాత కరెంట్ ఇచ్చే విషయంలో కూడ ఎంత ఖర్చు అయినా సరే కరెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు 24 వేల రూ॥లు పెట్టి ఒక ఎకరం పొలం కొంటున్నామంటున్నారు. 27 వేల రూ॥ల ఖర్చుతో బావి త్రవ్విస్తున్నామంటున్నారు. హరిజనుల సంక్షేమం కోసం, అది బాగానే ఉంది. కాని కరెంట్ ఇస్తున్నామని చెప్పడం సత్యదూరం. ఎందుకంటే ఎక్కడ అయినా బావులయితే ఇస్తున్నారు కాని ఎలక్ట్రిఫికేషన్ ప్రొవైడ్ చేయడం లేదు. అది మాత్రం సత్య దూరం. 1991–92, 1992–93 మరియు 1993–94 సంవత్సరాల్లో మీరు ఎన్ని బావులిచ్చారు? ఇచ్చిన బావులల్లో ఎన్నిటికి మీరు కరెంట్ ఇచ్చారు? ఇంకా ఎన్ని బావులకు కరెంట్ అవసరం ఉంది? ఈ వివరాలు మంత్రిగారు చెప్పితే బాగుంటుంది.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా కరెంట్ ఇవ్వడంలో ...

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– మంత్రిగారు అంతా చెప్పారు కాని జి.ఓ.ఆర్.సి.లో మీరు ఇచ్చిన ....

మిస్టర్ స్పీకర్:– మీరు ఎందుకండీ మధ్యలో చెప్పి డిస్టర్బ్ చేస్తారు?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, మా అమ్మాయి ప్రతిభాభారతి రెండు విషయాలు మాత్రం ఒప్పుకొన్నారు. మూడవది అంగీకరించలేదు. ఏదో సత్యదూరం అన్నారు. కరెంట్ ఇస్తున్నాం అన్నది సత్యదూరం కాదు. ఇప్పటివరకు 16,170 బావులకు కరెంట్ ఇవ్వడం జరిగింది. ఇంకా 12,354 బావులకు కరెంట్ ఇవ్వవలసి ఉంది. ఈ సంవత్సరం చివరి నాటికి వాటికి కూడ పూర్తి చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఈ పద్ధతి మంచిది కాదు. ఈ దేశంలో మీ ఒక్కరికే తెలుసు అనే భావన విడవండి.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, మనం ఇచ్చే బావులకు కరెంట్ ఇవ్వడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకొన్నాం. దాదాపు 38 కోట్ల రూపాయలు కరెంట్ డిపార్టు మెంట్ వారికి, కో–ఆపరేటివ్ డిపార్టుమెంట్ ద్వారా మా డిపార్టుమెంట్ ఫ్రమ్ ఉండి వారికి లోన్ ఇప్పించడం జరుగుతున్నది. అంతే కాకుండా, వారు ఖర్చు పెట్టేదే కాకుండా, మేము ప్రత్యేకంగా మా ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎంత ఖర్చు అయినా సరే కరెంట్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. అందుచేత

సత్యదూరమైన విషయాలు మేము ఏమి చెప్పదలచుకోలేదు. చెప్పం కూడ. వాస్తవాలు మాత్రమే చెప్పుతున్నాను. మేము అమలుజరుపుతున్న విషయాలను తమరి ద్వారా సభకు తెలియచేస్తున్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు:– ఓ.ఆర్.సి. స్కీమ్స్ ఎన్ని ఉన్నాయి?

శ్రీ కె. రంగారావు:– 12,354 ఇంకా పూర్తి చేయవలసి ఉన్నవి. వాటిని అతి త్వరలోనే పూర్తి చేస్తాం.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీ నియోజకవర్గంలో కూడ ఈ సమస్య ఉంది. మీ గురించే అడుగుతున్నాం.

(ఈ దశలో శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ.కె.ఎర్రంన్నాయుడు, శ్రీ ఏ. మాధవరెడ్డి మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా)

మిస్టర్ స్పీకర్:– ఒకరికి, ఇద్దరు, ముగ్గురు లేచి మాట్లాడితే ఎట్లా? ఈ దేశంలో మీరొక్కరే శాసనసభ్యులు కాదు.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూరు):– అధ్యక్షా, బలహీనవర్గాల వారికి 1993–94వ సంవత్సరంలో 27,154 బావులు ఇవ్వడం జరిగిందని మంత్రిగారు చెప్పడం జరిగింది. అయితే వాటిని ఏ నార్మ్స్ ప్రకారం ఇచ్చారు? జిల్లాలవారీగాను, మండలాల వారీగానా, లేక జనాభా వారిగానా? ఏ నార్మ్స్ ప్రకారం కేటాయించింది మంత్రిగారు చెప్ప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, దీనికి ఒక పాలసీ అంటూ లేదు. ఎక్కడయితే బలహీనవర్గాలకు అవసరమవుతుందో, ఆయా జిల్లాల్లో ఎంత ఖర్చు అయినసరే బావులు ఇవ్వడానికి అభ్యంతరం లేదు. మా దగ్గర నిధులు కూడ ఉన్నాయి. అందుచేత ఏయే జిల్లాల్లో బలహీనవర్గాలకు అవసరం ఉందో వారందరికీ ఈ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నాం.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, ఎస్.సి. మరియు ఎస్.టి.ల మాదిరిగానే వెనుకబడిన తరగతుల వారికి ఈ బావులను ఇచ్చే కార్యక్రమాన్ని వర్తింప చేస్తున్నారా? ఉదాహరణకు అనేక గ్రామాలలో బలహీనవర్గాలకు దోభీఘాట్లు ఇవ్వాలని ప్రపోజల్ పెట్టారు. కాని అనేక గ్రామాల్లో దోభీఘాట్లు లేవు. ఇచ్చిన దోభీఘాట్లకు కరెంట్ ఇవ్వడం లేదు. కాబట్టి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ఆలోచిస్తారా? అది ఒకటి. రెండవది, బలహీనవర్గాలకు కేంద్రప్రభుత్వం పర్యావరణ రక్షణ పేరుతో అడవులను

పెంచడానికి భూమిని కేటాయిస్తున్నారు. అటువంటి దానికి కేంద్రప్రభుత్వం ఒక జి.వో. జార్ చేసింది. దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక జి.ఓ. ఇస్యూ చేసింది. దాని వల్ల బలహీనవర్గాలకు ఆ భూములు పెందకుండా పోయే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జి.వో.ను అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొంటుందా?

శ్రీ కె. రంగారావు:– చినమల్లయ్యగారు అడిగిన రెండు ప్రశ్నలు మాత్రం నాకు సంబంధించినవి కావు. వారు అడిగిన వాటికి సమాధానాలు కావాలంటే వేరే ప్రధాన ప్రశ్న రూపంలో వస్తే, సమాధానం వస్తుంది. వెనుకబడిన తరగతుల వారికి కూడ బావులు ఇవ్వాలని ఒక డెసిషన్ తీసుకొన్నాం. తప్పకుండా, వెనుకబడిన తరగతుల వారికి కూడా బావులు ఇచ్చే కార్యక్రమం వర్తింపచేస్తాం. ఇక దోభీఘాట్ల గురించి చెప్పారు. అది మాకు సంబంధించినది కాదు. చినమల్లయ్యగారు బి.సి. వెల్ఫేర్ మినిష్టర్‌గారికి ప్రశ్న వేసినట్లయితే సమాధానం చెప్పతారు.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురజాల):– అధ్యక్షా, గుంటూరు జిల్లా వెల్దుర్తి, దుర్గి మండలాల్లో హరిజనుల పేర్లతో, బినామీ పేర్లతో అగ్రిమెంట్లు వ్రాయించుకొని సి.ఐ. వెల్స్‌ను త్రవ్వించడం జరిగింది. దానిని నేను జిల్లా కలెక్టరు దృష్టికి కూడ తీసుకొని వెళ్ళాను. కాని ఎలాంటి చర్య తీసుకోలేదు. దీని మీద సమగ్రమైన విచారణ జరిపించి, ప్రభుత్వం న్యాయం చేయవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు నాకు ఒక లెటర్ ఇచ్చినట్లయితే తప్పకుండా, సమగ్రంగా విచారణ జరిపించి, కఠినమైన చర్యలు తీసుకొంటాము.

శ్రీ వి. జయపాల్:– సంవత్సరం క్రితం రూ. 23,400 ఒక జీవన్‌ధారా బావికి యిచ్చి ఒక లబ్ధిదారుని సెలక్టు చేసేవారు. ఇప్పుడు ఒకరూ లేక యిద్దరు పిల్లలు మాత్రమే కలిగి కుటుంబ నియంత్రణ ఆపరేషను చేసుకున్న వాళ్ళకు తప్ప మా వరంగల్లు జిల్లాలో బావులు యివ్వడం లేదు. దానిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు యిచ్చిందా? ఇది మొత్తం రాష్ట్రం అంతా అమలులో వుందా? కుటుంబనియంత్రణతో సంబంధం లేకుండా వరంగల్లు జిల్లాలో బావులు శాంక్షన్ చేస్తారా? 9–20 ఉ.

శ్రీ కె. రంగారావు:– కుటుంబ నియంత్రణకు, మా డిపార్టుమెంటుకు ఏమీ సంబంధం లేదు. ఈ కార్యక్రమాన్ని అమలు జరిపేటప్పుడు ఒకవేళ మా అధికారులు వారిని ఎంకరేజ్ చేయడానికి చెప్పివుంటే వుండవచ్చు. ప్రత్యేకించి అందుకు శాసనం లేదు. వారు కూడా బలహీనవర్గాల జాబితాలో వుండివుంటే వారికి కూడా న్యాయం జరుగుతుంది.

శ్రీ కె. ఎర్రంనాయుడు:– బావులకు ఎలక్ట్రిఫికేషను ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ కె. రంగారావు:– ఈ సంవత్సరానికి బావులకు ఎలక్ట్రిఫికేషను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

శ్రీ కె. విద్యాధరరావు:– 1991లో మిలియన్ వెల్స్ స్కీము హరిజనుల కొరకు అంటూ గ్రౌండు చేయడం జరిగింది. మంత్రిగారు మాత్రం 28 వేల బావులే త్రవ్వడం జరిగిందని చెప్పారు. 16 వేల బావుల ఎలక్ట్రిఫికేషను జరుగుతున్నాయని, యింకా 12 వేలు జరగలేదని అన్నారు. ప్రతిభాభారతిగారు అడిగినట్లు 1991–92, 1992–93, 1993–94 సంవత్సరాలలో త్రవ్విన బావులెన్ని? విద్యుత్ కనెక్షన్లు యిచ్చినవెన్ని? ఆ బ్రేకప్ యివ్వలేదు. You have failed your programme మిలియన్ వెల్సులో 20 వేలు త్రవ్వితే అది ఫెయిల్యూర్ కాదా? దానికి కారణాలు ఏమిటి? ఒక సూచన. అది బ్యాక్‌లాగ్‌తో మేకప్ చేసినదా? దానితోబాటు మళ్లీ మిలియన్ గ్రౌండు చేశారా? పాతవి కొత్తవి కలిపి మిలియన్ వెల్సు స్కీమా? హరిజనులకు అన్యాయం జరిగింది. రెండవది, సురేష్‌రెడ్డిగారు అడిగింది దానికి విరుద్ధంగా వుంది. గ్రౌండు వాటర్ పరిస్థితి, సాయిల్ పరిస్థితి జిల్లా జిల్లాకు మారుతుంది. ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో ఆ స్కీము అమలు చేయాల్సివస్తే 45 వేల రూపాయలు ఒక్కొక్క బావికి యిస్తున్నారు. దానికి బదులు హ్యాండ్ బోర్సు వేస్తే గ్రౌండు వాటర్‌కు 6 అంగుళాలతో 15 వేల రూపాయలతో బోరు అయిపోతుంది. లేబర్ కాంపొనెంటు 60 శాతం ప్రైవేటుకు అవుతుంది హ్యాండు బోరుకు. అందువలన దీనిని పునఃపరిశీలిస్తారా? మాన్‌సూన్ సెట్ అయ్యే ముందు మిలియన్ వెల్స్ కంప్లీట్ చేయాలనుకుంటున్నారు. ఓపెన్ వెల్ ఆలస్యం అవుతుంది. దాని బదులు హ్యాండ్ బోరు వేస్తే త్వరగా పూర్తి అవుతుంది. టార్గెట్ పూర్తి చేయగలుగుతారు. రిజల్ట్సు బాగుంటాయి. ఎందుకంటే సబ్‌మెర్సిబుల్ పంపు పెట్టి గ్రౌండు వాటర్ బయటకు తీయడానికి అవకాశం వుంటుంది. మీ నిబంధనలు మార్చుకోడానికి యోచన చేస్తారా?

శ్రీ కె. రంగారావు:– ఓపెన్ వెల్సుకి ప్రత్యేకంగా ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం లేదు. గవర్నమెంటు ఒక నిర్ణయం తీసుకుంది. విద్యాధరరావుగారు చెప్పినట్లు బోర్‌వెల్సు అయితేనే చాలా అనుకూలంగా వుంటాయి. బోరువెల్సుకి ప్రత్యేకమైన ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– మినిష్టరుగారిని అడుగుతున్నాను. ఆదేశాలు జిల్లా కలక్టర్లకు వెళ్లలేదు. పశ్చిమగోదావరి జిల్లాలో అభ్యంతరం చెబుతున్నారు. ఆదేశాలు వెంటనే యివ్వండి.

శ్రీ కె. రంగారావు:– అమలు జరుపుతున్నాం. బోరువెల్సుకు ప్రాధాన్యత యివ్వమని చెప్పడం జరిగింది. జరగకుండా వుంటే తప్పకుండా మళ్లీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. తర్వాత 1992–93 అంతానికి 70 వేల బావులు తవ్వడం జరిగింది. 1–4–93 నాటికి 37 వేల బావులకు విద్యుదీకరణ చేయవలసివుంది. 1993–94 టార్గెట్ 30 వేల 4 వందల బావులకు విద్యుదీకరణ చేయడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ బావులు నా నియోజకవర్గంవి అని కాదు. మీకు తెలుసు, మీ నియోజకవర్గంలో కూడా ఈ సమస్య వుంది. మీరు చెప్పండి ఒక బావి తవ్వాలంటే 27 వేల 200 రూపాయలు సరిపోతాయా? ఈ మొత్తం పెంచడానికి ప్రభుత్వం చర్యలు

తీసుకుంటుందా? గత 3 – 4 సంవత్సరాల నుంచి మిలియన్ బావుల పథకం కింద తవ్విన బావులలో 50–75 శాతం బావులకు కరెంటు కనెక్షను యివ్వలేదు. డబ్బులు నిరుప యోగం కాలేదా? సుమారు లక్ష బావులకు వారి లెక్క ప్రకారం కనెక్షను యివ్వేది వుంది. వాటికి ఎప్పటికి యిస్తారు? 27,200 రూపాయల మొత్తాన్ని పెంచడానికి చర్యలు తీసు కుంటారా?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, నేను మనవిచేసినట్లు, ఎంత ఖర్చయినా సరే ఆ బావులకు ఎలక్ట్రిఫికేషనుకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఈ సంవత్సరాంతానికి విద్యుదీకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వుందని నేను రెండుసార్లు చెప్పాను. 27 వేలు అని కాదు, ఎంత ఖర్చయినా సరే త్రవ్విన బావులలో ఫలితాలు వచ్చేవరకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మధ్యలో వదిలివేసే సమస్య లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ మాసాంతానికి పూర్తవుతుందా?

మిస్టర్ స్పీకర్:– ఈ మాసాంతానికి ఎలా అవుతుందండి?

శ్రీ కె. రంగారావు:– 27 వేల రూపాయలు పెంచిన యూనిట్ కాస్టు. ఇంకా అవసరమైతే కూడ ఖర్చు పెట్టి ఫలితాలు సాధిస్తాము. పూర్తి చేస్తాము.

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):– ఖమ్మం జిల్లాలో మద్దివలసలో మొత్తం 60 బోర్లు యిచ్చారు. 33 వరకు పూర్తి అయినాయి. మిగిలినవి పూర్తి కాలేదు. కొన్ని ఇన్‌వెల్ బోర్లు మంజూరు చేశారు. ఇంతవరకూ వాటిని పట్టించుకోవడం లేదు. మంత్రిగారు చెప్పినట్లు 27 వేలు. అక్కడ బోర్లు 23 వేల 400 రూపాయలతో పూర్తి కాలేదు. వాటిని ఈ 27 వేలతో పూర్తి చేస్తారా? మంత్రిగారు హామీ యిస్తారా?

శ్రీ కె. రంగారావు:– వారు తమ నియోజకవర్గం గురించి ప్రశ్నించారు. నాకు వ్రాసి యిస్తే మా ఇ.డి. కార్పొరేషను ద్వారా ఆదేశాలు యిచ్చి తగు చర్యలు తీసుకోడానికి అవకాశం వుంటుంది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– వీకర్ సెక్షన్సుకు గవర్నమెంటు భూమి లేని చోట పట్టాదార్లవద్ద గాని పెద్ద సంస్థల వద్ద గాని భూమిని కొనుగోలు చేసి బలహీనవర్గాలకు యిచ్చే కార్యక్రమం గురించి మంత్రిగారు చెప్పారు. దానిలో భాగంగా నిజామాబాదులో, నిజాం సుగర్ ఫ్యాక్టరీ నుంచి సుమారు 2 వేల ఎకరాలు కొనుగోలు చేసి ఎస్.సి.లకు కేటా యించారు. ఎస్.సి.లతోబాటు బి.సి., ఎస్.టి.లు, మైనారిటీలకు యిచ్చే కార్యక్రమం వుందా? రెండవది, వారు చెప్పిన 27,154 బావులలో ఎస్.టి.లకు యిచ్చే ఆలోచన వుందా?

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, ఎస్.సి. ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా ల్యాండ్ 9–30 కొనుగోలు చేసే స్కీము జరుగుతోంది. ఇది హరిజనులకు మాత్రమే సంబంధించింది. ఇతర ఉ.

వర్గాలవారికి దీనితో సంబంధం లేదు. మేము ఎస్.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కుటుంబానికి ఒక ఎకరం వంతున హరిజనులకు మాత్రమే ఇస్తాము. బి.సి.లకు ఇచ్చే కార్యక్రమం మావద్ద లేదు. బహుశా బి.సి. మంత్రిగారిని ఈ ప్రశ్న వేస్తే వారివద్ద సమాచారం ఉంటే చెబుతారు.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 109 (8812) సభ్యుని అభ్యర్థన మీద వాయిదా వేయబడింది.

## వైద్య భీమా పథకం

110-

*5791-సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు (విజయనగరం), ఎ. మాధవరెడ్డి, చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), బి. నాగిరెడ్డి:- ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెరుగైన వైద్య సదుపాయాలను ప్రజలకు ఉచితంగా కలుగజేయడానికి ఒక వైద్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పథకపు వివరాలేమి?

ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, this question arises because of the statement of the Minister. What information I would like to solicit from the Minister is whether any such insurance scheme was ever contemplated by the State Government, If it was never contemplated by the State Government, what will this Government do to stop the Minister from misleading the people?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఆలోచనవేరు. ప్రతిపాదనవేరు రకరకాల ఆలోచనలు వుండ వచ్చు. 20.2.1994న ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో మాట్లాడుతూ, రైతుల కోసం హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి ఆలోచిస్తాము అని చెప్పారు. అది ప్రిలిమినరీ స్టేజిలోనే వుంది. దానిని గురించి పూర్తిగా ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉంది. పరిశీలన చేసి ఉప యుక్తంగా ఉంటుందనుకొంటే కాస్ట్ ఇన్వాల్వ్‌మెంట్ ఎంత ఉంటుందో చూచి తదుపరి చర్య తీసుకోవలసి ఉంటుంది.

## గన్నవరంలో వ్యాధి నిర్మూరక కిట్స్ తయారీ కేంద్రం

111-

*8997-శ్రీ కె.వి. నర్సిరెడ్డి:- ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, గన్నవరంలో వ్యాధి నిర్మూరక కిట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు మెస్సర్స్ "ట్రాన్స్‌జన్ బయోటిక్" కంపెనీ ప్రతిపాదించిందా;

(ఆ) ఈ ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టటానికి కొందరు ఎన్.ఆర్.ఐ.లు ముందుకు వచ్చినారా;

(ఇ) అయినచో, ఆ ప్రాజెక్టు యొక్క అంచనా వ్యయమెంత?

శ్రీ కె. రోశయ్య:- (అ) లేదండీ.

(ఆ, ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:- కృష్ణాజిల్లా గన్నవరంలో వ్యాధి నిర్మూరక కిట్స్ తయారు చేయడానికి మెసర్స్ ట్రాన్స్‌జన్ బయోటిక్ కంపెనీవారికి ప్రతిపాదించారా అంటే లేదంటున్నారు. అలాంటి ప్రతిపాదన లేకున్నా, ప్రభుత్వంవారు కోస్తా ఆంధ్రలో మెరుగయిన వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఎలాంటి ఆలోచన చేస్తున్నారని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు బహుశా ట్రాన్స్‌జన్ బయోటిక్ కంపెనీవారు ఎన్‌రిచ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొల్లారం, మెదక్ జిల్లాలో యూనిట్ పెట్టి ఎలిసా బయోకెమికల్ రెజిమెంట్ అండ్ డయాగ్నస్టిక్ యూనిట్‌ను ప్రారంభించారు. మనకున్న సమాచారం ఏమిటంటే, కోస్తాతీరంలోని గన్నవరంలో అలాంటి యూనిట్ పెట్టి దానికి ఆలోచిస్తున్నారా అనే మాట చెప్పారు. వారు కానీ, మరెవర్నైనా గానీ, ముందుకు వస్తే ప్రభుత్వం కూడా ముందుకు వస్తుంది.

## సింగరేణి కాలరీస్ కంపెనీ ఎం.డి.చే అవకతవకలు

112-

*7620-శ్రీ కె. మోహనరావు, శ్రీమతి వి. అరుణ, సర్వశ్రీ టి. సీతారాం, కె. అప్పల నాయుడు, టి. అప్పల సూర్యనారాయణ:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింగరేణికాలరీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ 1989-91 కాలంలో తన విధి నిర్వహణలో చాలా అక్రమాలు చేసినట్లుగా కమగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు మేనేజింగ్ డైరెక్టర్‌పై నేరవిచారణ ప్రారంభించమని ఎ.సి.బి.ని లో లోకాయుక్త ఆదేశించిన విషయం వాస్తవమేనా; అయినచో, దానిపై తీసుకున్న చర్యఏమి;

(ఇ) ఆ మేనేజింగ్ డైరెక్టర్ గుంటూరులో రెండు సినిమా హాళ్లను నిర్మించిన విషయం వాస్తవమేనా;

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కె. రోశయ్య):- (అ,ఆ,ఇ) లేదండీ.

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం):- అధ్యక్షా, 3 ప్రశ్నలకు కూడా మంత్రిగారు లేదండీ, లేదండీ లేదండీ అనే సమాధానం చెప్పారు. ఈ అధికారి పైన లోకాయుక్త ఫైండింగ్స్ పాస్ చేస్తే, బోగస్‌లో అవకతవకల విషయంలో బాధ్యత వహించినట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందా? దాని మీద ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అవకతవకలు వాటికి సంబంధించినవి కాదు గానీ, 1989 లో క్లర్క్స్ గ్రేడ్ II ఉద్యోగాలు ఉంటే ఆ 439 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ సందర్భంలో లోకాయుక్తకు వెళ్లారు. లోకాయుక్త యాంటి కరప్షన్ బ్యూరో వారిని విచారణ చేయమని ఆదేశిస్తూ, మేనేజింగ్ డైరెక్టరుకు ఇందులో ఏ విధమయిన సంబంధం లేదని, ఇందులో పని చేసే ఉద్యోగులు టి.వి.ఎస్. ప్రసాద్, డెప్యూటీ చీఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీర్, మహమ్మద్ ఖలీముల్లా, సిస్టమ్స్ ఎనలిస్టు, టి.వి. ప్రకాశ్, ప్రోగ్రామర్ వీరి ముగ్గురి మీద అభియోగం రావడం, విచారణ చేయడం, వీరి ముగ్గురి పైన చర్య తీసుకోవడం జరిగింది. డిపార్ట్‌మెంట్‌వారి ఎంక్వయిరీలో రాజన్‌బాబు అనే ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ మీద చర్య తీసుకొన్నారు. ఇవన్నీ డిఫరెంట్ స్టేజెస్‌లో వున్నాయి. 435 పోస్టులు నోటిఫై చేశారు. 398 మంది క్యాండిడేట్లను సెలక్ట్‌చేసుకొని అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. మిగిలిన పోస్టులు ఎస్.సి., ఎస్.టి. క్యాండిడేట్లకు సంబంధించినందువలన, వారు ప్రకటించినప్పుడు లభ్యం కానందువలన వాటిని ఫిలప్ చేయవలసి ఉంది.

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- ఇక జీరో అవర్ తీసుకుంటాము. 12 గంటల వరకూ వెళ్లకుండా ఒక పద్ధతిలో మీరంతా కోపరేట్ చేస్తానంటేనే ఇస్తాను.

శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- సార్, నిన్ననే రాజ్యసభలో కేంద్ర నీటివనరుల శాఖమంత్రి శ్రీ తుంగన్ సమాధానం చెబుతూ, నీటి పథకాలకు తీవ్రమయిన జాప్యం జరగడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరే కారణమని క్లియర్‌గా చెప్పారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో పెండింగ్ ప్రాజెక్టులు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ సరైన సమాచారం ఇవ్వడంలేదు కాబట్టి క్లియర్ చేయలేకపోతున్నాము. ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వాన్ని అడుగుతూనే వున్నాము. సరైన సమాచారం పంపించడంలేదని, తీవ్రమయిన

జాప్యం జరుగుతోందని క్లియర్‌గా చెప్పారు. అందులో బూరాలకు టెక్నికల్ శాంక్షన్, ఫైనాన్స్ శాంక్షన్ వచ్చింది ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు. ఫారెస్టు, రిహాబిలిటేషన్ క్లియరెన్స్ రాలేదు. వంశధారకు సాంకేతికపరమయిన క్లియరెన్స్ వచ్చింది. ఫారెస్టు క్లియరెన్స్ గానీ, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడా వచ్చింది. ఒరిస్సా రాష్ట్రంలో దీని వలన ముంపుకు గురవుతున్న 120 ఎకరాలకు క్లియరెన్స్ ఒరిస్సా గవర్నమెంట్ నుండి పొందాలి. బిజూ పట్నాయక్ హైదరాబాదు వచ్చినప్పుడు ప్రెస్‌మీట్ పెట్టి ఇక్కడనుండి ఏ ముఖ్యమంత్రి రావడంలేదు, మేము ఇవ్వడానికి రెడీగా వున్నాము అని ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారికి స్వయంగా చెప్పాము. మీరు వచ్చినాసరే, లేక మనుష్యులను పిలిచినా సరే చర్చించి ఎగ్రిమెంట్ చేసుకొందామని ఆయన చెప్పడం జరిగింది. ఆ క్లియరెన్స్ లేదు. ఏలేరు పథకం, విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్ కోసం వాటర్‌సప్లయి పథకం ప్రారంభం అయింది. నీరు పోతుంది. ఫారెస్టు క్లియరెన్స్ లేదు. తెలుగుగంగకు దాదాపు 650 కోట్లు ఖర్చుపెట్టాము. ఇప్పటికి వాటర్ సప్లయి క్లియరెన్స్ లేదు. ఫారెస్టు క్లియరెన్స్ వచ్చింది గానీ ఫైనాన్స్ క్లియరెన్స్ లేదు. పులిచింతల ప్రాజెక్టుకు జూలై నెలలో కేంద్రానికి పంపితే అది సరిగాలేదని క్లారిఫికేషన్ అడిగాము అన్నారు. క్లారిఫికేషన్ ఇవ్వలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవదశకు రూ. 1334 కోట్లకు డిసెంబరు 93లో పంపారు, దానికి క్లారిఫికేషన్ అడిగారు. కెసి కెనాల్ మోడరన్నైజేషన్‌కు 14 నెలలుగా సి.డబ్ల్యు.సి. వారు నిర్దేశించిన విధంగా పంపలేదు. ఈ విధంగా ఇవి పెండింగ్ పెట్టి, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులయినటువంటి పెరమల వాగు, పెద్దేరు, పాలెంవాగు నాటికి కూడా ఫారెస్టు క్లియరెన్స్ ఇవ్వాలి. గాలేరు నగరి 1990లో క్లియరెన్స్‌కు పంపారు. అది 93లో రిటరన్ అయింది, తిరిగి రివైజ్ చేసి పంపమని. క్షుణ్ణంగా పరిశీలించి పంపాము అన్నారు. హంద్రీ-నీవా క్లియరెన్స్ కోసం పంపారు. ఎస్.ఎల్.బి.సి. పథకం కోసం దాదాపు 55 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. దానికోసం ఈ రోజు క్లియరెన్సు తెచ్చుకోలేకపోతున్నాము. హైదరాబాదు డ్రింకింగ్ వాటర్ విషయం. హైదరాబాదులో డ్రింకింగ్ వాటర్‌కు చాలా కష్టంగా ఉంది. అటువంటి హైదరాబాదులో డ్రింకింగ్ వాటర్‌కు కూడా ఒక సరియైన పథకాన్ని పంపించి, కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందలేకపోతున్నాము. అలాగే, వెలుగొండ ప్రాజెక్టు ఒకటి. పోలవరం ప్రాజెక్టుకు 1980లో అంజయ్యగారు పోలవరం ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేశారు. ముఖ్యమంత్రిగారు పోలవరం ప్రాజెక్టు సాధిస్తామని అంటున్నారు. కాని పోలవరం ప్రాజెక్టు గురించి అతీ, గతీ లేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి మీకు అందరికి తెలుసు. ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు జాయింట్ ఆఫీసర్స్ బోర్డు వేయాలి. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల వారితో ఈ బోర్డు వేయాలి. అది ఇంతవరకూ ఏర్పాటు కాలేదు. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కూడా కంప్లీట్ కాలేదు. నిన్న రోశయ్యగారు సమాధానం చెబుతూ, ముఖ్యమంత్రిగారు ఇప్పటికి 65 సార్లు ఢిల్లీ వెళ్లారు. వెళ్లినపుడల్లా వినతి పత్రాలు ఇస్తారు, అందుకు రు. 10 లక్షలు ఖర్చు అయింది, ఆయన సెక్యూరిటీకి, దానికి, రు. 30 లక్షలు ఖర్చు అయింది, అన్నారు. స్పెషల్ కమీషనర్ ఒకరిని ఈ పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్సు కోసం పెట్టారు. ఢిల్లీలో ఆంధ్రభవన్‌లో ఒక డిపార్టుమెంటు పెట్టారు. కాని ఒక్క క్లియరెన్సు కూడా తెచ్చుకోకపోవడం దురదృష్టకరం. మరొక మంత్రి, మరొకరూ చెప్పింది కాదు, ఇది కాంగ్రెసు

మంత్రిగారే చెప్పారు. సరియైన సమాచారం పంపలేదు కాబట్టి నేను క్లియరెన్సు ఇవ్వలేక పోతున్నానని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 65 పర్యాయాలు ఢిల్లీ వెళ్లారు, ఒక్క క్లియరెన్సు కూడా తెచ్చుకోలేకపోయారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన మంత్రి .....

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌ను సక్రమంగా వాడుకోవాలి. ఎటువంటి ప్రొవోకేషన్సు లేకుండా.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- రాష్ట్ర ప్రభుత్వ జాప్యం వల్ల సరియైన సమాచారం పంపకపోవడంవల్ల మేము క్లియర్ చేయలేకపోతున్నామని కేంద్ర ప్రభుత్వ మంత్రి, పార్లమెంటులో చాలా స్పష్టంగా చెప్పారు. ఇది చాలా ముఖ్యమైనది, పార్ల మెంటులో మంత్రి సమాధానంగా చెప్పినటువంటిది. ఇది వేలాది ఎకరాలకు, లక్షలాది ఎకరాలకు నీటిపారుదలకు సంబంధించిన పథకాలు, హైదరాబాదు డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన పథకాల గురించి రాష్ట్ర ప్రభుత్వం కాని, ముఖ్యమంత్రికాని, ప్రధాన మంత్రికాని, ఏమీ చర్యలు తీసుకోకపోతే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. జీరో అవర్‌లో ఒకసారి చెబితే కూర్చోవాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- ఇది చాలా పెద్ద విషయం, దానికి సమాధానం చెప్పమనండి. పార్లమెంటులో మనలను గురించి ఒక మంత్రి ఈ విధంగా చెప్పిన తరువాత, అది రికార్డులలోకి పోయిన తరువాత, ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. మన మంత్రిగారు నిన్న ప్రాజెక్ట్సువైజ్ చెప్పారు, రాయలసీమ, వాటి గురించి చెప్పారు. It is answered in Parliament. This is most important. What this Government is doing? What the Chief Minister is doing?

మిస్టర్ స్పీకర్:- వారు నోట్ చేసుకుంటారో, లేక చెబుతారో, ముందు మీరు కూర్చుంటే కదా?

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు):- అధ్యక్షా, ముద్దు కృష్ణమనాయుడుగారు ఒక మాజీ మంత్రి. ఒక మాజీ మంత్రి అయి ఉండి, సభా కార్య క్రమాలు తెలిసి వుండి, జీరో అవర్‌లో ఒక శతకం చదివాడు. ఇరిగేషన్ డిమాండ్లలో వచ్చే సబ్జెక్ట్సులు అన్నీ చదివేసి, ఈ ఒక్క నిముషంలోనే సమాధానం అడిగాడు.

మిస్టర్ స్పీకర్:- మీరు నోట్ చేసుకోండి. ఇంత పెద్దగా అవసరం లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా ఒక మాజీ మంత్రి అయి ఉండి సమాధానం ఎలా చెప్పమంటారు? జీరో అవర్‌లో మంత్రి సమాధానం చెప్పనక్కర లేదు.

మిస్టర్ స్పీకర్:- (శ్రీ ముద్దు కృష్ణమనాయుడు వైపు చూస్తూ) నేను అందుకే ఇవ్వను. జీరో అవర్‌లో, మీరు ఒప్పుకున్నారు మెన్షన్ చేస్తామని. ఇదేమి మెన్షన్? ముందు జీరో అవర్‌ను కానివ్వండి. . . .

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జీరో అవర్ గురించి పదే పదే అక్కడ రెయిజ్ చేయడం, నేను జవాబు చెప్పడం. ఏదైనా ఒక స్పెసిఫిక్ ఇస్యూ మెన్షన్ చేసే అవకాశం ఉంది. మరొక రూపంలో రెయిజ్ చేయడానికి అవకాశం లేని పరిస్థితి ఉంది. అంతే కాని, అనేకమైన ప్రాజెక్టుల గురించి వారు చెప్పి, మీరు నోట్ చేసుకోమని అనడం కాని, మేము నోట్ చేసుకోవడం కాని, యాక్షన్ తీసుకోవడం కాని సాధ్యం కాదు. మీరు ఒక స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ మెన్షన్ చేయండి. అది అత్యవసరమైన విషయం అయి ఉండి, మరొక రూపంలో రెయిజ్ చేయడానికి వీలు లేకపోతే ఫరవాలేదు. అంతేకాని, నంబరాఫ్ ఇస్యూస్ పార్లమెంట్ లోనో లేక బయట చర్చకు వస్తేనో అన్నీ రెయిజ్ చేస్తే, ఇక్కడ సమాధానం చెప్పడం కష్టం.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- ఒక్క నిముషం. రోశయ్యగారు చెప్పిన దానికి. . . .

మిస్టర్ స్పీకర్:- అది ఉండదు జీరో అవర్‌లో. ఇది జీరో అవర్ అని అప్పుడే చెప్పాను. మీరు నేర్చుకోండి. మీరు మాజీ మంత్రులు, తెలిసున్న వారు. మీరు చట్టాన్ని అతిక్రమిస్తే మందికేమి చెబుతాం మనం?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా, . . .

మిస్టర్ స్పీకర్:- పేపర్ వార్తలు జీరో అవర్‌లో ప్రస్తావించకండి. కూర్చోండి. మీకు మైకు రాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పార్లమెంటులో, రాజ్య సభలో మీ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మేము చెబుతాము. మీరు స్టేట్‌మెంట్ ఇవ్వండి. మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఒక అంశాన్ని పదే పదే ప్రస్తావించడానికి మైకు ఎలా ఇస్తారు? మీరు నేర్చుకుని రండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పార్లమెంటులో కేంద్రమంత్రిగారు ఇచ్చిన రిప్లై చెబుతాము. గవర్నమెంటు క్లారిఫికేషను ఇవ్వవచ్చు కదా?

(శ్రీ టి. జనార్ధన్ లేచి మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్:— మీకు తెలవదు, ఆయనకూ తెలవదు అంటే ఎట్లా? మీరిద్దరూ మాజీ మంత్రులు. మీరు కూర్చుంటే నేను చెబుతాను. నేను ఒక్క మాట చెబుతాను మీరు కూర్చోండి. మీకు జీరో అవర్ తెలిస్తే కూర్చోండి. మీకు బేసిక్ సిద్ధాంతాలు తెలిస్తే కూర్చోండి. జనార్ధన్, నీకు జీరో అవరూ తెలియదు, క్వశ్చన్ అవరూ తెలియదు. ఆయన లెజిస్లేటివ్ మంత్రి, మీరు మాజీ మంత్రి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:— అధ్యక్షా, ఇందాక ప్రభాకరరావుగారు 'మాజీ మంత్రి అయి ఉండి' అని అన్నారు, దానికి జవాబు చెప్పాలి కదా సభకు. మాజీ మంత్రిని కాబట్టి పార్లమెంటులో మీ ప్రభుత్వం చెప్పినదానికి నేను చెప్పాల్సి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:— ఇది జీరో అవర్, కూర్చోండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— ఇది చాలా తీవ్రమైన విషయం. రాష్ట్రంలో రెండు నెలలు పారే కుంటలు, ఒక నెల పారే చిన్న చిన్న కుంటలు, మూడు నెలలు నీరు ఇచ్చే చెరువుల పైన ప్రాజెక్టులపై విధించే ఎస్సెస్‌మెంట్ పన్ను విధిస్తున్నారు. ఆరు సంవత్సరాలకు ఒకేసారి ఈ పన్నును వసూలు చేస్తున్నారు. పన్నును చెల్లించమని నోటీసులు ఇస్తున్నారు, జప్తులు చేస్తున్నారు. రైతులు అందరూ ఆంధ్రప్రాంతంలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ కూడా చాలా బాధపడుతున్నారు. ఈ విషయం మీద ముఖ్యమంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు, స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. చిన్న చిన్న కుంటలకు, చిన్న చిన్న చెరువులకు ప్రాజెక్టుల క్రింద విధించెడి పన్నులు వసూలు చేయడానికి వీలు లేదని, గెజెట్‌లో ప్రకటించిన తరువాత వసూలు చేస్తామని ప్రకటించారు. కాని ఆ విధంగా కాక, బలవంతంగా వసూలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా వారి ఆదేశాలను కూడా ధిక్కరించి రెవిన్యూ అధికారులు వసూలు చేస్తున్నారు. రోశయ్యగారిని దయచేసి వినమని కోరుతున్నాను. రైతులకు నోటీసులు ఇచ్చినవి మీకు పంపిస్తున్నాను. నాగులపల్లి గ్రామంలో చిన్న కుంటలు మీద, ఒక నెల రోజులు కూడా పారని కుంటల మీద ప్రాజెక్టుల క్రింద వేసే పన్ను విధించి, ఆరు సంవత్సరాలకు ఒకేసారి వసూలు చేస్తున్నారు. సి.ఎం.గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఆ విధంగా వసూలు చేస్తున్నారు. కాబట్టి అటువంటి వనరులపైన పన్ను వేయకుండా, 6 సంవత్సరాలు వసూలు చేయకుండా మీరు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని మీ ద్వారా నేను కోరుతూ, ఈ నోటీసులు పంపిస్తున్నాను. వారు స్పందించి, స్పష్టమైన స్టేట్‌మెంటు ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను. తగు యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఇది లేబర్ మంత్రిగారికి సంబంధించిన సమస్య. ప్రధానంగా వారు లేరు. ఎవరైనా నోట్ చేసుకుని ఇవ్వండి. నెల్లిమర్ల జూట్ మిల్ విషయంలో మొన్న శాసనసభలో చర్చకు వచ్చిన రోజు ప్రభుత్వం క్యాటగిరికల్‌గా ఒక వాగ్దానం చేసింది. సంప్రదింపులు చేసి, దానిని పరిష్కరించి, మిల్లు తెరిపిస్తామని.

ఇప్పటికే పది రోజులు గడుస్తోంది. వారు రోజూ ఇక్కడ తిరుగుతున్నారు కాని ప్రభుత్వం మీటింగ్‌కు పిలవడంలేదు. అంటే దీని ఉద్దేశం అసలు ప్రభుత్వం మిల్లును తెరిపించవద్దని అనుకోంటోందా? మీరు సమావేశం ఏర్పాటుచేస్తామని చెప్పారు, అక్కడి కార్మిక నాయకులు ఇక్కడ తిరుగుతున్నా సమావేశం ఏర్పాటుచేయకుండా ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోంది. ఇది ఆరు వేల మంది కార్మికులకు సంబంధించిన సమస్య, ఇప్పటికే ఐదుగురు చనిపోయారు. అసలే బాధతో ఉన్న కార్మికులను మరింత వేధించడం ప్రభుత్వానికి ఏ రకంగానూ తగదు. ఇప్పటికైనా వెంటనే సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా జాప్యం చేయడం ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జగన్మోహన్‌రావు:– నేను నోట్ చేసుకొన్నాను, కన్‌సర్న్‌డ్ మినిష్టరుగారికి కన్వేచేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన నాయీ బ్రాహ్మలుగాని, ఇతర కులాలవారినిగాని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కార్పొరేషన్స్‌ను ఏర్పాటుచేయడం, ఛైర్మన్లను నియమించడం ఇవన్నీ జరిగాయి. అయితే ఈ కార్పొరేషన్ల ద్వారా బలహీనవర్గాలవారికి ప్రభుత్వం సహాయం చేస్తుందనుకొంటే మరొవైపు బడుగు వర్గాలకు చెందిన కులవృత్తుల వారిని ఏ రకంగా కించపరుస్తోందో ఒక ఉదాహరణ చెపుతాను. ఇది ముఖ్యంగా రోశయ్యగారు వినాలి. రాష్ట్రంలో నాయీబ్రాహ్మన్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ఉంది. రాష్ట్రంలోని 43 లక్షల మంది నాయీ బ్రాహ్మల అభివృద్ధి కొరకు ఈ సంస్థను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను కూడా నియమించారు ... అధ్యక్షా, మీరు టెన్షన్‌లో ఉన్నట్లు ఉన్నారు ...

మిస్టర స్పీకర్:– నో టెన్షన్ ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మిమ్ముల్ని చూస్తూ మేము ప్రశ్నలు అడగాలి, మీరు టెన్షన్‌లో వుంటే ప్రభుత్వం ఆన్సర్ ఇవ్వలేదు ...

మిస్టర్ స్పీకర్:– నేను వందసార్లు చెప్పివుండవచ్చు, నేను అష్టావధానం, శతావధానం, సహస్రావధానం కూడా చేయవలసివస్తోందని ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మన్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు ఒక ఛైర్మన్‌ను వేశారు. తెలుగుదేశం గవర్నమెంట్ వున్నప్పుడు. రాష్ట్రంలో 43 లక్షల మంది నాయీబ్రాహ్మలు ఉన్నారు, వారు అందరికీ క్షురకర్మలు చేస్తున్నారు, అయితే రోశయ్యగారికి అవసరంలేదనుకోండి, అది వేరే విషయం. ఈ ఫెడరేషన్‌కు ఒక ఛైర్మన్‌ను వేస్తే ఆయనకు కారు ఉండదు, ఫోన్ ఉండదు, ఫ్యాన్ ఉండదు, ఫెడరేషన్‌కు ఫండ్స్ లేవు. మంగలి వృత్తి చేసుకొనే అతన్ని మీరు ఛైర్మన్‌గా వేసి ఈ మంగలివాడికి కారు ఎందుకు, ఫోను ఎందుకు, ఫ్యాన్ ఎందుకు,

నిధులు ఎందుకు అన్న పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. 1993–94 సంవత్సరానికి నిధులు కేటాయించలేదు. జి.ఓ.లు మాత్రం ఇస్యూ చేస్తున్నారు. కాని ఫండ్స్ మాత్రం కేటాయించడం లేదు. కేంద్రప్రభుత్వం జాతీయ బి.సి. కార్పొరేషన్‌నుంచి వారికి లోన్స్ ఇవ్వడానికి 70 శాతం నిధులు, సుమారు కోటి రూపాయలు మంజూరుచేస్తే సబ్సిడీ క్రింద ఇవ్వడానికి మీరు 44 లక్షల రూపాయలు డిపాజిట్ చేయకపోవడం వల్ల కోటి రూపాయలు వృధాగా సంవత్సరం పాటు మన దగ్గరే ఉండి తిరిగి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించవలసిన దుస్థితి ఉంది. ఎన్ని జి.ఓ.లు జారీ చేస్తున్నా ఇలా చేయడం వల్ల రాష్ట్రంలోని బలహీనవర్గాలవారి సమస్యలు అట్లాగే ఉంటున్నాయి. అంతేకాకుండా నాయీ బ్రాహ్మలు తిరుపతి, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలలో పెద్ద సంఖ్యలో ఉంటున్నా వారికి సెక్యూరిటీ అనేది లేదు, వారికి బంకర్స్ ఏర్పాటు చేయలేదు. వారికి రక్షణ కల్పించి, బంకర్స్ ఏర్పాటు చేసి వారు తమ కులవృత్తిని కొనసాగించడానికి ప్రయత్నం చేయడం లేదు, పోలీసులు వారిని వేధిస్తున్నారు. నాయీబ్రాహ్మల చేతిలో మన జుట్టు ఉన్నంత వరకే మనం వారి కంట్రోలులో ఉంటున్నాం తప్ప తరువాత ఎదురుతిరుగుతున్నాం. ఇలాంటి పరిస్థితి మంచిది కాదు. ఈ ఫెడరేషన్‌కు డబ్బు ఇవ్వక నాయీబ్రాహ్మలకు కావలసిన అవసరాలనే కత్తిరించివేస్తున్నారు రోశయ్యగారు. వారి సర్వీసెస్ వీరికి అవసరం లేక పోవచ్చు కాని వీరు మాత్రం వారికి సర్వీస్ చేస్తున్నారు, క్షురకర్మ చేసి వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, రోశయ్యగారు స్పందించి ఈ విధంగా కులవృత్తులు వారిని కించపరచకుండా, నిర్వీర్యం చేయకుండా ఈ ఫెడరేషన్‌కు కావలసిన నిధులు కేటాయించడంతోపాటు, వారికి కావలసిన కారు, ఫోను, ఫ్యాన్‌ను ఇవ్వండి, లేకపోతే అసలు ఫెడరేషన్‌నే రద్దు చేయండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– రోశయ్యగారికి నాయీ బ్రాహ్మల సర్వీసెస్ అక్కరలేదని విద్యాసాగర్‌రావుగారు అంటున్నారు, మనకంటే ఎక్కువగా రోశయ్యగారే వారి సర్వీసెస్‌ను ఉపయోగించుకొంటున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వారికి కావలసిన నిధులను కోసివేస్తున్నారు....

శ్రీ కె. రోశయ్య:– వారిని కించపరచే ఉద్దేశంకాని, కించపరిచే అవకాశంగాని లేదు. వారి సమస్యల గురించి నోట్ చేసుకొన్నాను, తగిన చర్య తీసుకొంటాను. నాకు పని చేయవలసిన వారు, ఆయనకు పని చేయవలసిన వారు ఇద్దరూ కలిసి ఆయనను సరి చేయడానికి కావాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉండవలసింది, రోశయ్యగారు ఉన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు సరిహద్దు జిల్లాలు. ఆ జిల్లాలలో స్వాతంత్ర్యం వచ్చాక కొన్ని ప్రాజెక్టులను సాంక్షన్‌చేశారు, అయితే ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్స్ వల్ల ఆ ప్రాజెక్టులపై మనం కొన్ని వందలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా నిరుపయోగంగానే ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రంతో కొన్ని సమస్యలు ఉండడం వల్ల ఆ ప్రాజెక్టుల పనులు సగం పూర్తి చేసినా మిగతా పని

చేయలేని పరిస్థితి ఉంది. ఈ శాసనసభలో అనేక పర్యాయాలు చర్చించాం. ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయండి. ఇద్దరు ముఖ్యమంత్రులు సమావేశమై సమస్యను పరిష్కరించి సకాలంలో ఆ ప్రాజెక్టుల్ని పూర్తిచేయండి అంటే కేవలం లెటర్స్ ద్వారానే జరుగుతోంది తప్ప ఇంతవరకూ ఉన్నత స్థాయి సమావేశం జరగలేదు. వెంగళ్రాయసాగర్, జంఝావతి, మద్దివలస, వంశధార ఈ ప్రాజెక్టులన్నీ పెండింగులో ఉన్నాయి. అందువల్ల ఒరిస్సా ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాసి, ఈ శాసనసభా సమావేశాలు ముగిసేలోగా ఉన్నత స్థాయి సమావేశం జరిపి, దాని తాలూకు రిజల్ట్సు శాసనసభలో తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మనం కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టినా ఆ ప్రాజెక్టులు ఇంకా నిరుపయోగంగానే ఉన్నాయని రోశయ్యగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. జగన్మోహన్‌రావు:- వెంగళ్రాయసాగర్ విషయంతో ఒరిస్సాతో సంబంధం లేదు. ఇక ఝంఝావతి విజయనగరం జిల్లాలో ఉంది. ఇది వారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఇప్పుడు వారు చెప్పింది నోట్ చేసుకోవడమే కాదు, యాక్టు చేస్తున్నాము కూడా. మొన్ననే ఒరిస్సా గవర్నరుగారు వచ్చే వారితో ప్రత్యేకంగా మాట్లాడాను. వారు ఈ ఇస్యూస్ మీద ఒక నోట్ పంపమన్నారు. ఆ నోట్ కూడా ప్రిపేర్ అయి వుంది, త్వరలో పంపిస్తాం.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ విధంగా రోశయ్యగారు పాజిటివ్‌గా సమాధానం చెపితే మేము ఎంతో సంతోషిస్తాం. వారిని అభినందిస్తున్నాం కూడా.

శ్రీ కె. రోశయ్య:- సమాధానం చెప్పే రీతిలో మా ప్రస్తావన ఉంటే తప్పకుండా సమాధానం చెపుతాను కాని మీ ప్రస్తావన ఇక్కడ కాకుండా ఎక్కడికో పోతే చెప్పలేను...

శ్రీ కె. విద్యాధరరావు:- ఇదే వీరితో వచ్చిన ఇబ్బంది, అభినందిస్తే కూడా వక్రంగా సమాధానం చెపుతారు.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికిందరాబాద్):- అధ్యక్షా, ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ గురించి మనం ఎన్ని చర్యలు తీసుకొన్నా మనం రోడ్డు మీద తిరిగేటప్పుడు చూస్తున్నాం, బస్సులోనుంచి పొగ విపరీతంగా వస్తోంది, ఆ పొగ మొహాన కొట్టుకొంటోంది, ఆ పొగ లోపలికి పోతే లంగ్స్ పూర్తిగా చెడిపోయే పరిస్థితి ....

మిస్టర్ స్పీకర్:- ఏం చెడిపోయింది? ...

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- నేను జోక్ చేయడం లేదు. మీరు వినాలి అధ్యక్షా. ఆర్.టి.ఎ. వారు వాళ్ళ వాహనాలకు సర్టిఫికెట్స్ ఇచ్చారు, అవి ఇచ్చిన తరువాత 10.00 వెహికిల్స్ రోడ్ల పైకి వస్తాయి. అలాగే బస్ నుంచి పొగ ఎక్కువగా వస్తోంది. మనం ఉ. స్కూటర్‌పైన వెళుతూ ఉంటే అది మన ముఖంపైకి కొడుతోంది, ట్రాన్స్‌పోర్టు మినిష్టర్‌గారు

'ఇక్కడే ఉన్నారు. ఈ బస్ నుంచి వచ్చే పొగ రాకుండా చెక్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మీకు ఈనాడు ఈ ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉండాలని కోరుతున్నాను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- తప్పకుండా చర్యలు తీసుకొంటాము సార్.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, పొల్యూషన్‌కి సంబంధించి ఒక ప్రశ్న జీరో అవర్‌లో రాబోతోంది అప్పుడు వివరాలు అన్ని చెపుతాను.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:- థాంక్యూ, సర్.

شری ابراہیم بن عبداللہ مسقطی:- جناب اسپیکر صاحب نظام کے زمانے کی جو جائیدادیں تھیں اسکو خود ان کے افراد خاندان والے ختم کرلیئے ہیں۔ حیدرآباد ھاؤز ایک شاندار عمارت دھلی میں ہے آج ویسی بلڈنگ کوئی بھی نہیں بنا سکتا کیونکہ حیدرآباد ھاؤز نظام کے زمانے کی بنائی ہوئی عمارت ہے۔ اخبارات میں آرہا ہے کہ حکومت آندھرا پردیش سے سنٹرل گورنمنٹ پٹیالہ ھاؤز کے معاوضہ میں حیدرآباد ھاؤز کو بیچ رہی ہے۔ یہ ہماری سمجھ کے باہر ہے۔ نظام کی بلڈنگ اتنی شاندار ہے جس میں کئی شاندار فرنیچرس اور کئی چیزیں ہیں۔ اسکو فروخت کر کے کچرہ بلڈنگ لینے کی وجہ کیا ہے۔ نظام کی چیزوں سے حکومت اتنی نفرت کر رہی ہے۔ سابقہ دور کی عمارت کو آپ ختم کرنا چاہتے ہیں۔ میں وزیر فینانس سے پوچھنا چاہتا ہوں حیدرآباد ھاؤز کو بیچنے کی کیا ضرورت پڑی تھی۔ گورنمنٹ کتنے کروڑ روپئے حاصل کر رہی ہے۔ پٹیالہ ھاؤز کی قیمت کیا ہے۔ حیدرآباد ھاؤز کے اندر جو عجائبات ہیں یہ دنیا کے اندر کہیں بھی نہیں مل سکتے۔ حیدرآباد ھاؤز کو فروخت کرنے کی حکومت کو کیا ضرورت پڑگئی تھی۔

مسٹر اسپیکر:- اگر آپ کو تین زبانیں آتی ہیں تو کیا آپ تین زبانوں میں کہیں گے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:- حیدرآباد ھاؤز سے حکومت کو کیا اتنی دشمنی تھی۔ کیا حکومت کا دیوالیہ نکل گیا تھا۔ کم کا پیسہ حاصل کرنیکے لئے۔

శ్రీ కె. రోశయ్య:- నేను నోట్ చేసుకున్నాను. వి విల్ టేక్ యాక్షన్.

شری ابراہیم بن عبداللہ مسقطی:- اسکے تعلق سے منسٹر صاحب کو چاہیئے کہ کوئی اپنا بیان دیں۔

شری ڈی. کے. سمرسمہا ریڈی:- آپ نے جو الفاظ استعمال کئے ہیں بیچ کر کھا گئے ہیں۔ وہ ٹھیک نہیں ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی:- بیچے تو ہیں آپ۔ بیچنے کے الفاظ کیا غلط ہیں۔

مسٹر اسپیکر:- مجھے بھی بات کرنا پڑتا ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:- میری گذارش ہے منسٹر صاحب کہ حیدرآباد ھاؤز کے معاوضہ میں پٹیالہ ھاؤز جو لیئے

میں اس سے حکومت کو کتنے کروڑ روپیہ ملا۔
مسٹر اسپیکر ۔ سورج کو بھی کوئی نئی بحث کا دروازہ کرنا چاہیئے میں بھی آپ کی تائید کرتا ہوں۔

## రూలు–304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం
## హనుమాన్ జంక్షన్, బావులపాడు మార్కెటు యార్డులలో వర్తకుల దోపిడీని గూర్చి

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):– అధ్యక్షా, చాలా ప్రయత్నాలు చేసిన దరిమల నూజివీడు మార్కెట్ కమిటీ బావులపాడు యార్డ్‌లో చాలా ఆదాయం ప్రభుత్వానికి రాకుండ పోతున్నందువల్ల ఈ మధ్య దళారీలు రైతులను, ప్రభుత్వాన్ని మోసము చేస్తున్నందు వల్ల రెండు, మూడు సంవత్సరాలు అది ఆపడానికి ప్రయత్నం చేసి డిపార్ట్‌మెంటు ద్వారా ప్రయత్నం చేసి, కలెక్టర్‌గారిని ఇన్‌వాల్వ్ చేసినా కూడా రిజల్ట్స్ రానందువల్ల నేను ఈ రకముగా మీ దృష్టికి తెస్తున్నాను.

బావులపాడుకి చుట్టు ప్రక్కల 20 గ్రామాలలో కూరగాయలు పండి కొన్ని లక్షల రూపాయల కూరగాయలు మూడు, నాలుగు రాష్ట్రాలకు అక్కడ నుండి వెళతాయి. అటు ప్రక్కనే ఒక అతను ప్రత్యేకమైనా స్థానాన్ని పెట్టుకొని ఆ వచ్చే లాభాలను తానే గడింపు కొంటూ రైతులను దోచుకొంటున్న సందర్భంలో మార్కెట్ యార్డ్‌లోకి తీసుకువచ్చి అమ్ముకొంటుంటే ఒక సంవత్సరం పాటు డిపార్ట్‌మెంటు వారు దానిని డిటెక్ట్ చేయడం జరిగింది. నేను మంత్రిగా ఉన్నప్పుడు కలెక్టర్‌తో చెప్పి డిపార్ట్‌మెంటు వినకపోయినా సరే చివరకు కలెక్టర్ వారి ద్వారా వారిని ఒప్పించి దానిని యార్డ్‌లోకి తీసుకువచ్చాను. దరిమల మళ్ళీ ప్రయివేటు ట్రేడర్స్ ఎవరైతే ఉన్నారో తమకు రావలసిన కమీషన్ రైతుల దగ్గర నుంచి రొడ్ మామూలుగా నిల్చుని మూటకు రెండు రూపాయల చొప్పున తను సొంతగా వసూలు చేసుకొంటుంటే ప్రభుత్వానికి రెండు వేల రూపాయలు వస్తే తనకు దాదాపు రెండు, మూడు వేల రూపాయలు రోజుకి సంపాదించుకొంటూ యార్డ్‌లో రైతులకు గౌరవం లేకుండా ఒక సక్రమమైన పద్ధతి లేకుండా చేస్తున్నారు. తగాదాలు లేకుండా పరిష్కారం చేయాలని గత రెండు సంవత్సరాలుగా నేను ప్రయత్నం చేశాను. ఇందులో డిపార్ట్‌మెంటు వారు కావాలని చేసినటువంటి ప్రవర్తన వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. సుమారు నాలుగు అయిదు సంవత్సరాల పైన ఆ యార్డులో ప్రభుత్వానికి నష్టము వస్తోంది. దీనిని అరికట్టడానికి సహకరించడం లేదు ఆ డిపార్ట్‌మెంటు వారు, విజయవాడ జాయింట్ డైరెక్టర్, దగ్గర నుంచి క్రింద సెక్రటరీ వరకు నేను అనేక సార్లు మాట్లాడినా మేము ఏమీ చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేయడం జరిగింది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ఇది కాదని చెప్పి మార్కెటు యార్డులలో నామినేషను అయిన తరువాత డైరెక్టర్స్ అక్కడ 10.10:
కూర్చుని ఆదాయం పెంచాలన్న ప్రయత్నం చేస్తే, వాళ్ళను కూడా తిరస్కరించి, ఈ

దబాయించి, సామాను ఏమైనా సరే-వారి నుండి మొత్తం డబ్బు కట్టుకుంటున్నారు. రైతులు బాధతో హైదరాబాదుకూ, నాగపూరుకూ, మద్రాసు నగరానికి మిగతా చోట్లకూ తమ వస్తువులను పంపించే పరిస్థితి ఏర్పడింది. మార్కెటు యార్డులో డైరెక్టర్స్ కూడా అక్కడ కంట్రోలు చేయలేని పరిస్థితి వచ్చింది. పోలీసు సహాయం తీసుకుని కూడా పరిస్థితులను కంట్రోలు చేయలేకపోతున్నారు. మార్కెటు యార్డులను సవ్యంగా నడుపలేని పరిస్థితి ఎందుకు అక్కడ కలుగుతోంది? నేను మార్కెటు యార్డు మంత్రిగా చేసినప్పుడు 1982లో అవసరం వచ్చినప్పుడు కమీషను ఏజెంట్లను ఏలూరులో దగ్గర వుండి అరెస్టు చేయించాను. ఇప్పుడున్న పరిస్థితి మంచిది కాదు. ఇప్పుడు మార్కెటు యార్డులలో వచ్చే ఆదాయానికన్నా రెండింతల ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశాలు మనకు వున్నాయి. రాష్ట్రంలో మార్కెటు సర్‌ప్లస్ ఏదైతే వుందో, అగ్రికల్చర్, మిగతా కమర్షియల్ క్రాప్స్ ద్వారా మార్కెటు యార్డులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుంది. అయితే ఈ ఆదాయాన్ని మొత్తం డిపార్టుమెంటు కావాలనే చంపుతున్నది. ఇది నిజం అని నేను వక్కాణించి చెప్పగలను. అయితే నాకు సహకరించే వారులేరు. పేర్లు చెప్పకూడదు కానీ దయాచారిగారు తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు. చివరకు జిల్లా కలెక్టరుగారు దీనిని సవాలుగా తీసుకుని పరిష్కారం చేశారు. మీరు ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని చంపవద్దు. ఖచ్చితంగా మీరు మార్కెటు యార్డులలో ట్రేడర్స్‌ను మీరు కూర్చోపెట్టి మీరు ఎంతైతే కమీషను తీసుకోవచ్చో అంత తీసుకుని నిక్కచ్చిగా ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండి. మీరు ఈనాడు వందలాది యార్డులను పెట్టుకుని, స్టాఫ్‌ను పెట్టుకుని రైతులకు చేసే సేవ ఏమీ కనపడడం లేదు. తూనికల విషయంలో కూడా వాళ్ల యిష్టం వచ్చినట్లు మేనేజ్ చేస్తున్నారు. మరి ఇందులో ఎవరి లోపమో తెలియడం లేదు. జాయింట్ డైరెక్టర్ మాట డిప్యూటీ డైరెక్టరు వినడం లేదా, లేక అతని మాట డైరెక్టర్స్ వినడం లేదా? మేము డిజిటల్ వేయింగ్ మిషన్స్‌ను ఏర్పాటు చేయమని చెప్పాం. అవి వేయలేదు. డిజిటల్ మిషన్స్ అయితే చదువు రాకపోయినా అంకెలనుబట్టి అయినా తెలుసుకోవచ్చు. ప్రస్తుతం కూలీలు 50 అంటే 50, 40 అంటే 40 కే.జి.లే లెక్క. దానితో రైతులు యిబ్బందుల పాలౌతున్నారు. డిపార్ట్‌మెంటుకు లక్షలాది రూపాయలు ఆదాయం నష్టం వస్తోంది. యిక్కడి, జాయింట్ డైరెక్టర్స్, డెప్యూటీ డైరెక్టర్స్‌కూ, డైరెక్టర్స్‌కూ బాధ్యత లేని పరిస్థితి మాకు కనపడుతోంది. ఒకరి మాట ఒకరు వినని పరిస్థితి వచ్చిందాని మా అనుమానం. మరి మీరు ఆదాయాన్నెలా పెంచుతారు? ప్రతి బుధవారం పశువుల సంత జరుగుతుంది. లారీలతో పశువులను హైదరాబాదు తీసుకువస్తారు. సుమారు 20, 30 లారీలు వస్తాయి. వారు మార్కెటు యార్డులకు ఒక్క రూపాయి కూడా చెల్లించరు. రెండు మూడు సంవత్సరాలుగా యిలా జరుగుతున్నది. ప్రతి వారం 20,30 వేల ఆదాయం వారు లైసెన్సు లేకుండా పొందుతున్నారు. అందులో కనీసం మీరు సరిగా వుంటే 10, 15 వేలయినా ఆదాయాన్ని రాబట్టుకోవచ్చు. మరి మీ డిపార్ట్‌మెంట్ వారేమిచేస్తున్నారు. బ్రహ్మాండంగా యార్డులంటూ 10 ఎకరాల భూమిని తీసుకున్నారు గానీ ఆదాయాన్ని మాత్రం తీసుకునే పరిస్థితిని తెచ్చారు. మరప్పుడు ఆ డిపార్ట్‌మెంట్ ఎందుకు? కోట్లాది రూపాయలను దానిపై ఎందుకు ఖర్చుపెడుతున్నట్లు? దానిపై 100 రూపాయల ఆదాయం

వుంటే 50 రూపాయల ఖర్చు చేస్తున్నారు మీరు. కనీసం ఆదాయం పెంచే పూచి మీ మీద లేదంటారా? ట్రేడర్స్‌ను కంట్రోలు చేయలేని పరిస్థితికి చేరారు మీరు. అది ప్రభుత్వం యొక్క వైఫల్యం కాదా? కలెక్టరు, యస్.పి. గారూ అక్కడ కూర్చొని యింతకన్నా ఎక్కువ వసూలు చేయడానికిగానూ మీ డిపార్ట్‌మెంట్ ఏమి చర్యలు తీసుకుంది? ఆంధ్ర రాష్ట్రంలో మీకు వచ్చే ఆదాయం యింతకన్నా రెండు రెట్లు ఎక్కువగా రాగలదని, మీకు బావులపాడును ఉదాహరణగా మీ ముందు వుంచుతున్నాను. దీనిని మీరు ఒక సవాలుగా తీసుకుని అక్కడికి వచ్చి పరిష్కరించమని జాయింట్ డైరెక్టర్‌కు చెపితే ఒక్కరోజు కూడా వారు అక్కడికి వచ్చి పరిష్కరించలేదు. మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలనీ, కలెక్టరుతో మాట్లాడి, పోలీసు ప్రొటెక్షను తీసుకుని ఆదాయాన్ని పెంచడానికి, ట్రేడర్స్ రైతుల వద్ద నుండి ఎక్కువ వసూలు చేయడానికి అసలవకాశం వుందా? అది మీరు చేయ గలరా? అక్కడ మామిడికాయలు, చిల్లీస్ మీద ఒక్కోసారి మార్కెటు యార్డులో సెస్సు కడితే, అదే లారీపై యింకోచోట మళ్ళీ రెండోసారి సెస్సు వసూలు చేస్తున్నారు. అదీ అనఫిషియల్ రసీదులు యిస్తూ చేయడం జరుగుతోంది. మరి యిలాంటి వాటిని మీరు అరి కట్టాలి. మామిడికాయ కోట్లాది రూపాయల విలువ జేసేది వస్తూ వుంటే దానిపై రెండోసారి సెస్సు వసూలు చేస్తున్నారు. కనుక ఇలా జరుగకుండా ఒకసారి రాష్ట్రంలోని ఏ మార్కెటు యార్డులో సెస్సు కట్టినా మళ్ళీ ఆ వస్తువుపై సెస్సు వసూలు చేయకుండా రాష్ట్రంలోని అన్ని మార్కెటు యార్డులలో యాక్షను తీసుకోవాలనీ, ట్రేడర్స్ తప్పులు చేయకుండా చూడ వలసిన బాధ్యత మీది. ఇందుకు వలసిన చర్యలు మీరేం చేపడుతున్నారు? బావులపేట మార్కెట్ యార్డ్ పరిస్థితిని చక్కదిద్దడానికి మీరేం చర్యలు తీసుకోబోతున్నారు? నాన్ అఫిషియల్‌గా మీ ఆదాయాన్ని పెంచాలనే ప్రయత్నం చేస్తే మీ డిపార్ట్‌మెంటు ఎందుకు? ఇది చాలా సిగ్గు చేట్మైన విషయమని మీకు మనవిచేస్తున్నాను అధ్యక్షా.

మార్కెటింగు మరియు గిడ్డంగుల శాఖామంత్రి (శ్రీ ఎస్. వెంకటరెడ్డి):– నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ, 1977 వ సంవత్సరంలో బావులపాడు గ్రామములో గోదాములు, ప్లాటుఫారములు తదితర వసతులతో మార్కెట్ యార్డును నిర్మాణము చేసి యున్నది. మార్కెట్ కమిటీవారు, 1989వ సంవత్సరము ఏప్రిల్ మాసములో కాయగూరలకు ఈ మార్కెట్ యార్డులో క్రమబద్ధీకరణ చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసి యున్నారు.

నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ, హనుమాన్ జంక్షన్‌లో నడుస్తున్న కాయగూరల మార్కెట్‌ను బావులపాడులో ఏర్పాటుచేసిన మార్కెట్ యార్డుకు తరలించుటకు ప్రయత్నము చేసినది. కాని, ప్రయివేటు కాయగూరల మార్కెట్‌ను నడుపుతున్న వ్యక్తి, తాను తీవ్రముగా నష్టపోవలసి వస్తుందని, మార్కెట్ కమిటీ ప్రయత్నమును తీవ్రముగా వ్యతిరేకించినాడు. ఆయన, మార్కెట్ కమిటీ సిబ్బంది ప్రయత్నమును అడ్డుకొని శాంతి భద్రతలకు విఘాతము కలిగించే పరిస్థితి జరిగింది.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం : హనుమాన్ జంక్షన్, బాపులపాడు మార్కెటు యార్డులలో వర్తకుల దోపిడీని గూర్చి.

ప్రయివేటు స్థలములో కాయగూరల మార్కెట్‌ను నడపడాన్ని డివిజనల్ రెవిన్యూ అధికారి కూడా 1991 వ సంవత్సరము మార్చినెలలో నిషేధించి యున్నారు. మార్కెట్ కమిటీ, కాయగూరల వ్యాపారాన్ని మార్కెట్ యార్డుకు తరలించడంలో సఫలీకృతమైంది. అయినప్పటికీ ప్రయివేటు మార్కెటు యజమాని, తాను కోర్టు నుంచి స్టే ఉత్తర్వులు తెచ్చుకొన్నానని రైతులను నమ్మించి కాయగూరలను తన మార్కెటుకు తెప్పించుకొని వ్యాపారము కొనసాగించి యున్నాడు.

ప్రభుత్వము వారు మెమో నెం. 1506/ఎ మార్కెటింగ్-1(2) 91-2 తేదీ : 29-5-1991 ద్వారా కాయగూరల వ్యాపారాన్ని ప్రయివేటు స్థలమునుండి మార్కెట్ యార్డుకు తరలించవలసిందిగా యిచ్చిన ఆదేశములను పురస్కరించుకొని, మార్కెటింగ్ సంచాలకుల కార్యలయము నుండి కూడా మార్కెట్ యార్డు బయట లావాదేవీలను ఆప వలసిందిగానూ, అతిక్రమించిన వారిని ప్రాసిక్యూట్ చేయవలసినదిగాను, మార్కెట్ కమిటీకి గట్టి ఆదేశమును యిచ్చియున్నది.

మార్కెట్ కమిటీ, జిల్లా పరిపాలనా యంత్రాంగము సహాయము తీసుకొని కాయ గూరల వ్యాపారాన్ని బాపులపాడు యార్డులో కేంద్రీకృతము చేయటానికి ప్రయత్నాలు ప్రారంభించినది. తుదకు పరిపాలనా యంత్రాంగము, పోలీసుల సహాయముతో 26-11-1991న తేదీ నుండి కాయగూరల వ్యాపారాన్ని బాపులపాడు మార్కెట్ యార్డులో కేంద్రీకృతము చేసింది. అప్పటినుండి ఒడిదుడుకులు లేకుండా మార్కెటు యార్డు నడుస్తూ వుండగా, మరొకసారి 1994వ సంవత్సరము ఫిబ్రవరినెలలో, కొంతమంది వ్యాపారస్థులు మార్కెటు యార్డు వెలుపల వ్యాపారము మొదలుపెట్టి, మార్కెటు యార్డును విఫలము చేయటానికి ప్రయత్నించి యున్నారు. పి. భాస్కరరావు అనే వ్యాపారి, మార్కెటు యార్డులో వ్యాపారము నిలిపివేసి, సీతారాంపురం అనే గ్రామములో వ్యాపారము మొదలు పెట్టినాడు. అలాగే కొత్తపల్లి, పల్లెలనుండి గ్రామాలలో కూడా కొంతమంది వ్యాపారము మొదలు పెట్టినారు. యిది, నవంబరులో మొదలు పెట్టిన బాపులపాడు మార్కెట్ యార్డును పడగొట్టటానికి, మార్కెట్ యార్డు మొదలు పెట్టకముందు చేస్తూ వున్న చట్ట విరుద్ధ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించటానికి, కావాలని చేసిన ప్రయత్నమే.

ఈ ప్రయత్నాన్ని విఫలము చేయటానికి, మార్కెటు కమిటీ కార్యదర్శి, కొంతమంది మార్కెటు కమిటీ సభ్యులుపై గ్రామాలు 12-2-1994వ తేదీన సందర్శించి, మార్కెటు యార్డులో వ్యాపారాన్ని ప్రారంభించవలసినదిగా వ్యాపారులకు తెలిపియున్నారు. అయితే 13-2-1994వ తేదీ రాత్రి ఒంటిగంట ప్రాంతములో అనంతరావు, విక్రం అనే యిద్దరు వ్యాపారులు మార్కెటు యార్డుకు వచ్చి కార్యదర్శిని, సభ్యులను దూషించి, బెదరించినారు. వీరు షి. భాస్కరరావు వద్ద గుమాస్తాలుగా కూడా పని చేసేవారు. ఈ సంఘటనపై మార్కెటు కమిటీ, హనుమాన్ జంక్షన్ పోలీసు స్టేషనులో ఈ వ్యక్తులపై

చేసిన ఫిర్యాదులపై క్రిమినల్ కేసు నమోదై యున్నది. మరు రోజు, ఆ ప్రాంత శాసన సభ్యులు శ్రీ పి. వెంకటరావుగారి జోక్యముతో, ఈ వివాదమును సామరస్యముగా పరిష్కరించుకొనుటకు, వ్యాపారమును మార్కెటు యార్డుకు తరలించుటకు, 18-2-1994వ తేదీ వరకు గడువు.

పైన పేర్కొన్నదాన్నిబట్టి, బాపులపాడులో వ్యాపారస్థులను యిబ్బందులపాలు చేయటానికి ఎటువంటి ప్రయత్నము చేయలేదని స్పష్టమగుచున్నది. తద్విరుద్ధముగా, కావాలనే వ్యాపారస్థులు బాపులపాడు మార్కెటు యార్డులో వ్యాపారలావాదేవీలను, తీవ్ర ప్రయత్నములో సాధించినదానిని చెడగొట్టటానికి ప్రయత్నం చేసినది స్పష్టము.

అధ్యక్షా, ఈ గొడవలు శ్రీ వెంకటరావు దృష్టికి వచ్చినాయి. వారు వ్యాపారస్థులను 10-20
మరి మా డిపార్టుమెంటు వారితో పరిష్కారం చేశారు. మార్కెట్టు యార్డు బయట ఉ.
పరిష్కారం జరపకుండా 13వ తారీఖు నుంచి 18వ తారీఖు వరకు టైము అడిగారు. కాని ఎక్కడెక్కడ ఉన్నాయి తప్పితే యార్డుకు రాలేదు. దీంట్లో ముఖ్యంగా హనుమాన్ కూరగాయల రైతు సంఘం పేరుతో గ్రామస్థులు అందరు కలసి పెట్టుకొన్న సొసైటీ. అయినా సొసైటీ పేరు తప్పితే, ఈ సొసైటీ రిజిష్టర్ కాలేదు. రామాంజనేయ రైతు సంఘం, ప్రెసిడెంటుగారు శీతారామపురంలో ఒక సొసైటీ ఉంది. ఆ సొసైటీ వారు అక్కడ ఇక్కడ వ్యాపారం చేస్తారే తప్ప మార్కెట్టు యార్డుకు రావడానికి ఇష్టపడడంలేదు. 18వ తారీఖు వరకు టైము ఇచ్చినా రాలేదు. మార్కెటు యార్డు పని చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వారు బయట వ్యాపారం చేయడం జరుగుతోంది. దీని మీద పోలీసు కేసులు, తీవ్రమైన చర్య తీసుకోండని పెద్దలు శ్రీ పాలడుగు వెంకటరావు చెప్పారు. సెస్ ఒకసారి వసూలు చేయమని ఆదేశాలు ఉన్నాయి. రెండవసారి వసూలు చేస్తే వారి మీద యాక్షన్ తీసుకొంటామని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం వారి ఆదాయం ఒక రూపాయి అయినా పెంచడానికి ఏ కార్యక్రమానికి అయినా సిద్ధంగా వున్నాము. ఎక్కడ ఎటువంటి అవకతవకలు జరిగితే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని తొందర్లో రిజల్టు కూడా చూపుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, అసలు సమస్యను డైవర్టు చేస్తున్నారు. మీరు మార్కెట్టు యార్డులో ట్రేడర్సును కంట్రోల్ చేస్తారా? లేదా అని నేను అడిగాను. మార్కెట్టు యార్డు లేనప్పుడు శీతారామపురం గ్రామంలోని రైతులు అందరు ఒకచోట సామానులు తెచ్చుకొని లెక్కలు రాసుకొని ఈ రాష్ట్రంలోనే కాకుండా మద్రాసు రాష్ట్రానికి పంపించుకొని వచ్చిన లాభాన్ని దేష్టియోలో పంచుకొనేవారు. ఇది భారతదేశంలోనే మొట్ట మొదటి సారి. వచ్చిన లాభాలతో గ్రామంలో సుమారు 15 లక్షల రూపాయలతో ప్రభుత్వ సహకారం లేకుండా పంచాయతీరాజ్ బిల్డింగు కట్టనేయండి, మెటర్నిటీ ఆసుపత్రి కట్టనేయండి వేరే మంచి పనులకు ఉపయోగిస్తున్నారు. నేను వాళ్ళను అడిగాను మీరు కూడా మార్కెట్టు యార్డు సెస్సు కట్టాలంటే నూటికి నూరుపాళ్లకడతామని చెప్పినారు. వారి లాభం

ఏమైనా కమీషన్ ఏజంటుగా వాళ్ళు ఏమి చేయడంలేదు. ఎక్కడ లాభాలు వస్తాయో ఎక్కడ ధర ఎక్కువ పలుకుతుందో వాళ్ళు అక్కడికి పంపించుకొంటున్నారు. డైరెక్టుగా ఆ గ్రామానికి మీరు ఎట్లా కంట్రోలు చేస్తారని నేను అడుగుతున్నాను. ఒక ట్రేడరు వస్తే వాళ్ళు కంట్రోలు చేయమని అంటున్నారు. ఒక ట్రేడరు కాదు 10 మంది ట్రేడర్లు వస్తారు. మీరు కంట్రోలు చేయమని అంటున్నారు. వారు అంతా కలసి బయట మార్కెటుకు పంపించుకొంటాము అంటే వాళ్ళను సెస్ కట్టాలి అని అడిగాము. వాళ్ళు కడతాము అన్నారు. కాని రెండవసారి కట్టించుకొనే ఏర్పాట్లు లేకుండా చేయమని అడిగాను. దానికి క్లియర్‌గా సమాధానం చెప్పడం లేదు. మార్కెట్లు యార్డులో సెస్ ఎంతా కట్టాలి వారు కట్టినారా అనే ఇన్‌ఫర్‌మేషన్ లేకుండా ఏ రకమైన ఇంప్లిమెంటేషన్ చేయక పోవడం వల్ల అతనిని మీరు డిక్టేట్ చేస్తారని అడుగుతున్నాను. ఒక ట్రేడరను డిక్టేటు చేస్తారని నేను అడుగుతున్నాను. మీరు వాళ్ళను ఎందుకు కంట్రోలు చేయలేరని నేను అడుగుతున్నాను. ఒక జాయింటు డైరెక్టరు 2, 3 సంవత్సరాలు అక్కడ ఉండి తాను వాళ్ళ ఎగ్రిమెంటుతో ఉండి, లాభాలు పోతున్నాయి అంటూ ఉంటే దానికి ఒకటి అడుగు తున్నాను. ఎలిగేషన్ కరెక్టు అయితే మీరు అమలు జరపండి, చార్జి తీసుకోండి, దాని మీద యాక్షన్ తీసుకోండి, ఎ సి బి ఎంక్వైరీ వేయండి. ఎలిగేషన్ కలక్టరుగారికి చెప్పాను. శ్రీ దయాచారిగారికి చెప్పాను. అందరితోను చెప్పా. ఆయార్డులోకి తిరిగి వచ్చిన తరువాత జరిగిన పరిస్థితులు అన్నిటి మీద మీకు డైరక్టరు ఉన్నారు. స్టాఫ్ ఉంది అందరి మీద విచారణ జరగనీయండి. విచారణ జరిగిన దరిమిలా రిపోర్టు వస్తే వారి మీద మీరు యాక్షన్ తీసేకోండి. దానికి ఎ.సి.బి. ఎంక్వైరీకి ఒప్పుకొంటారా లేదా అని అడుగుతున్నాను. మీరు సరిగా ఉన్న చెడు పేరు తెచ్చే అవకాశం ఉంది. మీరు ఒకవేళ ఎసిబి ఎంక్వైరీ వేయనంటారా ఆ మార్కెట్టు యార్డును ఎట్లా కంట్రోలు చేయాలో నాకు తెలుసు. కంట్రోలు చేయలేని అసమర్థతతో మాత్రం ఇక్కడ నుంచి మాట్లాడంలేదు. కాని పద్ధతి ప్రకారం జరగవలసిన అవసరం ఉంది. ఏమి జరిగినా మంచి అనేది ప్రభుత్వ పరంగా జరగాలని మిమ్ములను అడుగుతున్నాను. మీరు ఎసిబి ఎంక్వైరీ వేయండి. ఒక రిపోర్టు తెప్పించుకోండి దాని మీద నా ఎలిగేషన్ రుజువు అయితే యాక్షన్ తీసుకోండి. అంతే కాని ఇక్కడ గదిలో కూర్చొని రాసిందానికి నేను ఒప్పుకోడానికి సిద్ధంగా లేను.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– అధ్యక్షా, నోస్కెటిలపేరుతో ఎగుమతి చేసే దానికి సెస్ చెల్లించడం లేదు. మార్కెట్టు కమిటీ ఆదాయం 1990–91లో 54.89 లక్షలు, 1991–92లో 57.95 లక్షలు, 1992–93లో 71.57 లక్షలు, 1993–94లో 80 లక్షల రూపాయలు ఆదాయం పెరిగింది తప్ప తగ్గలేదు. శ్రీ వెంకటాద్రావు చెప్పిన అన్నిటి మీద నేను ఎంక్వైరీ ఆదేశాలు ఇస్తున్నాను. ఎక్కడ అవకతవకలు జరిగిన తగు చర్య తీసుకొంటాము. ఎంత పెద్ద ఆఫీసరు అయినా ఆలోచించే సమస్య లేదు. మేము కూడా ఎంక్వైరీ ద్వారా రిపోర్టు తెప్పించుకొని తగిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటాద్రావు:– అధ్యక్షా, ఎ సి బి ఎంక్వైరీ లేకపోతే డిపార్టుమెంటల్ ఎంక్వైరీ.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– అధ్యక్షా, డిపార్టుమెంటల్ ఎంక్వైరీ వేసి తగు చర్య తీసు కొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటాద్రి:– అధ్యక్షా, అక్కడ డిపార్టుమెంటే తప్పు చేసింది. ఆ ఎంక్వైరీ వల్ల ఉపయోగంలేదు. మీకు ఇబ్బంది ఏమిటి ఎసిబి ఎంక్వైరీ వేయండి. మీరు రిపోర్టు తెప్పించుకోండి. అక్కడ డిపార్టుమెంటే తప్పు చేస్తూ ఉంటే డిపార్టుమెంటు హెడ్‌ను నమ్మాలా అని అడుగుతున్నాను. మీ ఆఫీసర్ల మీద అనేక సార్లు కంప్లెంటు చేశాను. ఈ రోజు వరకు కూడా మీరు యాక్షన్ తీసుకోలేదు. ఎసిబి ఎంక్వైరీ వేయించండి. రిపోర్టు వస్తుంది. ఆఫీసర్లకు భయం వస్తుంది.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– అధ్యక్షా, డిపార్టుమెంటు ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తరువాత ఆఫీసరు ఎంత వారైన సీరియస్ యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటాద్రి:– అధ్యక్షా, డిపార్టుమెంటు ఎంక్వైరీ వల్ల ప్రయోజనంలేదు గత 3 సంవత్సరాలుగా ప్రయత్నం చేశాను. మీరు ఎసిబి ఎంక్వైరీ వేయండి డిపార్టు మెంట్ కంట్రోల్‌లోకి వస్తుంది. లేకపోతే మిమ్ములను అలసత్వంగా తీసుకొంటారు.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– అధ్యక్షా, శ్రీ వెంకటాద్రిగారు పెద్దలు, సీనియర్, మంత్రిగా కూడా చేశారు. ఆవేశంగా మాట్లాడుతున్నారు. ఎంక్వైరీ రిపోర్టు తెప్పించు కొన్న తరువాత బాగాలేదు ఈ రిపోర్టు, ఇంకా అవకతవకలు ఉన్నాయి వారు చెప్పినప్పుడు ఎసిబి ఎంక్వైరీ తప్పకుండా వేస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, మన రాష్ట్రంలో 70 శాతం జనం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వృత్తికూడా వ్యవసాయ రంగమే. ఇది చాలా ముఖ్యమైన రంగం. ఇది అప్పుడప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఈ రంగం పడుతుంది. దేశంలో పరిశ్రమలు కూడా సంక్షోభంలో పడతాయి. దానికి దీనికి అవినాభావ సంబంధం ఉంది. అందుకే వ్యవసాయ రంగానికి అతి ప్రాముఖ్యత ఇవ్వవలసి ఉన్నది. రైతులు పండించిన పంటలకు శాస్త్రీయపద్ధతుల్లో మనం గిట్టుబాటు ధర ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తీవ్రస్థాయిలో పెరుగు తున్నాయి. అధికంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ రోజు ఎరువులు ధరలు కాని, డీజలు, పారిశ్రామిక వస్తువులు, రైతాంగానికి ఎవైతే అవసరం ఉన్నయో వాటి ధరలు 10.30
ఈనాడు ఆకాశానికి అంటుతున్నాయి. దానిపైన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ పారిశ్రామిక ఉ.
వస్తువుల ధరలను నిరోధించి, హద్దులలో పెట్టే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేకుండా వ్యాపారస్థులు పారిశ్రామికవేత్తలు దేశాన్ని దోచుకొనేలా చేసారు. రైతులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. అందుకే ఈనాడు పారిశ్రామిక వస్తువుల ధరలు పెరిగిపోయాయి అనేది గమ నించవలసిన అవసరం ఉంది. మీ అందరికి తెలుసు. విద్యుచ్ఛక్తి మోటార్ల ధరలు చూచినా,

లేకపోతే ట్రాక్టర్స్ ధరలు చూచినా రైతు అవసరాలకు కావలసిన వస్తువుల ధరలు మీరు చూస్తూనే ఉన్నారు. అందరికీ తెలిసిన విషయము. అందుకని శాస్త్రీయ పద్ధతిలో గిట్టుబాటు ధరలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో కాని లేవు, మాకు తెలుసు. కాని కనీసం మీరు రికమెండ్ చేసినవి కేంద్రప్రభుత్వం పాటించడం లేదు. మరి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, మన రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం. మరి మీరు రికమెండ్ చేసినవి కూడా కేంద్రప్రభుత్వం నిరాకరించడమే కాక తోసేస్తున్నారు. మన రికమండేషన్ ఏమీ అసలు పాటించడం లేదు. అందుకే నేను కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకు రాదలచుకొన్నాను. అందుకే, ధాన్యం, రైతులు సీజన్ పైన ఎవరు పేద రైతులు, మధ్య తరగతి రైతులు పండిస్తున్నారో ఈ హంసల ధర రు. 290గా మిల్లర్స్ కొన్నారు. అట్లానే బి.పి.టి. 350 రూపాయలకు కొనడం జరిగింది. ప్రత్తి ధర అందరికి తెలిసిన విషయమే. పొగాకు ధర సీజన్‌లో ఏ విధంగా ఎక్స్‌ప్లాయిటేషన్ చేస్తున్నారో ట్రేడర్స్, ఈ ట్రేడర్స్ పైన ఈ గవర్నమెంటుకు ఏమీ అధిపత్యం లేదు. వారిష్టం ఉన్నట్లు దోపిడీ చేస్తున్నారు. పొగాకు ధర, మిర్చి ధర, చెరకు ధర ప్రధానమైనవి. మనము చూస్తున్నాము. ఈనాడు మన రాష్ట్రములో చెరకు ప్రధాన వ్యాపార పంట. రైతులు ఇంత ప్రధానమైన పంట వేసినట్లయితే వారికి ఇచ్చే రేటు మీరు చూస్తే గమనించవలసిన అవసరం ఉన్నది. రు. 400 నుంచి రు. 500 వరకు కేంద్రప్రభుత్వం నిర్ణయించినది. ఇది అసలు మనము బజారులో చక్కెర ధర చూస్తే రు. 1200 నుంచి రు. 1500 దాకా పెరిగింది. అట్లానే సీజన్‌లో ఒక ధర, సీజన్ దాటిన తరువాత ఇప్పుడు హంసల ధర రు. 400 ఉన్నది. రైతులకు అది లభించడం లేదు. రు. 470 బి.పి.టి. ఉన్నది. ప్రత్తి ధర రు. 1500, రు. 1600 అట్లానే పొగాకు ధర రు. 1000, రు. 1200 పైన. మనము చూసినట్లయితే కేంద్ర ప్రభుత్వం కూడా 1993–94 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌గారు మొత్తం దేశాన్ని ఆహార మండలముగా చేయాలని తరుగు ఉన్న రాష్ట్రానికి మిగులు రాష్ట్రం ఎగుమతి చేయాలని కూడా వారు ప్రకటించారు. కాని ప్రకటించినది ఎక్కడికి అక్కడే పడి ఉంది. ఎవరూ ఆచరణలోకి రావడం లేదు. కాబట్టి మీరు చూస్తున్నారు. మీరు గమనించవలసిన అవసరం ఉన్నది. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేశాము. ఏది అంటే ధాన్యం ధర రు. 400 ఇవ్వాలని చెప్పాము సీజన్ టైములో. అది ఎప్పటికి కూడా రు. 400 స్థిరమైన ధర ఉండాలి. అదే విధంగా జొన్నలు ధర రు. 400 ఇవ్వాలని చెప్పాము. అట్లానే సజ్జలు ధర రు. 400 ఇవ్వాలని, మొక్కజొన్నకు రు. 400, రాగులకు రు. 400, కందులకు రు. 1000, పెసలకు రు. 1000, మినుములకు రు. 1000, వేరుసెనగకు రు. 1100, పొద్దు తిరుగుడు పువ్వుకు రు. 1100, ప్రత్తికి రు. 1500, మిర్చికి ఇంకా ధరలు పంపించడం జరగలేదు. కాని కేంద్ర ప్రభుత్వం మనము పంపించిన ధరలను వారు పాటించడం లేదు. ఈనాడు కేంద్రప్రభుత్వం ట్రేడర్స్, మిల్లర్స్ పరిధిలో ఉన్నది. వారి ఒత్తిడికి లొంగి ఉన్నది. వారి యొక్క చేతికి కేంద్ర ప్రభుత్వం లొంగి ఉంది. వారు ఎట్లా ధరలు తగ్గించేశారో మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ధాన్యం ధర రు. 310 నుంచి 350 చేశారు.

అట్లానే జొన్నలు రు. 260, సజ్జలు రు. 260, మొక్కజొన్న రు. 265, రాగులు రు. 260, కందులు రు. 700, పెసలు రు. 700, మినుములు రు. 700, వేరుసెనగ రు. 800, పొద్దుతిరుగుడు పువ్వు రు. 850 కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మన రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించేకన్నా కనీస ధరను అయినా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే, రికమెండ్ చేస్తే మన యొక్క రాష్ట్రాన్ని ఎట్లా తృణీకరించడం జరిగిందో మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మరి కేంద్ర ప్రభుత్వాన్ని మీరు అడగవచ్చు కదా? ఇక్కడ స్టేట్ గవర్నమెంటు కాంగ్రెస్, అక్కడ ఉన్నది కాంగ్రెస్ గవర్నమెంటు. మీరు అడిగి విచారించి రైతుల సమస్యలు వారి ముందుకు తీసుకువచ్చి శాస్త్రీయ పద్ధతిలో రైతులకు ఇప్పించడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు. అగ్రికల్చర్ మినిష్టర్‌గారు అగ్రికల్చర్ శాఖ చేపట్టిన తరువాత రైతు నాయకులము మేము, రైతులకు సహకరిస్తాము మేము అన్ని విధాల ముందు ఉండి పని చేస్తామని చెప్పి ఏ వాగ్దానం చేశారో, ఇప్పుడు జానారెడ్డిగారు మరి ఏమి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి, నేను ప్రత్యేకంగా ఈనాడు రైతులు రు. 15 వేల కోట్ల రూపాయలు నష్టపడుతున్నారు. మీరు ఏ విధంగా చేస్తున్నారో అర్థం కావడం లేదు. మన ఆదాయం పడిపోతూ ఉన్నది. మీరు రైతులకు ఆదాయం, సక్రమమైన శాస్త్రీయ పద్ధతులలో గిట్టుబాటు ధర ఇప్పించినట్లయితే ఈనాడు మన రాష్ట్ర ఆదాయం కూడా రు. 15 వేల కోట్ల రూపాయలు పెరిగే అవకాశం ఉంది. కాని మీరు ఆదాయం పెంచేందుకు గాని, రైతులకు సహాయ పడేందుకు మీరు ఎదుర్కొని ఈ సమస్యను పరిష్కారం చేసే పరిస్థితిలో లేరని మీకు స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. ఈనాడు రైతులు, వాస్తవముగా 70 శాతం మన రాష్ట్రములో ఉన్నారు. ఈ 70 శాతం రైతుల సమస్యలను పరిష్కారం చేయనట్లయితే ఏ పరిస్థితి రాష్ట్రములో ఉంటుందో మీరు అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఈనాడు మన రాష్ట్రం వ్యవసాయం పైన ఆధారపడి ఉన్న రాష్ట్రం. అందుకే మన రాష్ట్రములో ఆరువేల పరిశ్రమలు, ఈనాడు చిన్న పరిశ్రమలు మూతపడడం జరిగింది. ఇంకా సుమారు రెండు లక్షల మంది కార్మికులు నిరుద్యోగులు అయినారు. కాబట్టి, నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నది ఒక్కటే. ఈనాడు రైతులు మౌనం వహించారు అనేది. మీరు అనివార్య పరిస్థితులలో రైతులను ఉద్యమానికి దింపుతున్నారు, పోరాటానికి మీరు దించేటటువంటి పరిస్థితులు కల్పిస్తున్నారు. రైతుల పోరాటాన్ని విస్తృతం చేసి రైతులు అందరూ కూడా సమైక్యంగా అన్ని రాజకీయ పార్టీల వెంబడి ఉన్న రైతులు అంతా సమైక్యం అయి ఈనాడు కేంద్ర ప్రభుత్వం యొక్క విధానానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మౌనానికి పోరాటం చేయవలసిన బాధ్యత ఈనాడు రైతులపైన, రైతు నాయకుల పైన ఉన్నదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. కాబట్టి, రైతులను చిన్నచూపు చూసినా, రైతుల సమస్యల పరిష్కారం చేయకున్నా రాజకీయ పరిణామాలు మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మీరు ఇప్పటికైనా దయ ఉంచి స్పందించి ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వముతో పోరాటం చేసి రైతులకు శాస్త్రీయ పద్ధతులలో ధరలు మీరు ఇప్పించినట్లయితే అప్పుడు రైతులు మీ వెంబడి ఉంటారు, లేనట్లయితే రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉంటాయో

మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నదని నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని నేను ప్రత్యేకంగా మనవిచేస్తూ ఈనాడు గుత్తపెట్టుబడిదారులకు లొంగి రైతులను విరివిగా దోపిడీ చేయడానికి అవకాశం కల్పిస్తున్నారని మనవి చేస్తున్నాను. ఈ విషమ పరిణామాలు మీరు అనుభవించవలసి వస్తుందని మీ ద్వారా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్):- ఇప్పుడు ప్రభుత్వం, గిట్టుబాటు ధరలు అంటే మొదలు ప్రభుత్వానికి తెలియవలసిన అవసరం ఉందేమో అనిపిస్తోంది నాకు. ఎందుకంటే ఒక అయిదు ఎకరాలు ఉన్న రైతు అతడు చేసిన సేద్యం ద్వారా కనీసం ఖర్చులు పోను అతని పిల్లవాడిని చదివించుకొని, వాడు ఇంత కూడుతిని, కొంప వేసుకొని ఉండగలిగేటటు వంటి స్థితి ఈ ప్రభుత్వం చేయాలి - అదీ గిట్టుబాటు ధర అంటే. అట్లా కాకుండా ఇప్పుడు ఎట్లా వస్తుంది అంటే రైతు పండించడమే వాని బాధ్యత. అదీ కూడా 46 ఏళ్ళ స్వాతంత్ర్యం గడిచిన తరువాత ఇప్పటికి ప్రకృతి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉన్నాడు రైతు తప్ప ప్రభుత్వం ఈనాటికి వాడిని ఆదుకొనే పరిస్థితి లేదు. ప్రభుత్వమే నోరెళ్ళపెడు తోంది. ఎందుకంటె ప్రకృత కరుణించ లేదు అందుకని పంట తగ్గిందని. ఏమి ఉన్నా,
10.40 ప్రకృతి మీద ఆధారపడి చేసేది తప్ప వేరే లేదు అనేది చూస్తున్నాము. రెండవ వైపున అసలు ప్రభుత్వం ఇచ్చిన ధరల వివరాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. రైతులచేతినుంచి పంట పోయిన తరువాత ఇస్తే ఈ ధరలు రైతులకు చెందినవేనా అని అడుగుతున్నాను. పోయిన మే, జూన్ మాసాలలో ఉల్లిగడ్డలు కిలో రు. 1.15 పైసల చొప్పున మార్కెట్లో విక్రయించబడ్డాయి అంటే రైతుకు దక్కింది ముప్పావలా. ఆనాడు ప్రభుత్వం హాయిగా నోరు వెళ్ళబెట్టుకొని కూర్చున్నది. ఆనాడు ప్రభుత్వమే మార్కెట్లోకి వెళ్ళి ఎసెన్షియల్ కమడిటీస్ కార్పొరేషన్ ద్వారా గాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా గాని రెండు రూపాయల చొప్పున కొని వుండినట్లయితే ఈనాడు కొనుగోలుదార్లు 12 రూపాయలకు కొనుగోలు చేసే బాధ తప్పేది, అదేవిధంగా రైతులకు రెండు రూపాయలు దొరికాయని విశ్వాసమైనా కలిగేది. ఇదేకాదు, ప్రతి ఒక్క వస్తువు సంగతి ఇట్లాగే అయింది. ఈనాడు వేరుశెనగ బజార్లలో వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారని చెపుతున్నారు. ఈవేళ అమ్ముతున్నది నిజమే, అంటే రైతు దగ్గర నుంచి పోయిన తరువాత అమ్మేది నిజమే. ఆనాడు రైతు పండించిన నాడు 600 రూపాయలకు అమ్ముకొన్నారు, కళ్ళకు నీళ్ళు పెట్టుకొని ఆ ధరకు ఇవ్వడం జరిగింది. ఆనాడు ఆయనకేమీ చెందలేదు. అదే విధంగా ఈనాడు కొనుగోలుదారు కళ్ళకు నీళ్ళుపెట్టుకొని కొనడం జరుగుతోంది. ఈ విధంగా అటు రైతూ, ఇటు కొనుగోలుదార్లూ ఏడ్చే పరిస్థితిని ప్రభుత్వం ఎందుకు కల్పించాలని అడుగు తున్నాను. బేంక్ నుంచి డబ్బు తెచ్చి రైతులనుంచి సరకు కొని తిరిగి అమ్మిన తరువాత బ్యాంకు నుంచి తెచ్చిన డబ్బు బ్యాంకుకు కట్టడానికి మీ ముళ్ళే ఏంపోయిందని అడుగు తున్నాను, మీరు ఆ మాత్రం చేయలేరా అని అడుగుతున్నాను. అదేవిధంగా ధాన్యం ధర విషయానికి వస్తే బజార్లలో ధాన్యం ధర ప్రభుత్వం నిర్ణయించినదానికన్నా ఎక్కువగా

ఉందంటున్నారు. మీరు ఇచ్చిన లెక్కలలో అట్లా చూపించారు. ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్ణయించింది 350 రూపాయలు. 350 రూపాయలు ఎక్కడ ఇచ్చారో చెప్పమని జానా రెడ్డిగారిని అడుగుతున్నాను. మిర్యాలగుడాలో 310, 320 రూ.లకు అమ్మారో లేదో తెలుసుకోండి అని చెపుతున్నాను. పంటమీద ఈ విధంగా అమ్మారు. ఈవేళ 350 రూపాయలు ఉండవచ్చు. కాని ధాన్యం వచ్చినప్పుడు కొన్ని చోట్ల 300 రూ.లకు కొన్నార్చు కొన్ని చోట్ల 290 రూ.లకే కొన్నారు. ఆనాడు ఎఫ్.సి.ఐ. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయమని ఎంతో బ్రతిమాలితే ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారని అడుగుతున్నాను. అలాగే జొన్నల పరిస్థితి. ఏ సరకుకు సంబంధించి కూడా మీరు చెప్పిన ధర అసలు రైతుకు పంట సమయంలో గిట్టుబాటు కావడంలేదు. అదే అన్నింటికంటే పెద్ద సమస్య. కందులు బజార్లలో 10 రూపాయలకు కొంటున్నారు, క్వింటాలుకు వెయ్యి రూపాయలు ఉంది అని అంటున్నారు. నేను అడుగుతున్నా, పప్పు 18 రూపాయలకు కిలో ఎందుకుంటుంది? కందులు 10 రూపాయలు, పప్పు 18 రూపాయలు – ఇలా ఎందుకని? వాడికి ఇంత మార్జిన్ ఉండే బదులు మీరే కొని 12 రూపాయలకో, 13 రూపాయలకో కొనుగోలుదారుకు ఇవ్వవచ్చుకదా? ఆనాడు బజారులో 7 రూపాయలకు అమ్ముకొన్నాం, ఈనాడు 15 రూపాయలు, 16 రూపాయలు అంటున్నారు. ఎందుకని ఈ విధంగా ఉందని అడుగు తున్నాను. ప్రభుత్వం పంటలు చేతికి వచ్చే సమయంలో రైతుల నుంచి కొనుగోలు చేసినట్లయితే ఇటు రైతుకూ గిట్టుబాటు అవుతుంది, ఇటు కొనుగోలుదారుకు కొంత తగ్గించి ఇవ్వడానికి వీలవుతుంది. ఆ పని ఎందుకుచేయరని అడుగుతున్నాను. ప్రతి సరకు ధరా వాడి చేతికి వచ్చినప్పుడు తగ్గుతుంది. కొనేటప్పుడు పెరుగుతుంది. ప్రతిదీ కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి అన్నట్లుగా ఉంది. ఇలా ఎందుకు వుండాలన్నదే సమస్య తప్ప ప్రభుత్వం బజార్లలో ఏ సరకు ధర ఎంత ఉందో చెప్పింది, మాకు తెలియకనా మీరు చెప్పేది? అది తెలుసుకొనేందుకు మేము ఇంత దూరం రావాలా? పెద్ద రైతులు ధర వచ్చిన తరువాత అమ్ముకోవచ్చని దాచుకొంటారు, వారికి వెంటనే అమ్ముకొనాలనే తొందర వుండదు. కాని చిన్న రైతుకు అట్లా వీలుపడదు. చిన్న రైతుకు అప్పు ఉంటుంది; పది తీర్ల అప్పుచేస్తేనే గానీ వాడి కాపురం గడవదు. పది తీర్ల అప్పు తీర్చడానికి పండించిన కాడికి అమ్ముకోవలసివస్తుంది. కల్లంలోనే అమ్ముకోవలసివస్తుందనే విషయం ప్రభుత్వానికి తెలియదా, జానారెడ్డిగారికి తెలియదా? అందరికంటే ఎక్కువ నష్టపోతున్నది చిన్న రైతే. వారిచేతినుంచి పంట పోయిన తరువాత ఎంత ధర వుంటే ఏం లాభం? అట్లాగే ప్రత్తి ధర కూడా. అలాగే ప్రత్తి ధర 1500, 1600 రూ.లు ఉన్నట్లు చూపిస్తున్నారు, ఈవేళ 1100 కాడికి వచ్చింది. అవి ఎక్కడి ధరలో, ఎవరు ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు. అసలు దిగుమతిచేసి ధరలను పడగొట్టే పని ప్రభుత్వమే చేసింది. ప్రభుత్వమే రైతుల నోట్లో మన్నుకొట్టింది. ప్రత్తి ధరేమో తగ్గుతుంది. రైతు దగ్గర కొన్నప్పుడు, ఆ తరువాత దారం ధరేమో పెరుగుతుంది. అట్లాగే వడ్ల ధర తగ్గుతుంది, బియ్యం ధర పెరుగుతుంది. పొగాకు ధర తగ్గుతుంది, సిగరెట్లు, బీడీల ధర పెరుగుతుంది, వేరుశనగ ధర తగ్గుతుంది, నూనె ధర పెరుగుతుంది. ఇదెక్కడి శాస్త్రం? దీనిని ఎప్పటివరకైతే

అరికట్టి ఉత్పత్తిదారుకు సరైన ధర లభింపజేసేందుకు ప్రభుత్వం పూనుకోదో అంతవరకూ వారి పరిస్థితిలో మార్పు ఉండదు. కేవలం రైతును ప్రకృతి దయాధాక్షిణ్యాలకు వదలి పెట్టి పంట నువ్వే పండించుకో, నీ పంటను నువ్వే బజార్లలో అమ్ముకో, అన్న పద్ధతిలో మీరు వ్యవహరిస్తున్నారు రైతులకు ఏ రకంగానూ మీ సహకారం లేకుండా పోతోంది. ఈనాడు మిరపకాయల ధర 7 రూపాయల నుంచి 20 రూపాయల దాకా వుందని చెపుతున్నారు. ఆనాడు ఏడు రూపాయలకు రైతు కల్లంమీద అమ్ముకోవలసి వచ్చింది. మేము కొన్నామని చెపుతున్నారు కాని మీరు కొన్నది ఎప్పుడు? పేద రైతుచేతిలోంచి సరకు వెళ్లి పోయిన తరువాత, వారి నుంచి మధ్యదళారులు సరకును కొన్న తరువాత, మీరు మధ్య దళారులనుంచి సరకును కొన్నారే తప్ప రైతులనుంచి కొనలేదు. రైతులు కల్లంలోనే ధాన్యం అమ్ముకొనే పరిస్థితి ఉంటే మేము కొంటామని మీ షాప్ ఒకటి అక్కడ వుంటే సహజంగా రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుంది లేకుంటే రాదు. అందువల్ల ప్రతి సరకు కొనుగోలుకూ మార్కెట్లో మీ కొనుగోలు కేంద్రాలు ఉండవో, ఎప్పటివరకూ మీరు ఒక క్లియరేకట్ విధానాన్ని అవలంభించరో అప్పటివరకూ ధరకు గెరంటీ అనేది ఉండదు. రైతుల చేతి నుంచి సరకుపోయిన తరువాత మీరు మధ్యదళారులను ఆదుకొనేవారిగానే ఉంటారు తప్ప రైతులను ఆదుకొనేవాళ్లుగా ఉండరని మనవిచేస్తున్నాను. అందువల్ల ఎక్కడ ఏ వస్తువు ధర పడిపోయే ప్రమాదం ఉంటుందో అక్కడ మీరు ప్రత్యక్షమై కొనేవిధంగా చేయాలి. మీరు చెపుతున్నారు, అయ్యా, మేము గోదాములు కట్టించాం, అందులో సరకును దాచుకొమ్మన్నాం, ధర వచ్చిన తరువాత అమ్ముక్కొమ్మన్నాం అని చెపుతున్నారు. కాని ఈ పని సామాన్యుడివల్ల కాదు. ఎందుకంటే వాడు పండించేదే నాలుగు బస్తాలు, ఆ సరకును అక్కడ నిలువపెడితే ఏ పందికొక్కులపాలవుతుందో, ఏ ఎలుకల పాలవుతుందో తెలియదు. అందువల్ల ముందు పేద రైతులకు రక్షించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) :- అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు అన్న అంశంపై చర్చించే సందర్భంగా పెద్దలు రాఘవరెడ్డిగారు, విఠల్ రెడ్డిగారు మాట్లాడారు. రాష్ట్రంలో, ముఖ్యంగా వ్యవసాయదారులు పండించిన పసుపు, చెరకు, ప్రత్తి, ధాన్యం, పొగాకు మొదలైనవాటికి ఈ మధ్యకాలంలో గిట్టుబాటు ధర లభ్యంకాక విపరీతమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే మన దేశం నూటికి 80 మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న దేశంగా, మన రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతలు పొందిన సందర్భంగా రైతాంగం తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభ్యంకాక ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొటున్నారో అనేక సందర్భాలలో శాసనసభలో చర్చకు వచ్చింది, అదే విధంగా పత్రికలద్వారా కూడా మనం చూస్తున్నాం. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత

జాతీయ స్థాయిలో జాతీయ వ్యవసాయ విధానాన్ని రూపొందించకపోగా, జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగాన్ని గురించి ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో లోతుగా అధ్యయనంచేసి రైతులకు గిట్టుబాటు ధర లభింపజేయడంలో లోపభూయిష్టమైన విధానాన్ని అవలంభించడం వల్ల రైతాంగం ఈనాడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొనే పరిస్థితి ఉంది· ఒక్క మాటలో చెప్పాలంటే జాతీయ ఆదాయంలో సుమారు 49 శాతం ఆదాయాన్ని సమకూర్చిపెట్టే వ్యవసాయ రంగానికి, అదేవిధంగా ఆహారోత్పత్తుల కృషిచేసే రైతు సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో కేవలం 12 శాతం మాత్రమే ఎలాట్‌చేసే పరిస్థితి 10·50
ఉంది· రైతులు పండించిన పంటల ధరల విషయంలో ముఖ్యంగా ఒక మాటలో చెప్పాలంటే ఉ·
యీ రోజు గౌరవ మంత్రిగారు, జానారెడ్డిగారు యిచ్చిన సమాచారం మేరకు రాఘవ రెడ్డిగారు ఒక మాట చెప్పారు: అసలు రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించడం రైతు చేతిలో లేదు· ఏ పంట కాలంలో ఉత్పత్తి అవుతుందో ఆ పంట కాలంలో రైతాంగానికి పూర్తిగా మార్కెట్ విలువ కంటె 50 శాతం తక్కువ ధరకు యీ రోజు తమ ఉత్పత్తిని అమ్ముకోవలసిన పరిస్థితి వున్నది· బాంకుల నుంచి గానీ, వడ్డీ వ్యాపారస్థుల నుంచి విపరీతమైన వడ్డీలకు పెట్టుబడులు సమకూర్చి వ్యవసాయోత్పత్తి సాధిస్తున్న తరుణంలో మార్కెట్‌లో గిట్టుబాటు ధర దొరకడం లేదు· అతను తెచ్చిన ప్తైకాన్ని చెల్లించ డానికి వెంటనే పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్ళి – కంపల్‌సరిగా, తప్పని పరిస్థితుల్లో మార్కెట్‌లో ధర వున్నా లేకున్నా తమ ధాన్యాన్ని తీసుకెళ్ళి అమ్మడం జరుగు తున్నది· వరి ధాన్యానికి సంబంధించి చూస్తే సుమారుగా యీ రోజు 3, 4 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ విధానం వల్ల, క్రిమిసంహారక మందులు, ఎరువుల ధరలు 250 శాతం పెరిగాయి· కాని వరి ధాన్యం పరిస్థితి చూస్తే 5 సంవత్సరాలలో గౌరవ మంత్రి వర్యులు యిచ్చిన స్టాటిస్టిక్సు ప్రకారం చూస్తే 1991–92లో 230; 1992–93 270; 1993–94లో 310 రూపాయలు గిట్టుబాటుధర నిర్ణయించారు· యీ సంవత్సరం 1994–95 సంవత్సరానికి సుమారు రు· 400 గిట్టుబాటు ధర యివ్వవలసింది అని కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేసారు అని మంత్రివర్యులు చెప్పారు· యీ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను· రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి సిఫార్సులను కేంద్రప్రభుత్వం బుట్ట దాఖలు చేసిన పరిస్థితి వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభ్యం కానటువంటి పరిస్థితి వున్నది· 250లు; 240లు 1992–93లో ఏవరేజీగా చూస్తే, వరి ధాన్యంరైతులు పండించిన సమయంలో కేవలం 190 రూపాయలు – 200 రూపాయలు లోపునే అమ్ముకునే పరిస్థితి వున్నది· యీ రోజు వర్షపాతం చూస్తే వరిధాన్యం రాష్ట్రంలో గణనీయంగా పడిపోయింది· అందువల్ల రైతుకు గిట్టుబాటు ధర లేక వరి ధాన్యం యొక్క ఉత్పత్తి పెంచలేని పరిస్థితి వున్నది· వరిధాన్యానికి గిట్టుబాటు ధర లభింపడానికి మధ్య దళారీల నుంచి విముక్తి చేసి, రైసు మిల్లర్ల బెడద నుంచి విముక్తి చేసి నిర్దుష్టమైన అవగాహనతో ధర నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధర లభించేటట్లు చేయాలని గౌరవమంత్రిగారికి మనవిచేస్తున్నాను· అంతేకాకుండా, గతంలో యీ రోజు, ధరలు నిర్ణయించే అధికారం 1967–68లో పార్లమెంటులో చర్చలు జరిగిన సందర్భంలో

రాష్ట్రాలకు వుండింది. దాన్ని ప్రస్తుతం ఉమ్మడి జాబితాలోకి తీసుకుని రాష్ట్రాలకు అధికారం లేకుండా కేంద్రప్రభుత్వం తీసుకున్నది. అందువల్ల రాష్ట్రంలో వున్న వ్యవసాయ పరిస్థితులను అర్థం చేసుకుని, రాష్ట్రప్రభుత్వం నేరుగా ధరను నిర్ణయించే పరిస్థితిని కోల్పోయినందువల్ల వరి ధాన్యం విపరీతమైన ధోరణులు మార్కెట్‌లో ఉన్నాయి. అందువల్ల దీనికి నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించవలసిన అవసరం వున్నది. అదే విధంగా, పసుపుకు సంబంధించిన విషయం ఒక్క మాటలో చెప్పాలి. యీ రోజు ఉత్తర తెలంగాణా, కోస్తా జిల్లాలలో సుమారుగా పెద్ద ఎత్తున 8 లక్షల హెక్టార్లలో పసుపు పండించే పరిస్థితి వున్నది. కేంద్రప్రభుత్వం యొక్క ఎగుమతి దిగిమతి విధానం వల్ల 2 వేలకు క్వింటాలు వుంటే, 1100 రూపాయలకు క్వింటాలు అమ్మలేని పరిస్థితి వున్నది. కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌కు ఇతర దేశాలకు ఎగుమతులు చేసిన పరిస్థితుల్లో పసుపుకు మార్కెట్‌లో అదనపు గిట్టుబాటుధర గతంలో లభిస్తుండేది. కేంద్రప్రభుత్వ సరళీకృత విధానం వల్ల పసుపు కూడా ఆంధ్రప్రదేశ్‌లో వున్న రైతుకు గిట్టుబాటుధర లభ్యం కానటువంటి పరిస్థితి వున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒక నిర్దుష్టమైన నివేదికను పంపించాలి. మంత్రిగారు తమ రిపోర్టులో తెలియజేయడం జరిగింది. యీ రోజు పొగాకు రైతులు, గడచిన రెండు, మూడు సంవత్సరాలలో రష్యాలో ప్రత్యేక ధరలు వుండేవి. పొగాకు విషయంలో తీవ్రమైన ఆర్థిక యిబ్బందులున్నాయి. కేజీకి 30 రూపాయలు యిచ్చినా కూడా రైతులకు న్యాయం జరగని పరిస్థితి వున్నది. 16-18 రూపాయలు యిచ్చి ఏ విధంగా పొగాకు రైతాంగానికి ఆదుకొంటారో మనవిచేస్తున్నాను. జానారెడ్డిగారికి తెలియనిది కాదు. గౌరవమంత్రివర్యులు తెలుగుదేశంలో వున్నప్పుడు, శ్రీ ఎన్.టి. రామారావుగారు పొగాకు డెవలప్‌మెంటు బోర్డును ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 4, 5 కోట్లు సమకూర్చి పొగాకును నేరుగా కొని, గిట్టుబాటు ధర లభించడానికి అవకాశం కల్పించడం జరిగింది. ప్రస్తుతం యీ టొబాకో బోర్డుకు నిధులు సమకూర్చక పోవడం వల్ల పొగాకు రైతులు తీవ్రమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారు కొందరు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులున్నాయి. విపరీతమైన నష్టాలకు గురైన పొగాకు రైతులు యీ రోజు రాష్ట్రంలో వున్న పరిస్థితి వున్నది. మిర్చి విషయం చెప్పాలంటే, యీ రోజు మేము కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాము. 80 శాతం ప్రతినిధులు వ్యవసాయ కుటుంబం నుంచిన వారే. వ్యవసాయ రంగ ఉత్పత్తుల గిట్టుబాటుధర లభ్యం కానందువల్ల వ్యవసాయరంగం క్రమక్రమేణా పూర్తిగా అధ్వాన్నమయిన పరిస్థితి వున్నది. యీ సంవత్సరం కేవలం సుమారు 22 వేల హెక్టార్లలలో మిర్చి వేశాము. మిర్చి రైతుకు మొత్తం గతంలో 18 నుంచి 12 రూపాయలు లభించాయి. ప్రస్తుతం 600, 700 రూపాయలకు మార్కెట్‌లో అమ్ముడు పోలేదు. ధారుణమైన పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో మీరు కొనుగోలు చేసి విదేశాలకు పంపాలి. రైతాంగానికి నష్టం కలిగిస్తున్న పరిస్థితి వున్నది. గౌరవమంత్రివర్యులు చెప్పారు. అవసరం అనుకుంటే, యిక్కడ మేము మార్క్‌ఫెడ్ ద్వారా గాని, నాఫెడ్ ద్వారా గాని మిర్చి కొనుగోలు చేసి రైతాంగానికి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఇంతవరకు ఎన్ని

క్వింటాళ్ళు నాఫెడ్ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేశారో మంత్రిగారు జవాబులో స్పష్టంగా చెప్పాలి. యిక్కడ మార్కెట్ ఎక్స్‌టెన్షన్ పరిస్థితులు, గిడ్డంగులు ద్వారా పత్తి గాని, మిర్చిగాని మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది ఎంత? యిప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో వున్న మిర్చి అంతా మధ్య దళారీల చేతుల్లోకి వెళ్లిపోయింది. రైతుల యొక్క ఆవేదనకు గౌరవ మంత్రిగారు స్పందించి ఏ విధంగా మిర్చి రైతులకు న్యాయం చేస్తారో జవాబు చెప్పవలసిన అవసరం వున్నది. పత్తి విషయంలో మరొక మాట మనవి చేస్తున్నాను. 1993–94లో దేశంలో ఏ విధంగా కేంద్రప్రభుత్వం ఎగుమతి దిగుమతుల విధానాన్ని సరళీకృతం చేసిందో యీ సంవత్సరం పూర్తిగా పత్తి రైతులకు వ్యతిరేకంగా వుంది. కేంద్రప్రభుత్వం ఎగుమతి దిగుమతి విధానాన్ని రూపొందించడం వల్ల పత్తి రైతులకు నష్టం జరిగింది. 8 కోట్లు కేటాయించి పత్తి కొనుగోలు చేసి మార్కెట్‌లో మధ్య దళారీల నుంచి రైతులను ఫ్రీ చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల హెక్టార్లలో పత్తి పండిస్తున్నాము. రైతులకు గిట్టుబాటు ధర కావడం లేదు. పత్తి రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెస్టిసైడ్స్ ధరలు విపరీతంగా పెరిగాయి. పత్తి రైతాంగానికి సంబంధించి కేంద్రప్రభుత్వానికి స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ విధానాన్ని శాసన సభలో ఒక తీర్మానాన్ని పాసు చేసి పంపాలి. గిట్టుబాటు ధరలు లభ్యం కావడం కోసం స్పష్టమైన విధానాన్ని రూపొందించవలసిన అవసరం వున్నది. పత్తి రైతుకు న్యాయం చేస్తామని ప్రధాన మంత్రిగారు ప్రకటన చేయడం జరిగింది. 1800 క్వింటాలుకు కొనుగోలు చేయడానికి అవకాశం కలిగించండి. పత్తి రైతుల కోసం, గిట్టుబాటు ధరల కోసం గౌరవమంత్రిగారు ఒక తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో యీ రోజు పాసు చేసి పంపించవలసిందిగా మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం. పెద్దరత్తయ్య (ప్రత్తిపాడు):– అధ్యక్షా, ఈనాడు ముఖ్యంగా 11-00 రాజకీయ వేదికల మీద శాసనసభలలోను, పార్లమెంట్‌లోను, ప్రతి నాయకుడు చెప్పడం ఉ. మటుకు చెబుతాడు తాము వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినట్లు, తాము రైతుల కోసమే వున్నట్లు చెబుతారు. దురదృష్టం ఏమిటంటే, వారు వచ్చిన దగ్గర నుండి కూడా, కాంగ్రెసేతర ప్రభుత్వాలు కేంద్రంలో వున్న కాలంలో తప్ప, నిష్పక్షపాతంగా చెప్పాలంటే రైతుకు చేసిన ఏమీ లేదనే చెప్పాలి. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌ను మినహాయించినట్లయితే మిగతా కాలంలో రిమార్కబుల్ డెసిషన్స్ తీసుకొని రైతులకు ఏ విధమైన మేలు చేసింది కూడా లేదనే విషయం మనందరికీ తెలిసిందే. నేషనల్ ఫ్రంట్ కాలంలో రైతులకు గిట్టుబాటు ధరల కోసం భానుప్రతాప్ సింగ్ అధ్యక్షతన – మన ఆంధ్రప్రదేశ్ నుండి వడ్డె శోభనాద్రీశ్వరరావుగారు సభ్యులుగా వున్నారు – ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు వచ్చే నాటికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పడిపోవడం, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఆ రిపోర్టును బుట్టదాఖలు చేసిన సంగతి మనకు తెలుసు. ఈనాడు పారిశ్రామికంగా తీసుకుంటే గుండుసూదులు తయారు చేసే వారు కూడా ఖర్చులు పోను లాభాలు వేసుకొని ధరలను నిర్ణయించడం జరుగుతోంది. రైతులకు మాత్రం ఎందుకు

రూలు–304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం : హనుమాన్ జంక్షన్, బాపులపాడు మార్కెటు యార్డులలో వర్తకుల దోపిడీని గూర్చి.

ఆ సౌకర్యం కలుగజేయడం లేదు? ఈనాడు సమాజంలో నూటికి డెబ్బది మంది వున్న రైతాంగానికి యిటు ప్రభుత్వ సహకారం లేకపోగా, మరొక వైపు యిటీవల సంవత్సరాల్లో ప్రకృతి వైపరీత్యాలు విపరీతంగా వుండడం వల్ల రైతు కుటుంబాల్లో నూటికి 70, 80 మంది అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంగతి కూడా మనందరికీ తెలుసు. కేవలం ఉపన్యాసాల్లో చెప్పడమే తప్ప రైతులకు నిజంగా మేలు చేద్దామనే దృక్పథం ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి గాని, అటు కేంద్రప్రభుత్వానికి గాని లేదు. వారిని గురించి నిజంగా ఆలోచిస్తే మంచిదే. ఏదో ఒక ప్రకటన చేసి మనలను మనం తృప్తిపరచుకోవడం కాకుండా, వారి కాన్షస్ సంతృప్తికరంగా వుండే విధంగా మసలుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పంటల వారీగా తీసుకున్నట్లయితే, మా గుంటూరు జిల్లాలో ప్రత్తి పంట ఎక్కువగా పండుతుంది. ఈ సంవత్సరం వర్షాలు సరిగా లేక ప్రత్తి దిగుబడి బాగా తగ్గింది. అయినప్పటికీ కొద్దో, గొప్పో రైతుకు గిట్టుబాటు ధర లభించే తరుణంలో రూ. 1600 నుండి రూ. 1700 దాకా ధర వచ్చే టైములో (క్వింటాలుకు), ఎక్స్‌పోర్టు ఆర్డర్‌ను క్యాన్సిల్ చేస్తున్నట్లుగా కేంద్ర జౌళి శాఖామంత్రి ప్రకటించడం, ఆ తరువాత రేటు విషయంలో స్తబ్ధత వచ్చిన సంగతి ప్రత్తి ప్రాంతాల రైతులకు తెలిసిన విషయమే. ఆ రైతులకు మేలు చేద్దామని ఆ ప్రకటన చేసినట్లా? లోతుగా ఆలోచించినట్లయితే దాని వెనుకాల ఎవరున్నారో అర్థం అవుతుంది. ప్రతి సంవత్సరం విత్తనాలు నాటిన టైములోనే ఎన్ని బేళ్లు ఎగుమతి చేసేదీ చెప్పే విధానం నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ హయాంలో వుండేది. దానివల్ల దిగుబడి కొద్దో, గొప్పో తగ్గినా రైతులకు గిట్టుబాటు ధరలు రావడం జరిగేది. ప్రతిసంవత్సరం పెట్టుబడి వ్యయం పెరుగుతూ పోవడం, ఎరువుల సబ్సిడీని ఎత్తి వేయడం వల్ల పెట్టుబడి వ్యయం మరింత పెరగడం జరుగుతోంది. పొగాకు విషయం తీసుకోండి. సిగరెట్ల ధరలు ప్రతి సంవత్సరం కనీసం రెండుసార్లు పెరగడం జరుగుతోంది. కానీ పొగాకు పండించే రైతు పరిస్థితి ఏ విధంగా వున్నదో మనం చూస్తూనే వున్నాము. మిర్చి విషయంలో కేంద్ర ప్రభుత్వం మద్ధతు ధరను ప్రకటించడం లేదు. వ్యవసాయ శాఖమంత్రిగారిని ఈ విషయం దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. మిర్చిపంటకు ఎకరానికి సుమారు రూ.20 వేలు పెట్టుబడి అవసరం అవుతుంది. ఈ సంవత్సరం దిగుబడిని చూసినట్లయితే దిగుబడి 10 లేక 15 క్వింటాల్స్ మధ్యలో వుంది. రేటు చూసినట్లయితే దేశవాళీ ధర క్వింటాలుకి రూ.15 వందల నుండి రూ. 2 వేల వరకు వుంది. భద్రాచలం వెరైటీ రూ. 2 వేల నుండి రూ. 2,400 వరకు వుంది. తాలు ధర రూ. 500 నుండి రూ. 1,000 దాకా వుంది. ఇపుడున్న పరిస్థితుల్లో పెరిగిన మందుల ధరలు, పెరిగిన ఎరువుల ధరలు, తగ్గిన దిగుబడిని బట్టి చూస్తే ఈ ధరలు ఏ విధంగాను రైతులకు గిట్టుబాటు కావు అన్నది తెలుస్తుంది. ఈ విషయం కూడా మంత్రివర్యులు తమ దృష్టిలో వుంచుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గత సంవత్సరం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి రైతుల నుండి కొనుగోలు చేసింది. గుంటూరులో మేము చూశాము. అందులో ఏ విధంగా అవకతవకలు జరిగాయో, వ్యాపారస్థులు, అధికారులు, కొంతమంది రాజకీయ నాయకులు కలిసి చేసిన కుంభకోణాలు ఎన్నో చూశాము. రైతులకు మేలు చేద్దామనే ఉద్దేశంతో

ప్రభుత్వం చేస్తే, దాన్ని ప్రక్కదారి పట్టించడానికి స్వార్థపరశక్తులు విచ్చలవిడిగా ప్రయత్నించడం. దాని పైన ప్రభుత్వం ఏ విధమైన కంట్రోల్ చేయకపోవడం ప్రభుత్వం యొక్క దివాలాకోరుతనంగా నేను భావిస్తున్నాను. ధాన్యం విషయంలో ఈనాడు జోనల్ సిస్టం ఎత్తివేసి దేశవ్యాప్తంగా రవాణా చేసుకునే అవకాశం వుంటే రైతులకు గిట్టుబాటు ధర వుంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజశేఖరరెడ్డి 50 మందితో సంతకాలు చేయించి ప్రధానమంత్రిని కలిసి రిప్రజెంటేషన్ యిచ్చిన సంగతి పత్రికాముఖంగా చూశాము. ఈ విషయంలో సరియగు నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్నటువంటి వ్యవసాయ శాఖ మద్దతు ధరలు యివ్వడంలో, లేదా మద్దతు ధరలుయిప్పించడంలో సహాయం చేస్తుందనే ఆశలు పూర్తిగా విఫలం అయినాయి. మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. మీరు కేంద్రంలో ధరలు నిర్ణయించడంలో కానివ్వండి, మద్దతు ధరలు యిప్పించడంలో కానివ్వండి భాగస్వాములు కాలేరు. కనీసం గిట్టుబాటు ధరలు నిర్ణయించే విషయంలో అడ్డం పడకుండా వుండే విధంగా ఆలోచించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎందుకంటే యిప్పటికి 50 శాతం లెవీ రూపంలో కంట్రోల్ రేటు పెట్టి కంట్రోలు చేస్తున్నాము. అంతే కాకుండా స్వేఛ్ఛాయుత మార్కెట్‌లో వున్న ధాన్యాన్ని కంట్రోల్ చేయాలని విధానాన్ని అవలంబిస్తుంటే రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయం పైన ఆధారపడిన రైతుల కడుపులు కొట్టినట్లు కాదా అని అడుగుతున్నాను. వ్యవసాయోత్పత్తులను కంట్రోల్ చేయడం న్యాయమేనా అని అడుగుతున్నాను. ఉదాహరణకు ప్యాడీ విషయంలో రైతు ఈ రాష్ట్రంలో కానివ్వండి, దేశంలో కానివ్వండి మూమెంట్ చేసుకోవడానికి రిస్ట్రిక్షన్ లేదు. దేశంలో ఎక్కడ రైతు మూమెంట్ చేసినా అడ్డుకునే విధానం లేదు. కాని దురదృష్టవశాత్తు మన ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తూ వున్నారు. ధాన్యం ఎగుమతి మీద కంట్రోల్ చేస్తామనేది సారాంశం. ఇదెక్కడి న్యాయం? ఇప్పటికే రైస్ మిల్స్ ద్వారా, ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 50 శాతం కంట్రోల్ చేస్తున్నారు. స్వేఛ్ఛాయుత మార్కెట్‌లో ప్యాడీని అమ్ముకోవడానికి రిస్ట్రిక్షన్స్ పెట్టడం ఎక్కడి న్యాయం? ఆ విధానం మానుకునే విషయంలో స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ధాన్యం మూమెంట్ ఫ్రీగా చేయడానికి హక్కు వుందా, లేదా? ఇది స్పష్టంగా తెలియజేయాలి. మొన్నమొన్నటి వరకు మొక్కజొన్న రేటు గవర్నమెంట్ రేటు కంటే తక్కువ వుండేది. ఈ విషయంలో యఫ్.సి.ఐ. మిగతా సంస్థలద్వారా ప్రొక్యూర్ చేయడానికి కలెక్టర్లు ద్వారా లెటర్స్ వ్రాస్తే క్వాలిటీ బాగా లేదనే నెపంతో ప్రొక్యూర్ చేయకుండా ఆపడం జరిగింది. రైతులు నష్టపోయాక ధరలు పెరిగాయని అనడం జరిగింది. ఇక్కడ ప్యాడీ ధర యిచ్చారు. ఫిబ్రవరిలో ప్యాడీ ధర రూ. 470 వుందని నోట్‌ను మంత్రిగారు సభకు సమర్పించారు. ఇదెంత బాధాకరంగా వుందో, ఎలా చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. ఈనాడు మార్కెట్‌లో ధాన్యం ధర రూ. 400, రూ. 410

వున్నా మేము ఎంతో హర్షిస్తాము. ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. రూ. 470 ధర ఎలా యిచ్చారో చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. చెరకు ధర విషయంలో గత శాసనసభలో కూడా చక్కెర శాఖామంత్రి జానీగారు రూ. 500 చొప్పున ప్రకటిస్తామని ఈ సభలో హామీ యివ్వడం జరిగింది.

కాని ఈ రోజున రు. 400 లు కూడా సరిగా రావడం లేదు. అంతేకాకుండా మొలాసస్ డీకంట్రోల్ చేశామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వచ్చే లాభాలలో రైతుకు వాటా పంచుతామనే విధంగా ఉంటే ఈ రాష్ట్రంలో ఏ రైతుకూ మొలాసిస్‌లో ఇంత ఇస్తామన్నటు వంటి మాట ఇంతవరకూ రాలేదు. ఇంకో అనుమానం ఉంది. డీ కంట్రోల్ అమలు జరిగే దానిలో అనుమానం ఉంది. కాబట్టి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించి డీ కంట్రోలు చేస్తున్నారా, వచ్చే లాభాలు రైతుకు పంచుతున్నారా, లేదా స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గిట్టుబాటు ధరలను కంట్రోలు చేయకపోయినా ఇప్పించే మేరకు సహాయం చేయాలని మంత్రిగారిని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా,రైతుకు గిట్టుబాటు ధరలు అన్న సమస్య
సమస్య గానే మిగిలిపోతున్నది. ఇది అందరి తాలూకా సమస్య. రాజకీయానికి సంబంధించి
నది కాదు. గౌరవసభ్యులు మంచి సూచనలు చేశారు. నేను ముఖ్యంగా కోరేది ప్రభుత్వం
మాకు ఇచ్చిన రిపోర్టులో కూడా రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన రేట్లకు కేంద్ర
ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఏ మాత్రం కూడా పొంతన లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏ
విధంగా సిఫారసు చేస్తున్నదంటే ఇక్కడున్న పరిస్థితులను అవగాహన చేసుకుని ఏ పంటకు
ఎంత రేటు ఉంటే బాగుంటుంది అని అంటే దానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణ
యిస్తున్నది. అంతే కాకుండా మనకు అధికారం లేదు. ఈ రోజు ధరల నిర్ణయం ఏమి
స్తున్నారంటే కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ బట్టి నిర్ణయించడం అన్నది కాస్ట్ ఆఫ్ కల్టివేషన్
బట్టి ధరలు నిర్ణయించినప్పుడే రైతులకు గిట్టుబాటు ధర ఉండేది. హోల్‌సేల్ ఇండెక్స్
ప్రైస్ అలాగే ఉంటుంది. కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ బట్టి చేసినప్పటికి కూడా ఈ రోజున ఉన్న
వాస్తవ పరిస్థితులను కూడా వారు నిర్ణయించడం లేదని మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్
యూనివర్శిటీ స్టాటిస్టికల్ డిపార్టుమెంటు వారు క్రాప్ కటింగ్ ఇవన్నీ చూసి ధరలు
నిర్ణయిస్తారు. లేబర్ పోర్షన్ తీసుకుంటే మినిమమ్ వేజెస్ వేసి లెక్కలు కడుతున్నారు.
మాకు తెలుసు. మీ ప్రాంతంలో కూలీలు మినిమమ్ వేజెస్‌కు పిలిస్తే ఎవరయినా
వస్తున్నారా? ప్రభుత్వం మినిమమ్ వేజెస్‌కు నిర్ణయించిన రేటు కంటే రెట్టింపు కూలీ
ఇస్తేనే కాని రావడం లేదు. రిస్క్ ఫాక్టర్స్, వరదలు, తుఫానులు అనేకమయిన జరుగు
తుంటే రిస్క్ ఉంది. గిట్టుబాటు ధరలను నిర్ణయించేటప్పుడు అది చూడడం లేదు. ఇవన్నీ
చూసుకుండా క్రాప్ కటింగ్స్ అగ్రికల్చర్ యూనివర్శిటీ చెప్పిన ధరలను నిర్ణయిస్తే ఎప్పుడూ
గిట్టుబాటు ధర రైతుకు రాదు. కాబట్టి హోల్‌సేల్ ఇండెక్స్ ప్రైస్ తీసుకుంటే ఇవన్నీ
చూసి చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో మార్కెటు కమిటీలు ఉన్నాయి. రైతుకు

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన 5 మార్చి, 1994.
విషయం: హనుమాన్ జంక్షన్, బాపులపాడు మార్కెటు యార్డులలో వర్తకుల దోపిడీని గూర్చి.

గిట్టుబాటు ధర రావడం లేదు. కన్స్యూమర్ బెనిఫిట్ పెరగడం లేదు. మధ్యదళారీలు ఎక్కువగా సంపాదిస్తున్నారు. గ్రామాలలో రైతు బాగుపడడం లేదు. కొనుక్కునేవాడు ఎక్కువ ధరలకు కొంటున్నారు. మధ్యలో బాగుపడేది ఈ మధ్య దళారీలే. మార్కెటు కమిటీలు ఏదో కొన్ని జిల్లాల్లో ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మార్కెటు యార్డులు కట్టారు. ఏ ఒక్క మార్కెటు యార్డయినా పని చేస్తున్నదా? వ్యవసాయ శాఖమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు మార్కెటు యార్డులంటున్నారు. ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వ హయాములో కర్షక పరిషత్తులు ఎందుకు పెట్టారంటే రాష్ట్ర ప్రభుత్వానికి ధరలు నిర్ణయించే శక్తి లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది కాబట్టి కర్షక పరిషత్తు ద్వారా నిలువ బెట్టుకుని వారికి అప్పులు ఇచ్చి అవసరం అయితే వాళ్ళ అమ్ముకునే విధంగా పెట్టారు. ప్రభుత్వం దానిని రద్దు చేసింది. కర్షక పరిషత్తు పెడితే మధ్య దళారీల ప్రోత్సాహం లేకుండా ఉండేది. రైతుకు గిట్టుబాటు ధర రావడమే కాకుండా కన్స్యూమర్ పర్చేజ్ చేసేటప్పుడు ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా ఉండడానికి సరయిన విధంగా శాసనాలు తేవలసిన అవసరం ఉంది. లేకపోతే కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయాలి. ప్రతి పార్లమెంటు సభ్యుడు కూడా గ్రామీణ ప్రాంతం నుంచే వెళుతున్నాడు. వారికి ఈ శాసనసభ నుంచి మనవిచేస్తున్నాను ప్రతి ఒక్కరూ రైతుకు గిట్టుబాటు ధర గురించి మాట్లాడమే కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా గిట్టుబాటు ధర రావడం లేదన్నది సుస్పష్టం. ప్రతిసారీ శాసనసభలో చర్చిస్తున్నాము. వ్యవసాయ మంత్రులు ఎవరయినా దానికి సమాధానం చెబుతున్నారు. రైతుల తాలుకా ఆందోళన కూడా రాష్ట్ర ప్రభుత్వం కొంత డబ్బు కేటాయించి గిట్టుబాటు ధరలు రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. పొగాకు, మిర్చి నూనె గింజలు పొద్దు తిరుగుడు పువ్వు కార్పొరేషన్ ద్వారా పర్చేజ్ చేస్తున్నారు. రైతుకు గిట్టుబాటు ధర నిర్ణయించి న్యాయం జరిపితే ఈ బాధ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండేది కాదని నా ఉద్దేశ్యం. జానారెడ్డిగారు కూడా గ్రామీణ ప్రాంతం నుంచే రైతు కుటుంబంలో నుంచి వచ్చారు కాబట్టి మాటల ద్వారా కాకుండా చేతల ద్వారా మనం ఏమయినా చేస్తే బాగుంటుంది. అటువంటి శాసనాలు మనం చేయాలి. మనం కొన్ని కోట్ల రూపాయలు మార్కెటు యార్డులకు ఖర్చుపెడుతున్నాము. ఏ మార్కెటు యార్డయినా పని చేస్తున్నదా ప్రత్యేకంగా కమిటీ వేయండి. కమిటీ వేసి మార్కెటు యార్డులు ఎన్ని వినియోగించకుండా ఉన్నాయో తెలుస్తుంది. రైతుల పంట పండించినా రేటు ఉండడం లేదు. ఎప్పుడయితే మార్కెటుకు వస్తుందో అప్పుడు ధర ఉండడం లేదు. 15 రోజుల తరువాత ధరలు పెరుగుతున్నాయి. ఈ 15 రోజులు మార్కెటు యార్డులో ఉండడానికి అవకాశం కల్పించి ఈ 15 రోజుల్లో వారికి కావలసిన డబ్బు కొన్ని అందజేస్తే రేట్లు పెరుగుతాయి. మార్కెటు యార్డులు కట్టుకుని గోదాములు పెడుతున్నాము కాని నిరుపయోగంగా ఉంది. దానికి ఒక మంచి చట్టం తెచ్చి, ఉన్న చట్టానికి ఎమెండుమెంటు చేసి చట్టరీత్యా మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. రైతుకు న్యాయం జరగాలి. రైతు

దేశానికి వెన్నెముక, ... అందరికీ కూడా అన్నం పెడుతున్నాడు. మనందరం ఉపన్యాసాలు ఇస్తున్నాము కాని వారికి మాత్రం న్యాయం జరగడం లేదు. ఇప్పుడున్న విధానాన్ని బట్టి పరిస్థితిని బట్టి ప్రస్తుతం ఉన్న శాసనాలను బట్టి వ్యవసాయ శాఖ ఖర్చులు ధరల కమీషన్ ఢిల్లీలో, ఏదయితే ఉన్నదో వారు క్రాప్ కల్టివేషన్ బట్టి చేస్తున్నటువంటి ప్రైస్ నిర్ణయం మొత్తం రిస్క్ ఫ్యాక్టర్స్ తీసుకోవాలి. లేబర్ తాలూకూ ఛార్జెస్ తీసుకోవాలి. మొత్తం అన్ని వివరాలు తీసుకుని గిట్టుబాటు ధరలు చేయాలి తప్ప ఏదో చట్టాలు ఉన్నాయని చెప్పి చేస్తే వాస్తవ పరిస్థితికి చాలా విరుద్ధంగా ఉంది. రైతులు పండించే పంటకు ఈ రాష్ట్రంలో సరయిన ధర లేదు. ఈరోజు ఒక ఇండస్ట్రియలిస్టు ఒక వస్తువు ఉత్పత్తి చేస్తే 10 నుంచి 30 శాతం లాభం వస్తున్నది. రైతుకు వాడు పెట్టే ఖర్చును కూడా పరిశీలనలోకి తీసుకొని 5 శాతం నుంచి 10 శాతం ప్రాఫిట్ ఉంటే సరిపోతుంది. ఎక్కువ ఉండనక్కర లేదు. ఫ్యాక్టర్స్ కలసి గిట్టుబాటు ధర నిర్ణయించి 5 శాతం ఇస్తే రైతు తృప్తిపడతాడు. ఇండస్ట్రియలిస్టు లాగా 30 శాతం అక్కర లేదు. ఆ విధంగా మీరు గిట్టుబాటు ధర నిర్ణయించి రైతుకు మేలు చేయండి. మీరు కూడా రైతు కుటుంబం నుంచే వచ్చిన వారే అన్ని విషయాలు మీకు తెలుసు నేను చెప్పనక్కరలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రైతులకు సంబంధించినంత వరకూ మొత్తం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రైతుకు ప్రత్యేకమయిన స్థానం ఉందని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా మన రాష్ట్ర మంత్రి జానారెడ్డిగారు ఒక ప్రత్యేకమయిన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి. ఎందుకంటే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర శాసనసభలో డంకెల్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా డంకెల్ ప్రతిపాదన గాట్ అగ్రిమెంట్‌లో వ్యవసాయదారులకు వ్యతిరేకంగా ఉన్నటువంటి అంశాలకు సంబంధించి అందరూ వ్యతిరేకిస్తున్నా మన రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం దానిని మన మంత్రిగారు ప్రతిపాదించడం జరిగింది. మొత్తం దేశంలో చూసుకున్నప్పుడు మన ఆంధ్ర రాష్ట్రానికి చెందిన హక్కులను పరిరక్షించుకోవడంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకూ సఫలీకృతమయిందన్న విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. గతంలో ఫెర్టిలైజర్స్ మీద సబ్సిడీ విత్‌డ్రా చేసినప్పుడు ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన సందర్భంలో భారత దేశంలోనే కేవలం ఆంధ్రరాష్ట్రంలో రైతులు ఉద్యమాలను ప్రారంభించిన విషయం తెలుసు. ఎన్నో లాఠీ ఛార్జీలు, ఫైరింగ్ కావడం మళ్లీ సబ్సిడీ ఉపసంహరించకున్నా పెరిగిన ధరలు
1·20 మళ్లీ కొంతవరకూ తగ్గించారు. ఇంకా ఎన్నో జిల్లాల్లో కేసులు పెండింగులో ఉన్నాయి. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇందులో ఈనాడు మన రాష్ట్రంలో రైతుకు లభిస్తున్న గిట్టుబాటు ధరను మెన్షన్ చేయడం జరిగింది. చెరుకు, టర్మరిక్ కొన్ని వదిలిపెట్టినప్పటికీ కూడా మిగతా ధరలు పేర్కొన్నారు. కానీ వాస్తవ దూరమయిన విషయం. మారు మూల ప్రాంతాలలో పంటను పండించే రైతుకు మంత్రిగారు పేర్కొన్న విధంగా ధర మాత్రం పెరగడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా యూనిఫారమ్‌గా ఒక విధంగా లేకపోవడం వల్ల లభ్యం కావడం లేదు. ఇది మంత్రిగారు కేవలం నాకు సంబంధించిన విషయం కాదు రికమెండేషన్

ఆఫ్ ది కమీషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ న్యూ ఢిల్లీలో ఉంది. దానిలో సభ్యులు వాళ్ళు నిర్ణయం చేసిన విధంగా నడుస్తుంది. నేను వేరే ఇంకేమీ చేయాలి ఇక్కడ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన ధరకన్నా ఎక్కువ ధర దొరుకు తోందన్న విషయం చెప్పి కూర్చోవచ్చు. కాని రాష్ట్రంలో ఎంతోమంది రైతులు చూస్తున్నారు. రైతులు తమ భూమిని, భార్యా పిల్లలు అందరి శ్రమను పెట్టుబడి పెట్టి బురదలో ఉండి రాత్రింబవళ్ళు కష్టపడి పండించే ధాన్యం ధరను నిర్ణయం చేసే అధికారం ఎవరికి ఉంది? దానిని ఈనాడు తెలుసుకోవలసిన అవసరం ఉంది. రైతుకు కావలసిన ఎలక్ట్రిసిటీ, నీరు కల్తీ లేని మందులు కానీ విత్తనాలు కాని ఇవన్నీ ఏమీ చేయడం లేదు. ఇవన్నీ ఏమీ లేకుండా ప్రకృతి వైపరీత్యాలను ఎదిరించి శ్రమను పెట్టుబడిగా పెట్టి పండిస్తే రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే మనం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. దీని గురించి ఒక విధానపరమైన ఆలోచన రాష్ట్ర శాసన సభలో ఒక ఏకగ్రీవమయిన తీర్మానం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతులు తమ శ్రమకు అనుగుణంగా తమ శ్రమకు తగ్గ ఫలితం దక్కేట్లుగా, రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కాబట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడమే కాకుండా మనం కూడా ఒక విధానపరమైన నిర్ణయాలు తీసుకోకపోతే రైతుకు నష్టం కలుగుతుంది. ఈ రాష్ట్రంలో సన్న చిన్నకారు రైతులకు కేంద్ర ప్రభుత్వం వారు సబ్సిడీ ఉపసంహరించుకున్నారు. చిన్న, చిన్నకారు రైతులకు అవి వర్తింపబడలేదు. రైతులు పాత ధరలకే ఎరువులు కొనే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారిని నిర్దేశించడంలో ఆలస్యమయింది. కాబట్టి వారు కూడా పెరిగిన ధరలకే కొనుకున్నారు. దాదాపు రు. 200 కోట్లు నష్టం వచ్చింది. రైతుకు రీ ఇంబర్స్‌మెంట్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది.

మన మంత్రిగారిని అభినందిస్తున్నాము. వచ్చే రు. 65 కోట్లతో వ్యవసాయదారులకు ఉపయోగించే లిఫ్ట్ ఇరిగేషన్స్ మిగతా పథకాలు చేపట్టడం చేయాలని వారికి ఆలోచన ఉంది. ఆ ప్రయత్నానికి వారికి అభినందిస్తున్నాను. మంత్రిగారు ఉండి ఉండి ఆధ్యాత్మిక చింతన లోకి ఒక్కసారిగా పోయే ప్రమాదం ఉంది. ఎంతో మంది పత్తి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో మంత్రులే కాదు కేంద్ర ప్రభుత్వంలో వారు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుంది. ఫ్యాక్టరీల వారు తాము ఏ వస్తువు ఉత్పత్తి చేసినా చేతి గడియారం ఉత్పత్తి చేసినా ధరలు నిర్ణయించే అధికారం ఆయా ఫ్యాక్టరీల వారికి ఉంది. రైతు తన శ్రమను పెట్టుబడిగా పెట్టి, భూమిని పెట్టుబడిగా పెట్టి వసతి లేకపోయినప్పటికీ కూడా ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తుంటే ధర నిర్ణయం చేయడంలో రైతుకు అధికారం లేదు. రైతుకు ఈ అధికారాన్ని కల్పించడానికి మనం ఏ ప్రయత్నం చేయాలన్న అంశం మనం శాసనసభలో ఆలోచించవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వాలు రికమెండు చేస్తున్నాయి. అందులో ఉన్న సభ్యులకు ఎంతమందికి వ్యవసాయం గురించి తెలుసు? రాష్ట్రంలో ఉన్న మారు మూల ప్రాంతాలలో, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా లో నూరు మూల ఉన్న ప్రాంతంలోని రైతు విరక్త భావనతో ఉంది

ధనికి సంబంధం లేకుండా తన శ్రమన ఉపయోగించి వ్యవసాయం చేసుకునే ఆ రైతు రాత్రింబవళ్ళు బురదలో గడిపే ఆ రైతు అతను పండించే ధాన్యానికి ఎయిర్ కండిషన్ రూముల్లో కూర్చునే ఢిల్లీలో ఉన్న అధికారులు నిర్ణయం చేస్తే దానిని సవరించకపోతే ఇంకా పాత పద్ధతికి స్వస్తి చెప్పకపోతే రైతుకు తీరని అన్యాయం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒకసారి అనకాపల్లిలో మార్కెటులో బెల్లం బ్రహ్మాండంగా ఉంటుంది. బెల్లం గడ్డలను పరిశీలించడానికి ఒకసారి కేంద్ర ప్రభుత్వ బృందం వచ్చింది. రికమెండేషన్ కమీషన్ ఫర్ ది అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైస్. ఈ కమీషన్ మెంబర్లు వచ్చారు. వారు వచ్చి చూస్తుంటే అనకాపల్లిలో బెల్లం గడ్డలను చూసి ఈ బెల్లం కాయ ఇంత పెద్దగా ఉంది దాని చెట్టు ఇంకా పెద్దగా ఉంటుందో అన్నారట. అది చెట్టు కాదు షుగర్‌కేన్ నుంచి తయారు చేసిందని చెప్పారట. నేను దీనిని ఎక్సాగరేటెడ్‌గా చెప్పడం కాదు. It is a comment by one of the Members of the Committee. ఢిల్లీలో ఉండే ఎ.సి లో కూర్చుని రేటు ఫిక్స్ చేసే అధికారం ఆ అధికారులకు లేదు. ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేసే వస్తువులను ఆయా మేనేజ్‌మెంట్ నిర్ణయించుకుంటుంది. ఈనాడు రైతు కూడా తాను పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర నిర్ణయించుకునే అవకాశాన్ని కల్పించుకోవాలి. ఎఫ్.సి.ఐ. గోడౌన్స్ కట్టారు. ఆ గోడౌన్స్‌లో రైతు తన ధాన్యాన్ని నిలవ చేయడానికి ముందు సాంపుల్ తీసుకుని సర్టిఫై చేయడానికి కొంత లంచం ఇస్తే తప్ప మళ్ళీ ధాన్యాన్ని తీసుకుపోయే పరిస్థితి లేదు. రైతు పంట నాటు వేసుకునే నాటికి ధర వేరే ఉంటుంది. పంట పండించిన తరువాత ధర వేరే ఉంటుంది. కాని పంటను అమ్ముకునేటప్పుడు ధర తక్కువ ఉంటుంది. అదే ధాన్యం బియ్యం రూపంలో కొంటే ధర ఎక్కువ ఉంటుంది. పత్తి ధర తక్కువ ఉంటుంది. దానిని వస్త్రంగా తయారు చేసే అమ్మేటప్పుడు ధర ఎక్కువ ఉంటుంది. మిర్చి అమ్మేటప్పుడు ధర తక్కువ ఉంటుంది. మిర్చి పౌడరు చేసే అమ్మేటప్పుడు ధర ఎక్కువ ఉంటుంది. పరిస్థితి ఈ విధంగా ఉంటే దానిని ఎక్కడ ఆలోచిస్తున్నాము. ఎన్నో సంవత్సరాల నుంచి రాష్ట్ర శాసనసభలో కాని పార్లమెంటులో కాని చర్చించడమే కాని అత్యధికంగా ఉన్న రైతాంగానికి బాసటగా నిలవడానికి పట్టుప్రకారంగా ఆలోచన చేసి రిజల్యూషన్ పాస్ చేయవలసిన అవసరం ఉంది. మొన్ననే కేంద్ర ప్రభుత్వం పెస్టిసైడ్స్ మీద 10 శాతం ఎక్సయిజు డ్యూటీ పెంచారు. దీనివల్ల రు. 65 వేల కోట్లు లాభం వస్తుందని మన్‌మోహన్‌సింగ్‌గారు కేంద్ర బడ్జెటులో చెప్పడం జరిగింది. దీని ప్రభావం మారు మూల ప్రాంత ప్రజలపైన పడుతుంది. కేంద్రంలో బడ్జెటు కాని, రాష్ట్రంలో బడ్జెటు కాని వివిధ సంబంధిత డిపార్టుమెంటులు చేసే అవకతవకల వల్ల నేరుగా రైతు మీద భారం పడుతున్న దానిని ఆలోచన చేయాలి. ముఖ్యంగా చెరకు విషయం ఎన్నో సంవత్సరాల నుంచి తెలుగు దేశ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి కూడా చర్చిస్తున్నాము. రాష్ట్రంలో చెరకు పంట పండించే రైతుకు ఏ విధంగా సహాయం చేయలేకపోతున్నాము. ప్రైస్ ఫిక్సేషన్‌లో కాని చెరకు ఆడే ఫాక్టరీలను కాని సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో కాని రోడ్ సెస్ కలెక్టు చేసి ఆ డబ్బును

సరిగా ఉపయోగించడంలో కాని పూర్తి విఫలం అయ్యారు. కనీసం గిట్టుబాటు ధర ఉండేలా మంత్రులు చేయడం లేదు. మంత్రులెందరో మారుతున్నారు తప్ప మరొకటి కాదు. రాష్ట్ర చెరుకు పండించే రైతుకు న్యాయమైన ధర రావడం లేదు. ఫ్యాక్టరీకి తోలితే తక్కువ ధర వస్తున్నది. వంట చెరకు కోసం బజారులో అమ్మితే ధర ఎక్కువ వస్తున్నది. వారికి ఎలాంటి ఇన్సెంటివ్ ప్రైస్ లేదు. చెరుకు రైతు బాధపడుతున్నాడు. పత్తి రైతు, పొగాకు రైతు వీరందరూ బాధపడుతున్నారు. ఒక ప్రత్యేకమయిన చెరకు రైతును వర్గీకరించి ఏమి సహాయం చేసే పరిస్థితి లేదని అధికారులే చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టర్నోవర్ టాక్స్ పెంచారు. ముఖ్యంగా చిల్లీస్. టర్నోవర్ టాక్స్ ప్రభావం దీని మీద కూడా పడు తోంది. గుంటూరులో ఉత్పత్తి అయిన చిల్లీస్, నన్నపనేని రాజకుమారిగారి నియోజక వర్గంలో ఉన్న మిర్చి లారీల మీద హైదరాబాదుకు వస్తుంది. కర్నూలు పోయే పరిస్థితి లేదు. మల్టిపుల్ టాక్స్ వేశారు కాబట్టి కర్నూలుకు పోయి, అక్కడ నుంచి మండలాలకు పోతే టాక్స్ ఎక్కువ వస్తుంది. కాబట్టి మహారాష్ట్రకు నేరుగా తోలుతున్నారు. ఈరోజు కొన్ని వేల వందల లారీలు మహారాష్ట్రకు పోతున్నాయి. కానీ హైదరాబాదు నుంచి నేరుగా మిర్చి పోదు. పత్తి, పొగాకు ధర పెంచే ఆలోచన లేదు. అంతర్జాతీయంగా పొగాకు మార్కెట్ చేసే ఆలోచన లేదు. సమావేశం పెట్టి దీని మీద శాస్త్రీయంగా ఆలోచన చేయకుండా ఉంటే రాష్ట్ర రైతులు బాధపడుతున్నారు. కాబట్టి రాష్ట్ర శాసనసభలో గాట్ అగ్రిమెంట్, గత ఏప్రిల్‌లో మనం రిజల్యూషన్ పాస్ చేసినా కేంద్ర ప్రభుత్వం సంతకం పెట్ట బోతోంది. మనం మాత్రం రిజల్యూషన్ పాస్ చేశాము. మన రాష్ట్రంలో మినిమమ్ ప్రైస్ ఫిక్స్ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవడానికి రాష్ట్ర రైతుకు అనుగుణంగా ఈ రిజల్యూషన్ మనం రూపొందించి ఏకగ్రీవంగా రిజల్యూషన్ పాస్ చేసి కేంద్రానికి పంపడం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులను ఒకసారి ఈ సమస్యలను ఎవాల్యుయేట్ చేయడానికి మంత్రిగారు వారే ఈ రిజల్యూషన్ మూవ్ చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. రైతులందరికీ గిట్టుబాటు ధర ఉండేలా మీరు ప్రయత్నం చేయాలి. ఇప్పటికయినా ఆలోచించి రైతులకు ఎక్కువ ధర ఇప్పించేందుకు ప్రయత్నం చేయాలి. వాస్తవ పరిస్థితుల్లో రావడం లేదు. ఇంటర్ డిస్ట్రిక్ట్ కేంద్ర ప్రభుత్వం ఒక పాలసీ ఉంది. ఒక జిల్లాలో వరి పత్తి మిగతా పంటలు పండిస్తే ఏ జిల్లాకయినా తీసుకుపోవచ్చని ఉంది. ఇతర రాష్ట్రాలలో. విథిన్ ది స్టేట్ మయ్ కెన్ హావ్ ఇంటర్ డిస్ట్రిక్ట్‌లో రిస్ట్రిక్షన్స్ లేవు. కాని కృత్రిమంగా ప్రతి జిల్లాలో రిస్ట్రిక్షన్స్ పెట్టారు. కృష్ణా జిల్లాలో వరి పంట పండిస్తే పక్క జిల్లాకు పోవడం లేదు. విపరీతంగా టాక్సులు వేస్తున్నారు. చెక్ పోస్టుల దగ్గర పట్టుకుంటున్నారు. రవాణా ఆంక్షలు లేవు. ఇది ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు. రాష్ట్రంలో ఇంటర్ జిల్లా రవాణా ఆంక్షలు లేవు. రైతు తాను పండించిన ధాన్యం రెండు మూడు జిల్లాలకు తీసుకుపోయే అవకాశం ఉంటే అతనికి ప్రైస్ దొరుకు తుంది. మీరు ప్రైస్ ఇవ్వరు. కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రైస్ ఫిక్సడ్. మీరు పెట్టిన ఆంక్షల వల్ల రైతు జీవితం దుర్భరం అవుతుంది. దీని మీద రాష్ట్ర శాసన సభ తీర్మానించి మీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదించవలసిన అవసరం ఉందని అదే విధంగా స్పందించాలని కోరుతున్నాను.

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):- రైతుకు ఎదురవుతున్న ఇబ్బందులను అవసరం అయిన గిట్టుబాటు ధర విషయమై సూచనలు అభిప్రాయాలు వెలిబుచ్చడంతోబాటు వారి యొక్క ఆవేదన కూడా సభ్యులు వ్యక్తం చేశారు. నేను నా సమాధానం క్లుప్తంగా ఈ నోట్ అందించినప్పటికీ అందులో వాస్తవ విషయాన్ని ఒకటి, రెండు మాటల ద్వారా వారికి చెప్పదలచుకున్నాను.

ముందుగా కేంద్రప్రభుత్వం నిర్ణయించినటువంటి ధరలు, ఆ కమిటీ యొక్క నిర్ణయాలు సింపుల్‌గా తెలియపరచాలనే అంశం వారు తెలియజేశారు. ఒక రకంగా అది చాలా సింపుల్‌గా వుండి ఈ వాస్తవ పరిస్థితులకు పరిష్కారం లేదా అనే ఆవేదన వున్నది కనుక, సిస్టంను ఒక వ్యవస్థ వున్నటువంటి పరిస్థితులలో సభ్యులు అర్థం చేసుకోవాలి. వ్యవస్థాపరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం యిచ్చినటువంటి హక్కులు, బాధ్యతలతో కొన్ని కమిటీలు వుంటాయనే అంశం గమనించాలి. ఆ పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వం ధరల నిర్ణాయక సంఘం, కొన్ని హక్కులు వారి చేతిలో వున్న విషయం తెలియపరచాము. వ్యవస్థ వున్నదని చెప్పాము తప్ప వేరే విధంగా చెప్పలేదు. ఐనప్పటికీ సభ్యులు వ్యవసాయదారులు తమ ఉత్పత్తుల ధరలను వారే నిర్ణయించకుండా చేయడం సబబు కాదనే అంశం చెప్పారు. ఆ సందర్భంలో సభ్యులకు ఒక విషయం గుర్తు చేస్తున్నాను. రైతులు తమ ఉత్పత్తుల ధరలను తామే నిర్ణయించుకొని ఎంత ఎక్కువ ధరకు అమ్మినా మాకు అభ్యంతరం లేదు. నేను సభా ముఖంగా వారికి ఆ హక్కును యిచ్చివేస్తున్నాను. రైతులు పండించిన ధాన్యానికిగాని, ఇతర ఉత్పత్తులకు గాని వారి యిష్టం వచ్చిన ధరను నిర్ణయించుకొని అమ్ముకోడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. పూర్తి హక్కును వారికి కలుగజేస్తున్నాము. కానీ యిందులో కొంత తిరకాసు వున్న విషయం అర్థం చేసుకోవాలి. ఎంత ధరకు అమ్ముకున్నా యిక్కడ అభ్యంతరం పెట్టే పరిస్థితి లేదు. కానీ డిమాండ్, సప్లయ్ పరిస్థితుల్లో దేశంలో వ్యవస్థాపరంగా వున్న పరిస్థితుల్లో, నిర్ణయించిన ధర ఏదయితే వున్నదో అది రైతుల ప్రయోజనాలను కాపాడి, వారు యింకా క్రిందకు దిగజారి పడకుండా వుండడానికి ధర నిర్ణయించారు తప్ప, వారు యిష్టం వచ్చిన రేటును నిర్ణయించుకుంటే అభ్యంతరం లేదు. గిట్టుబాటు ధరలను వివిధ కాస్ట్స్ లెక్కకట్టి నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది వాస్తవమే. సభా ముఖంగా హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాము. ఎస్సెన్షియల్ కమోడిటీస్ మిగతా ఆంక్షలు తొలగించడానికి సభా ముఖంగా చెప్పమనండి. రైతులు ఈ రాష్ట్రంలో తాము పండించిన ధాన్యానికి తామే ధరలను నిర్ణయించి మార్కెట్లలో అమ్ముకోవడం జరుగుతుంది.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో రైతులు ఎక్కడైనా అమ్ముకునే హక్కు వున్నది. అంతర్ రాష్ట్ర విషయంలో ధాన్యం విషయంలో కొన్ని నిబంధనలు వున్నాయి. అది యింకొక రూపంలో సభ్యులకు తెలియజేస్తాను. క్లుప్తంగా విషయం ఏమంటే, ఏ ధరకు అమ్మినా, రాష్ట్రంలో ఏ జిల్లాలో రైతులు అమ్మినా అభ్యంతరం లేదు. రైతుల ప్రయోజనాలను కాపాడడానికే కొన్ని లెక్కలను ఆధారంగా చేసుకొని ప్యాడీ ధరను రూ. 350 కి తక్కువ వుంటే రైతుకు కనీసావసరాలు తీరక, బ్రతుకు దుర్భరం అవుతుంది అనే వుద్దేశంతో కొన్ని లెక్కలను ఆధారంగా తీసుకొని మద్దతు ధర రూ. 350 కి తక్కువ కాకుండా వుండాలని నిర్ణయించింది. ఉదాహరణకు ప్యాడీ విషయం మాత్రమే చెబుతున్నాను ప్యాడీ ధర రూ. 350 కి తగ్గకుండా రైతును ఆదుకునే అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వున్నదనే విషయాన్ని ఈ వ్యవస్థ తేల్చడమే నిర్ణాయక కమిటీ యొక్క వుద్దేశం. అందుకనే ఆ విధంగా వివిధ రకాల ఉత్పత్తులకు కేంద్రప్రభుత్వంలో వున్నటు వంటి ధరల నిర్ణాయక కమిటీ నిర్ణయించిన ఈ ధరకంటే తక్కువ ధర వున్నట్లయితే రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే కృషి చేస్తుంది. అందుకనే యఫ్.సి.ఐ. యితర ఏజన్సీల ద్వారా ఆ మద్దతు ధర వరకు కొనుగోలు చేయడం అనేది ప్రభుత్వ బాధ్యత అనే వ్యవస్థతో ఆ పని కొనసాగుతున్నది. మద్దతుధర కంటే ధర క్రిందికి వెళ్ళినప్పుడు తప్పని సరిగా రైతులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకుంటాయని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అదే విధంగా మద్దతు ధరను నిర్ణయించినటువంటి వాటిలో మిరప కాయలు, ఉల్లిపాయలు వున్నాయి. వాటికి మద్దతు ధర లేదు. అయినప్పటికి ఒక్కొక్కసారి మార్కెటులో ధరలు పడిపోయి రైతులు ఆందోళనకు గురి అయినప్పుడు, యిబ్బందులకు గురి అయినప్పుడు, రాష్ట్ర రైతుల ప్రయోజనాల దృష్ట్యా రైతులను ఆదు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పలుమార్లు రకరకాల చర్యలు తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు గత సంవత్సరం ధర చాలా క్రిందికి పడిపోయినప్పుడు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా కోట్లాది రూపాయల ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాము. రూ. 500, రూ. 600 దాకా వున్నప్పుడు రూ. 1500 నుండి రూ. 1600 దాకా ధరను హెచ్చించి కొనుగోలు చేశాము. తిరిగి మార్కెట్లలో ధర నిలబడి వుండేలాగా చేసి, రైతులను ఆదుకోవడానికి కృషి చేశామనే విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా కేంద్రప్రభుత్వం ధర నిర్ణ యించినప్పటికి, ఆ ధర ప్రకారం కొనుగోలు చేసినప్పటికి, పొగాకు ఉత్పత్తులు ఇంటర్ నేషనల్‌గా వున్న పరిస్థితులలో, మన ఉత్పత్తులు బయటకు పోలేని పరిస్థితులలో, వందకోట్ల రూపాయల టెక్నికల్ ఎడ్వాన్స్ యిప్పించి, రష్యా ప్రభుత్వానికి మన ఆంధ్ర రాష్ట్రంలో వున్న ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా చేసి, పొగాకు రైతులను ఆదుకున్న విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. రైతులకు యిబ్బందులు కలిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతుల ప్రయోజనాలను కాపాడడానికి పూనుకున్నదనే విషయం ఋజువు అవుతోంది. అదే విధంగా సన్ ఫ్లవర్, వేరుశనగ

రూ. 700, రూ. 800 దాకా మద్దతు ధర వున్నప్పుడు, మార్కెట్‌లో ధర రూ. 500, రూ. 600 దాకా పడిపోయినప్పుడు, గత సంవత్సరం ఆయిల్ సీడ్స్ సంస్థ ద్వారా వెంటనే రంగంలోకి దిగి, కొనుగోలు చేయించి ధరలు నిలబడడానికి కారణభూతమైంది ఈ ప్రభుత్వం. అంతేకాదు, అప్పటి నుండి రూ. 800 కి పైనే తప్ప, తక్కువ లేని విషయంలో కూడ గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా పలు సంస్థల ద్వారా రైతుల ప్రయోజనాలను కాపాడడానికి కృషి చేశామనే విషయం మనవిచేస్తున్నాను. ఉన్న సిస్టం, వ్యవస్థాపరంగా వున్న పద్ధతులలో నిర్ణయించిన మద్దతు ధరల కంటే కూడా తక్కువకు ధరలు పడిపోయినప్పుడల్లా ప్రభుత్వాలు ఆదుకుంటూ వున్న విషయం తెలియజేస్తున్నాను. ప్రస్తుతం వున్న డిమాండ్, సప్లయ్‌ల పరిస్థితులు, వాటి ఆధారంగా ధరలు నిర్ణయింపబడే విషయం గమనించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను. ఇక్కడ యిచ్చిన రేట్లన్నీ మార్కెట్లో ప్రివైలింగ్ అయిన రేట్లు. రూ. 350 కి ఈనాడు ధాన్యం ధరను నిర్ణయిస్తే, మార్కెట్లో రూ. 470 నుండి రూ. 490 దాకా వున్నది. మసూరీ ధాన్యం ధర మార్కెట్లో రూ. 470 వున్నట్లు గౌరవసభ్యులు శ్రీ రాఘవరెడ్డి, విఠల్‌రెడ్డిగార్లు కూడా అంగీకరిస్తూ మాట్లాడిన విషయం వారు గమనించాలి. రైతులు తమ ధాన్యం అమ్మినప్పుడు ఆ ధర లేదనే విషయం వారు గుర్తు చేస్తున్నారు. కానీ ఈ రోజు ధరలను గమనించినట్లయితే యిచ్చిన మద్దతు ధర కంటే ఎక్కువగా వున్నది. అప్పటికంటే ఈనాడు మార్కెట్‌లో ధర ఎక్కువగా వున్నది. పంట పండగానే మార్కెట్‌లోకి వచ్చిన నాడు కూడా మద్దతు ధర కంటే తక్కువ మాత్రం లేదు. తక్కువ వున్నట్లయితే వెంటనే ప్రభుత్వం కలుగజేసుకుంటుంది. అప్పటి నుండి యిప్పటి దాకా ధర పెరిగింది. అయినప్పటికీ అన్ని రకాలుగా రైతులు పడుతున్నటువంటి బాధలు విపరీతమైనటువంటివి. నూటికి 70 మంది ఆధారపడిన పరిశ్రమ వ్యవసాయం అన్నది వాస్తవమైనది. మిగతా వారిలో 10 శాతం ఉద్యోగులు, 10 శాతం యితర కార్మికులు, ప్రైవేటు సంస్థలలో పని చేసేవారు, మిగతా 10 శాతం మంది వ్యాపారస్థులు మొదలుకొని వివిధ రకాల వారు ఉన్నారు. అందులో 5 నుండి 10 శాతం దాకా కార్మికులు
3-40 తమ జీతభత్యాలు తక్కువగా వున్నాయని ఆందోళన జరుపుతున్నారు. రాష్ట్రంలో 10 శాతం ఉన్న కార్మికులకు జీతభత్యాలు తక్కువ అయ్యాయని ప్రతి రోజు ఈ సభలో ఆందోళన వెలిబుచ్చడం జరుగుతున్నది. అట్లాగే, 10 శాతం ఉన్న ఉద్యోగస్తుల జీతభత్యాల్లో లోపం ఉందని ఆందోళన జరుగుతున్నది. కాని అదే విధంగా 70 శాతం ఉన్న రైతాంగంలో కూడ ఈ సమస్యలు ఉన్నాయి. వీటి అన్నింటిని ఏ విధంగా సమన్వయం చేయాలి అనే అంశాన్ని గురించి చాలా సుదీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. వీటి అన్నిటిని శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించేందుకు, ఏమి కృషి చేయాలో, ప్రజల సహకారం ఏ విధంగా తీసుకోవాలో, ఈ సిస్టమ్‌ను ఏ విధంగా తయారు చేయాలనే విషయాన్ని అనేక మంది మేధావుల ఆలోచనలతోబాటు సిద్ధాంతపరమైన అనేక రాజకీయ పార్టీలు లేక ఇతర సిద్ధాంతకర్తలు ఎంతో మంది ప్రయత్నం చేస్తున్నారు, ఆలోచిస్తున్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొంటూనే మనం ఆవేదన పడుతున్న మాట వాస్తవం. ఈ సిస్టమ్‌ను

మార్చడానికి ఏమి చేయాలనే దాంట్లో మీరు ఇచ్చిన ఒకటి, రెండు సూచనలను తీసుకొంటూ, పరిపూర్ణంగా ఒక పద్ధతిని రూపొందించడానికి ప్రభుత్వం కూడ పరిశీలిస్తున్నది. ఇప్పుడు ఉన్న సహకార సంఘాలను పటిష్టం చేసి, ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ధరలను నిర్ణయించేందుకు ఒక సంఘాన్ని నెలకొల్పి ఉంటే ఎంత గొప్పదిగా ఉండేది అర్థమవుతున్నది. కాని ఒక సంఘం ద్వారా రైతులు అభివృద్ధి చెందడానికి వీల్లేని పరిస్థితిని మనం ప్రభావితం చేయలేకపోతున్నప్పుడు మనం ఎట్లా ఈ పరిస్థితులను అధిగమించాలి అనే విషయం అడుగడుగున మనకు ఎదురవుతున్న సంగతి. ఏది ఏమైనప్పటికీ, సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనను, ఆవేదనను నేను అర్థం చేసుకొంటున్నాను. కాని సభ్యులు ఇందుకు నిర్మాణాత్మకమైన సూచనలను, నిర్మాణాత్మకమైన విధానాన్ని రూపొందించేందుకు నాకు ఇంకా అందించలేదేమో అని అనిపిస్తున్నది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో రైతులను కాపాడుతూ, ఇంకా క్రొత్త విధానాన్ని చేపట్టి, గిట్టుబాటు ధరలను పెంచడానికి, వివిధ ఉత్పత్తులకు అవసరమైన ధర పలకడానికి, వారి జీవన ప్రమాణాన్ని పెంచడానికి వివిధ చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఒక్క ధరల విషయంలోనే కాకుండా, నీళ్ళు ఇవ్వడంలో, ఋణాలు ఇవ్వడంలో, ఇతర అంశాలను వారికి కల్పించే విషయంలో ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. అందుకే ఈ మధ్య కాలంలో ఒక వ్యవసాయాభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులను కలవడంతోబాటు వివిధ రాష్ట్రాల్లో రైతుల అభివృద్ధికి చేపట్టుతున్న కార్యక్రమాలను, గిట్టుబాటు ధరలను పరిశీలించి, వాటిని ఈ రాష్ట్రంలో అమలు చేయడానికి మరియు కేంద్రప్రభుత్వం సహాయాన్ని ఏ విధంగా తీసుకోవాలనేటువంటి అంశాన్ని ఆలోచించడానికి వీలుకలుగచేస్తుంది. దానితోబాటు ఈ శాఖ తరఫున నేను మీ అందరి సహకారం, సూచనలు తీసుకొని సాధ్యమైనంతవరకు కృషి చేసి రాష్ట్ర రైతు ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటుందని ఆపదలో వారిని ఆదుకోవడానికి అన్ని విధాల ప్రభుత్వం కృషి చేస్తుందని నేను హామీ ఇస్తున్నాను. దానితోబాటు మీ అందరి సూచనలు, సలహాలు ముందు ముందు కూడ తీసుకొని ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి, అవసరమయితే, కేంద్రప్రభుత్వం పైన కూడ ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతోంది. అవసరమయితే కేంద్ర విధానాలను, రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించే విధంగా, మార్పులు చేర్పులు చేయవలసిందిగా కూడ వారికి సిఫారసు చేస్తాను. ఈ ప్రభుత్వం "రైతుల ప్రభుత్వం"గా తీర్చిదిద్దడానికి సభ్యులు ఇచ్చే అన్ని సూచనలను నేను స్వీకరించి, ఆ విధంగా ప్రయత్నించడానికి కృషి చేస్తానని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- మంత్రిగారు ఇప్పుడు చాలా చక్కగా మద్దతు ధరలను ప్రకటించారు. కాని సర్వసాధారణంగా ప్రాక్టీస్‌లో ఉన్న విషయం ఏమిటంటే, రైతాంగం కష్టపడి పండించిన పంటను వారి అవసరాల కోసం కల్లంలోనే అమ్ముకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆ సమయంలో ధర మాటేమిటి? అది ఒక పాయింటు.

ఆ సమయంలో ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించనే ప్రకటించదు. అయిన కాడికి కల్లంలోనే అమ్ముకోవలసిన పరిస్థితి ఉన్నది. రెండవది ఏమిటంటే, 1993-94వ సం॥లో ధాన్యం మద్దతు ధర 310, 350 అని వారు చెప్పారు. కాని పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాలో 290, 300 రూ.లకు అమ్ముకొన్న సంఘటనలు కూడ ఉన్నాయి. మరి అప్పుడు ప్రభుత్వం ఏమి చేసింది? వారిని ఆదుకోవలసిన ప్రభుత్వం ముందుకు వచ్చిందా? అదే విధంగా వేరుశెనగను 600 రూ.లోపలే రైతులు అమ్ముకొన్నారు. అప్పుడు మీరందరూ క్రిందకు దిగివచ్చి ఆదుకొంటామని చెప్పారు. ఎంతమందిని మీరు ఆదుకొన్నారు? ఎంత మొత్తంలో మీరు వేరుశెనగను కొన్నారు? ఆ వివరాలను చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందు మార్కెట్‌లోకి వ్యవసాయోత్పత్తులు వచ్చిన తరువాతనే ధర నిర్ణయించే పరిస్థితి ఉన్నది. కాని మన ముఖ్యమంత్రిగారు చాలా సార్లు కలుగజేసుకొని, అటు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, గత సంవత్సరం నుండి ముందే మద్దతు ధరలను నిర్ణయించడం జరుగుతున్నది. అంటే పంట చేతికి రాకముందే ధరను నిర్ణయించడం జరుగుతున్నది. అదే విధంగా మద్దతు ధర తగ్గినప్పుడు తప్పకుండా ప్రభుత్వం కల్పించుకొంటుంది. కాని మీరు చెప్పినట్లు ఏ 290, 300 రూ.లకే అమ్ముకొనే పరిస్థితి లేదు. బహుశా ఇప్పుడు ప్రకటించిన ధర కంటే ముందే ఆ విధంగా జరిగి ఉండవచ్చు. అంతేకాకుండా, అమ్మిన ధాన్యం తడిసినవి కావచ్చు, లేదా మక్కినవి కావచ్చు. ఏది ఏమైనప్పటికీ, డిమాండ్ అండ్ సప్లయి విషయంలో మార్కెట్‌ను ప్రభుత్వం ఒక ప్రక్క కనిపెడుతూనే ఉంటుంది. ఎక్కడయితే మద్దతు ధర కంటే తగ్గిందో, అట్టి సమాచారాన్ని ప్రభుత్వం అందుకొని వెళ్లే లోపల 10, 15 రోజులు ఆలస్యం అవుతుంది. ఆ లోపలే ఎవరైనా కొంత మంది అటు ఇటు అమ్మి ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ ముందే మద్దతు ధరను ప్రకటించడం జరుగుతున్నది గత సంవత్సరం నుండి. ఒకవేళ తగ్గినా, వెంటనే ఎఫ్.సి.ఐ. గాని రాష్ట్ర ప్రభుత్వం కాని కల్పించుకొని మద్దతు ధర కంటె తగ్గకుండా రైతులను ఆదుకొంటామని హామీ ఇస్తున్నాను. మీ దగ్గర ఏమైనా అటువంటిది జరిగితే, నాకు తెలియపరిస్తే, వెంటనే రంగంలోకి దిగడం జరుగుతుంది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు చాల మంది మెంబర్స్ చాల చక్కటి సజెషన్స్ ఇచ్చారు. అయినప్పటికీ సూచనలు అసంపూర్తిగా ఉన్నాయని మంత్రిగారు అనడం బాగోలేదు. రవాణా ఆంక్షల విషయంలో గాని, ధరల ఫిక్సేషన్‌లో గాని రైతులే నిర్ణయం చేసుకొనేటట్లు చేస్తామని మంత్రిగారు చెప్పారు. అయితే, 1974 నుండి 1994 వరకు ఈ 20 సంవత్సరాల కాలంలో అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మద్దతు ధరను, ఇన్‌పుట్స్ ధరతో పోలిస్తే, అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మీద 2.2. శాతం మాత్రమే పెరిగితే, ఇన్‌పుట్స్ మీద 4.4. శాతం పెరిగింది. అంటే దాదాపు డబుల్ పెరిగింది. అయితే దీనికనుగుణంగా, అగ్రికల్చరల్ కమీషన్ వారు సరైన నిర్ణయం తీసుకొనేందుకు ఇన్‌పుట్స్‌ను లెక్కలోకి తీసుకొని, ఒక సపోర్టింగ్ ప్రైస్ ఫిక్స్ చేసేందుకు మనం ఈ అసెంబ్లీ ద్వారా ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేద్దామా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:– కొన్ని సూచనలు ఇచ్చారు కానీ, సమగ్ర విధానాన్ని రూపొందించడానికి ఇంకా కొన్ని సూచనలు రావాలని చెప్పాను. ఆ తరువాత, కమీషన్‌కు సిఫారసు చేసే దాంట్లో వారు చెప్పారు. రైతులు పడుతున్న వివిధ బాధలను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరియు పెరిగిన ఇన్‌పుట్స్ ధరలను దృష్టిలో పెట్టుకొని మద్ధతు ధర ప్రకటించవలసిందిగా ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తూనే ఉంది. అందులో అనుమానం ఏదీ లేదు. ఇప్పుడు మీకిచ్చిన పత్రాలు చూస్తే, నేను సిఫారసు చేసిన విషయం మీకు కనిపిస్తుంది. అయినప్పటికీ, సభ్యులు కోరినట్లుగా రైతుల బాధలను, ఇబ్బందులను మరియు ఇంకా పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా నిర్ణాయక సంఘానికి సిఫారసు చేయడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అసెంబ్లీలో ఒక తీర్మానం పెడితే అది కేంద్ర ప్రభుత్వానికి పంపితే బాగుంటుంది. ఒక రిజల్యూషను పాస్ చేస్తే బాగుంటుంది. 11·50 ఉ.

శ్రీ కె. జానారెడ్డి:– మీరు యిచ్చిన సూచనను నేను పరిశీలించి మళ్ళీ మీ ముందుకు వస్తాను.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):– ఈ దేశంలో పండించే ప్రధానమయిన పంటలకు కనీస మద్ధతు ధర ప్రతిసంవత్సరం కూడా ఈ అగ్రికల్చరల్ కమోడిటీస్ ప్రైసెస్ కమిటీ వారు కూర్చుని నిర్ణయిస్తారు. దాని కన్నా తక్కువ కాకుండా మార్కెట్‌లో ధర పడిపోతే ప్రభుత్వం మద్ధతు ధర యిచ్చి కొంటుందని మంత్రిగారు అన్నారు. ఒకవేళ రైతుకు కనీసం మద్ధతుధర సరిపోకపోతే రైతులు ఒక కమిటీగా ఏర్పడి ఎక్కువ ధరకు అమ్ముకోడానికి ప్రయత్నం చేస్తే అభ్యంతరం లేదన్నారు. వారితో బాటు మేము కూడా యునైటెడ్ దేశం పర్యటించాం. అక్కడి మార్కెటింగ్ సిస్టం సభ దృష్టికి తెస్తున్నాను. అక్కడ ప్రతి కమోడిటీకి కమిటీ బోర్డులు వున్నాయి. విద్యాసాగరరావుగారు చెప్పారు, బెల్లం చూసి అంత పెద్ద చెట్టు వుందా అనే మహానుభావులు కొందరు ప్రైస్ డెసిషన్ కమిటీలో వున్నారని మనవి చేస్తున్నాను. ఈ కమోడిటీ బోర్డులో 50 శాతం రైతులకు రిప్రజెంటేషను యిస్తున్నారు. మిగతా వారు అధికారులు, ట్రేడర్సు. అలాంటి ఎక్స్‌పెరిమెంటు మన రాష్ట్రంలో కూడా ఎందుకు చేయకూడదు? ప్రధానమైన పంటలకు సపోర్టు ప్రైస్ యిస్తున్నారు. కాని ఉల్లిపాయలు, టమాటాలు వంటివాటికి కనీస మద్ధతు ధర లేదు. ఒకసారి టమాటాలు కిలో 20 రూపాయలైతే మరోసారి 20 పైసలకు కూడా కొనడానికి ఎవరూ ముందుకు రారు. ఉల్లిపాయలు, టమాటాలకు కూడా కనీస మద్ధతు ధర ఏర్పాటు చేయడానికి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, ఉల్లిపాయలు, మిరపకాయలు, తప్ప కూరగాయలన్నీ వున్నాయని చెప్పాను. వారు చెప్పినట్లు వివిధ కమిటీలు నిర్ణయించి

రైతులకు ఉపయోగపడే విధంగా ఆలోచించమని వారి సూచన. అది పరిశీలన చేస్తాం. బోర్డు వేసింది అందుకే. దానిలో ఉపసంఘాలుగా నిర్ణయించి వారి అభిప్రాయాలు శీఘ్రంగా చెప్పడానికి. మనము ధరలు నిర్ణయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే పరిస్థితి వుండాలి. ఆ ప్రతిపాదన ఏ విధంగా వుంటుందో ప్రభుత్వం పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను. అంతకు ముందు సభ్యులు అడిగింది వివరిస్తాను. నేను ఈ సంవత్సరం కూడా 33 శాతం నుంచి 50 శాతం వరకు గత ఏడాది కంటే ధరలు పెంచాలని సిఫారసు చేస్తూ రాశాను. అది సభ ద్వారా పోతే బాగుంటుందని సభ్యులు చెబుతున్నారు. అది పరిశీలించి మీ ముందుకు వస్తాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు మేము అడిగింది చెప్పలేదు. ప్యాడీ మూవ్‌మెంటును మీరెందుకు అడ్డుకుంటున్నారు? సెంట్రల్ గవర్నమెంటు ఫ్రీ మూవ్ మెంటుకు అవకాశం యిచ్చారు. దానిని మీరెందుకు ఆపుతున్నారు? అట్లాగే మొలాసిస్ ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకోడానికి రైతులను రానివ్వకుండా మీరెందుకు ఆపుతున్నారు?

శ్రీ కె. జానారెడ్డి:- చాలా మౌలికమైన విషయాలిందులో వున్నాయి. దగ్గర వున్న మొత్తం ఉత్పత్తి ఎంత? బైటకు పోతే యిక్కడి వినియోగావసరాలు పెరిగి విపరీతంగా ధరలు పెరిగితే దాని పరిస్థితి ఏమిటి? ఈ రెండు విషయాలూ తర్జనభర్జన పడుతున్నాం. ఏది ఏమయినా మద్దతు ధర కొంత అధికంగా వుండనే అంశాన్ని దృష్టిలో వుంచుకొని, యిప్పుడు కూడా రైతు పంటను అమ్ముకోవాలంటే ఈ నిబంధనల అభ్యంతరం లేదు. కాని ట్రేడరుకే నిబంధనలు. రైతు తన పంటను ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు కూడా తీసుకుపోయి అమ్ముకోవచ్చు. కాని యిబ్బందులు వల్ల అమ్ముకోలేకపోతున్నాడు గాని రైతు తన ధాన్యం ఎక్కడైనా అమ్ముకోవచ్చు. అవసరమైతే ఆ నిబంధన వున్నదో లేదో క్లారిఫై చేస్తాను. ఇంకా కావాలంటే స్టేటుమెంటు యిస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టీ విరామంగా పది నిముషాలు సభను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 11.55 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12.03 గం॥లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటన

Deputy Speaker:— All the papers are deemed to have been laid on the Table.

## PAPERS LAID

1. Copy of the 12th Annual Report of Andhra Pradesh Dairy Development Corporation Ltd., for 85-86 with Auditor's Report and the Report of the Compotroller and Auditor General of India for the period ended 30-9-1986 in pursuance of Sec. 619(4) of the Companies Act, 1956.

2. Copy of the 15th and 16th Annual Reports of A.P. State Irrigation Dev., Corpn., Ltd., for 1988-89 and 89-90 respectively as required under sub-section 3 (a) and (b) of Sec., 691-A of the Companies Act 1956.

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. శాసనసభలో మన కార్యక్రమాలు నడుస్తున్నప్పుడు, కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నికల తేదిని నిర్ణయిస్తూ ప్రకటన వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత అధికారుల పరిశీలనలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిన్న శాసనసభ కార్యక్రమాలలో హోం మినిష్టరుగారు కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున కర్నూలు నియోజకవర్గంలో పోటీ చేయ బోయే అభ్యర్థి పేరు ప్రకటించారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా కర్నూలులో పర్యటన చేస్తున్న సందర్భంగా ....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది పాయింట్ ఆఫ్ ఆర్డరు కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభలోకి ముఖ్యమంత్రిగారు రావాలి. ముఖ్య మంత్రిగారు జవాబు ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇవ్వకూడదు. ఇప్పుడు డేట్ నిర్ణయించారు అంటే ఇప్పటినుండి ప్రచారం ప్రారంభం అవుతుంది ... సార్ ...

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ముందు ఈ సబ్జక్టు పూర్తి కాకుండా మీరు డిమాండ్స్ మూవ్ చేయిస్తున్నారు. దయచేసి ఒక్క నిముషం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారూ, ఒక మాట వినండి. అగ్రికల్చర్ డిమాండ్ వస్తే దానిమీద మాట్లాడండి. ఆ మ్యాటర్ అయిపోయింది.

1994-95 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం: XXXVII – నీటిపారుదల

(2) అభ్యర్థన నెం: XXXIX – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

(3) అభ్యర్థన నెం: XLV – విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం పర్యావరణం

(4) అభ్యర్థన నెం: XXXVIII – చిన్న తరహా నీటిపారుదల

Minister for Excise (Sri K. Prabhakara Rao):- Sir, with your permission on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1195,03,12,000/- under demand No. XXXVII - Irrigation."

Minister for Power (Sri S. Chandrasekhar):- Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 473,54,24,000/- under Demand No. XXXIX - Power Development."

Minister for Science, Technology and Environment (Sri M. Sashidhar Reddy:- Sir, with your permission, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 2,68,07,000/- under Demand No. XLV - Science, Technology and Environment."

Minister for Minor Irrigatiohn (Dr. P. Shanker Rao):- Sir, with your permission, I beg to move:

